

అవనిపై హరివిల్లు

అందమైన రంగవల్లులతో అవనిపై హరివిల్లు ఆవిష్కృతమైంది. సంక్రాంతి విశిష్టతను, పల్లె జీవనాన్ని తెలియజేస్తూ నారీమణులు వేసిన ముగ్గులు అందరినీ కట్టిపడేశాయి. "ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు... పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు... రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన" సారథ్యంలో కనిగిరిలో అమరావతి మెడికల్ సైన్సెస్ గుంటూరు ఎండీ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సౌజన్యంతో సోమవారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. 200 మంది తరుణీమణులు తరలివచ్చి వారిలోని సృజనాత్మకతను వెలికితీసి మనోహరంగా ముగ్గులు వేశారు.

ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలకు భారీ స్పందన

కనిగిరిలో నిర్వహణ

పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు



కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు

కనిగిరి, జనవరి 8 : కనిగిరిలోని అమరావతి గ్రౌండ్ ముత్యాల ముగ్గులతో మెరిసిపోయింది. తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా నారీమణులు వేసిన రంగవల్లులు అందరినీ కట్టిపడేశాయి. ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 8 గంటల నుంచే తరలివచ్చారు. పోటీలు ప్రారంభమయ్యే సమయానికి ప్రాంగణం నిండిపోయింది. వెలిగండ్ల మండలం మొగళ్లూరు గ్రామానికి చెందిన చిరివెళ్ల కవితకు ప్రథమ, కనిగిరి పట్టణానికి చెందిన ఎం.తిరుమలకు ద్వితీయ, కనిగిరి మండలం పేరంగుడిపల్లి గ్రామానికి చెందిన పి.హైమావతికి తృతీయ బహుమతి లభించాయి. వీరికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి విజేతకు 32 అంగుళాల ఎల్‌ఈడీ స్మార్ట్ టీవీని, ద్వితీయ బహుమతిగా ట్రావెలింగ్ లగ్జరీ సూట్‌కేస్, తృతీయ బహుమతిగా రాకింగ్ రిలాక్స్ చైర్‌ను అందజేశారు. కన్సొలేషన్ బహుమతుల కింద ఒంగోలుకు చెందిన కె.సుబ్బలక్ష్మికి లగ్జరీ సూట్‌కేస్, కె.విజయలక్ష్మికు రాకింగ్ రిలాక్స్ చైర్, బద్వేలుకు చెందిన కాత్యాయనికి గొడుగును ఇచ్చారు. పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ టీ ఫ్లాస్కులను అందించారు. న్యాయ నిర్ణేతలుగా ఎర్రం ప్రమీల, ఉమామహేశ్వరి వ్యవహరించారు. ఆంధ్రజ్యోతి బ్రాంచి మేనేజర్ ఐ.వీ సుబ్బారావు, ఎడిషన్ ఇన్‌చార్జి శ్రీనివాసరావు, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. స్పాన్సర్స్ లోగోలతో ముగ్గులు వేసిన మహిళలకు కన్సొలేషన్ పార్టిసిపెంట్ బహుమతులను అందజేశారు.



ప్రథమ బహుమతి విజేతకు ఎల్‌ఈడీ స్మార్ట్ టీవీని అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

ఆంధ్రజ్యోతి ప్రయత్నం అభినందనీయం



చిరివెళ్ల కవిత, ప్రథమ బహుమతి విజేత

ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఏటా మన సంస్కృతి సంప్రదాయాలను నేటి తరానికి, భవిష్యత్ తరాలకు తెలిసేలా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి లభించడం ఎంతో సంతోషంగా ఉంది. పండుగల విశిష్టతను భావితరాలు గుర్తుంచుకునేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న యాజమాన్యానికి నా కృతజ్ఞతలు.



పండుగకు ముందే సంక్రాంతి శోభ



ఎం.తిరుమల, ద్వితీయ బహుమతి విజేత

సంక్రాంతి తెలుగు ప్రజలకు పెద్ద పండుగ. ఈ పండుగ శోభను ఆంధ్రజ్యోతి ఏటా ముందే తీసుకువచ్చేలా ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం హర్షించదగిన విషయం. మా తరం యువతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో మధురానుభూతిని కలిగిస్తాయి. ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలి.



సృజనాత్మకత వెలుగులోకి..



పి.హైమావతి, తృతీయ బహుమతి విజేత

మహిళల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు ఎంతో దోహదం చేస్తాయి. ఆధునిక యుగంలో సంప్రదాయాలు కనుమరుగవుతున్నాయి. భావితరాలకు తెలుగువారి పండుగలు తెలియకుండాపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రజ్యోతి ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం.



రసకందాయం

- ఆ ఇద్దరిపైనే అందరి దృష్టి
- సీఎంను కలవాలని బాలినేనికి పిలుపు
- ఈరోజు కుదరదు రేపు చూస్తానన్న మాజీ మంత్రి
- ఐప్యాక్ ప్రతినిధితో భేటీకే పరిమితమైన మాగుంట
- మార్కాపురంపై తుది నిర్ణయం వాయిదా
- జంకెను రమ్మని మళ్లీ వెనక్కు పంపిన సీఎంవో
- సర్దుకుపోవాలని నాగార్జునరెడ్డికి సీఎం జగన్ సూచన

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

జిల్లాలో వైసీపీ రాజకీయం రసకందాయంలో పడింది. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్న దానిపై అందరూ దృష్టి సారించారు. కొంతకాలంగా అసంతృప్తితో ఉన్న వారిద్దరు ఆ పార్టీ ముఖ్య నేతలకు దూరంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సీఎంను కలవాలని బాలినేనికి పిలుపు రాగా ఈరోజు కుదరదు మరోరోజు వస్తానని సమాచారం పంపారు. మాగుంట ఐప్యాక్ ప్రతినిధులతో భేటీకి మాత్రమే పరిమితమయ్యారు. ఈనేపథ్యంలో మార్కాపురం టికెట్ ఖరారు కోసం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని సీఎం పిలిపించుకున్నా తుది నిర్ణయం తీసుకోకుండానే పంపించేశారు. దీంతో రానున్న రెండురోజుల్లో బాలినేని, మాగుంటల విషయంలో సీఎం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది చర్చనీయాంశమైంది.

ఏ నిర్ణయమైనా మీవెంటే?

ఒంగోలులో మాగుంటను సోమవారం ఆయన అనుచరులు, వివిధప్రాంతాలకు చెందిన నేతలు కలిశారు. ఎక్కువమంది మీరు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మాకు సమ్మతమే అని చెప్పినట్లు తెలిసింది. కొందరైతే గౌరవం లేనిచోట ఉండటం ఎందుకు, వైసీపీకి గుడ్‌బై చెప్పాలని సూటిగా చెప్పినట్లు సమాచారం. శనివారం నుంచి హైదరాబాద్‌లోనూ, సోమవారం సాయంత్రం విజయవాడలోనూ బాలినేనిని ఆయన అనుచరులు ఎక్కువ మంది కలిశారు. రాజకీయంగా మీరు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మీతోనే ఉంటామని ప్రకటించారు. దీంతో వారిద్దరి రాజకీయ అడుగులు ఏమలుపు తిరుగుతాయన్నది ప్రశ్నార్థకంగా మారింది.

ఐప్యాక్ నుంచి మాగుంటకు పిలుపు

మరోవైపు మాగుంటకు ఐప్యాక్ ఇన్‌చార్జి రిషిసింగ్ పదేపదే ఫోన్ చేసి కలవాలని కోరినట్లు సమాచారం. దీంతో సోమవారం రాత్రి 9 గంటల సమయంలో మాగుంట ఆయనతో భేటీ అయ్యారు. ఒంగోలు లోక్‌సభ టికెట్‌ను మాగుంటకు కాకుండా మరొకరికి ఇవ్వాలని సీఎం జగన్ తలచిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఐప్యాక్ ప్రతినిధులు మాగుంటను పిలిచి మాట్లాడటం చర్చనీయాంశమైంది.



మాగుంట



బాలినేని

మార్కాపురం ఎమ్మెల్యేకి మొండిచేయి ?

మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి ఈ పర్యాయం పోటీకి అవకాశం ఇవ్వలేకపోతున్నానని సర్దుకుపోవాలని సీఎం జగన్ సూచించినట్లు తెలుస్తోంది. ఇటు ఎమ్మెల్యే నాగార్జునరెడ్డితోపాటు, అటు ఆ టికెట్ రేసులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డికి కూడా సోమవారం సీఎంవోకు రావాలని సమాచారమిచ్చారు. మధ్యాహ్నానికి ఇద్దరూ అక్కడకు చేరుకున్నారు. కొంతసేపటి తర్వాత సీఎంవో అధికారులు జంకె వెంకటరెడ్డిని పిలిచి మీకు మరో రోజు సీఎంను కలిసే అవకాశం ఇస్తామని, ఈరోజు కష్టమని చెప్పడంతో ఆయన వెనుదిరిగి వెళ్లిపోయారు. సాయంత్రం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డితో మాత్రం సీఎం మాట్లాడినట్లు తెలుస్తోంది. అవసరాల దృష్ట్యా పార్టీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఆయనకు సూచించినట్లు సమాచారం. అయితే బాలినేని రాకపోవడం, విజయసాయిరెడ్డి కూడా వేరేపనుల్లో ఉండటంతో మార్కాపురం టికెట్ విషయమై తుది నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది.

విజయవాడ చేరుకొని పార్టీ నేతలను కలవని బాలినేని

బాలినేనికి రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సోమవారం ఉదయం ఫోన్‌చేసి మధ్యాహ్నం 2 గంటలకల్లా తాడేపల్లి వచ్చి సీఎంను కలవాలని సమాచారమిచ్చారు. తొలుత చూద్దాం అని చెప్పిన బాలినేని తదనంతరం మళ్లీ విజయసాయిరెడ్డితో ఫోన్‌లోనే అనేక అంశాలపై మాట్లాడి స్పష్టత తీసుకునే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. అన్నింటికీ విజయసాయి 'అంతా ఐప్యాక్ చూస్తుంది. చాలా విషయాల్లో సీఎం, మావద్ద బయటపడటం లేదు. మీరు వస్తే మాట్లాడదామని ఆయన అన్నారు' అని అన్నట్లు బాలినేని అనుచరులు చెబుతున్నారు. సరే హైదరాబాద్‌లో ఉన్నాను, మీరు చెప్పిన సమయానికి కొద్దిగా అటోఇటో అక్కడకు వస్తానని చెప్పిన బాలినేని తదనంతరం నిర్ణయం మార్చుకొన్నారు. కారణం ఏమైనా తాను ఈ రోజు కలవలేనని రేపు చూద్దామని విజయసాయిరెడ్డికి చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. బాలినేని సోమవారం సాయంత్రం 3 గంటల తర్వాత విజయవాడ చేరినా పార్టీ నేతలు ఎవరినీ కలవకుండా లాడ్జిలో ఉన్నట్లు తెలిసింది. మాగుంటకు లోక్‌సభ టికెట్ ఇవ్వడంతోపాటు కనిగిరి, మరికొన్ని అసెంబ్లీ స్థానాల్లో చేర్పులు, మార్పులు అనివార్యమని.. అప్పుడే తాను సీఎంను కలిసినా ఉపయోగం ఉంటుందని బాలినేని అంటున్నట్లు తెలిసింది. అయితే విజయసాయితో సహా పలువురు నాయకులు ఒంగోలులో నివాస స్థలాల కోసం భూమి కొనుగోలుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నారని మీరు ఒకసారి సీఎంను కలిసి వెళ్లాలని సూచించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బాలినేని మంగళవారమైనా సీఎంను కలుస్తారా? లేదా? అన్నది వేచి చూడాల్సి ఉంది.



జిల్లాకు ఐదువేల రేషన్ కార్డులు మంజూరు

ఒంగోలు (కలెక్టరేట్), జనవరి 8 : జిల్లాకు కొత్తగా ఐదు వేల తెల్లరేషన్ కార్డులు మంజూరయ్యాయి. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం ఆరు నెలలకు ఒకసారి రేషన్ కార్డులను ఇస్తోంది. కొత్తగా కార్డులు మంజూరైన వారికి వలంటీర్ల ద్వారా వాటిని అందించనున్నారు. దరఖాస్తు చేసుకున్న వారు వీఆర్వోలను సంప్రదించి కార్డు తీసుకోవాలని డీఎస్‌వో ఉదయభాస్కర్ కోరారు. వీరంతా ఈనెల నుంచే రేషన్ కూడా పొందవచ్చని ఆయన తెలిపారు.

సంక్రాంతికి ఆర్టీసీ స్పెషల్ బస్సులు

సాధారణ చార్జీలతోనే ప్రయాణ సౌకర్యం

రాను, పోను ఒకేసారి రిజర్వేషన్‌పై 10 శాతం రాయితీ

ఆర్‌ఎం సుధాకర్‌బాబు వెల్లడి



ఒంగోలు (కార్పొరేషన్), జనవరి 8 : సంక్రాంతి పండుగకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను నడపుతోంది. మంగళవారం నుంచి 165 బస్సులు నడపనున్నట్లు సంస్థ రీజియన్ మేనేజర్ బి.సుధాకర్‌బాబు తెలిపారు. సోమవారం ఒంగోలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. సంక్రాంతి సందర్భంగా వివిధ ప్రధాన నగరాల నుంచి సొంత ఊర్లకు వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం స్పెషల్ బస్సులను ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ నుంచి 150, బెంగళూరు నుంచి 5, చెన్నై నుంచి 10 బస్సులు మంగళవారం నుంచి ఈనెల 13వ తేదీ వరకు నడుస్తాయని చెప్పారు. ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అవసరమైతే మరికొన్ని బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ఎలాంటి అదనపు చార్జీల భారం లేకుండా సాధారణ చార్జీలతోనే వీటిలో ప్రయాణించవచ్చన్నారు. టికెట్ బుకింగ్, కార్గో సేవలు, బస్సులలోనే డిజిటల్ లావాదేవీల సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. చిల్లర సమస్య తలెత్తకుండా ఫోన్‌పే, గూగుల్ పే, క్యూ ఆర్ కోడ్, స్కాన్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఒకేసారి రాను, పోను రిజర్వేషన్ చేయించుకున్నవారికి చార్జీలో 10 శాతం రాయితీ ఉంటుందన్నారు. ప్రయాణికులకు 24 గంటల సేవల కోసం 149, 0866-2570005 నంబర్లతో కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌ఎం కోరారు.

ఒక కరోనా పాజిటివ్ కేసు

ఒంగోలులో నమోదు



ఒంగోలు (కలెక్టరేట్), జనవరి 8 : ఒంగోలులో సోమవారం ఒక కరోనా పాజిటివ్ కేసు నమోదైంది. నగరంలో వెల్డింగ్ పనిచేసే వ్యక్తిని కోల్‌కతాకు చెందిన వ్యక్తి కలిశారు. ఆతర్వాత జ్వరం, ఒళ్లు నొప్పులు రావడంతో ప్రైవేటు వైద్యశాలలో చూయించుకున్నారు. అయినా తగ్గకపోవడంతో జీజీహెచ్‌లో పరీక్ష చేయించుకోగా పాజిటివ్ అని తేలింది. దీంతో ఆయన వైద్యశాలలో చేరి చికిత్స పొందుతున్నాడు. వెల్డింగ్ పనుల కోసం అతని వద్దకు వచ్చిన వారి వివరాలపై వైద్యశాఖ అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా ఇప్పటికే కరోనా బారిన పడి రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఇద్దరి ఆరోగ్యం కుదుటపడటంతో వారిని డిశ్చార్జి చేసినట్లు తెలిసింది.

వైసీపీకి వరుస షాక్‌లు

గిద్దలూరు నియోజకవర్గంలో టీడీపీలోకి భారీగా చేరికలు

సాదరంగా ఆహ్వానించిన ముత్తుముల

గిద్దలూరు టౌన్, జనవరి 8 : వైసీపీకి గిద్దలూరు నియోజకవర్గంలో వరుస షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఆపార్టీ ముఖ్య నాయకుల నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు టీడీపీలో చేరుతున్నారు. తాజాగా నియోజకవర్గంలో బెస్త, యానాది సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సైకిల్ ఎక్కారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవారం అర్ధవీడు మండలం మొహిద్దీన్‌పురం గ్రామానికి చెందిన బెస్తసంఘం సొసైటీ అధ్యక్షుడు వేల్పుల చిన్నరంగయ్య, సొసైటీ మాజీ అధ్యక్షుడు వేల్పుల చిన్నదిబ్బయ్యలు సభ్యులతో కలిసి వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

టీడీపీలో చేరిన వారిలో సొసైటీ సభ్యులు వేల్పుల పెద్దదిబ్బయ్య, వేల్పుల చిన్నవెంకటయ్య, వేల్పుల రామయ్య, వేల్పుల రమణ, వేల్పుల వెంకటరాములు, వేల్పుల రంగనాయకులు, వేల్పుల అంకయ్య, మొర్రిబోయిన చిన్న అంకయ్యతో పాటు భారీ సంఖ్యలో బెస్తలు ఉన్నారు. రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామానికి చెందిన పలు యానాది కుటుంబాలు సోమవారం టీడీపీలో చేరాయి. కరిపిరెడ్డి శివారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిలో యాటగిరి పెద్దరంగస్వామి, యాటగిరి చిన్నరంగస్వామి, యాటగిరి బాలకృష్ణ, పాముల చెంచులక్ష్మి, పాముల నరసింహులు, విజయ్‌కుమార్, యాటగిరి లక్ష్మీరంగయ్య, పులి వీరయ్య, పులిచెర్ల వీరమ్మ, పులి ఆంజనేయులు, లక్ష్మీదేవి ఉన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్‌యాదవ్, టీడీపీ రాచర్ల మండల అధ్యక్షుడు కటికె యోగానంద్, పార్లమెంటు నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వర్‌రెడ్డి, పఠాన్ సనావుల్లాఖాన్, సొంటం కల్యాణ్‌రెడ్డి, కంభం మండల నేత బొందలపాటి వెంకటరమణ, బెస్త సంఘం పార్లమెంటు అధ్యక్షుడు బొందలపాటి వెంకటేశ్వర్లు, కంభం బెస్తసంఘం మాజీ అధ్యక్షుడు కన్నెబోయిన చిన్నపుల్లయ్య, వేల్పుల భూపాలుడు పాల్గొన్నారు.



ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన బెస్త సంఘం నాయకులు


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

మునిసిపల్ కార్మికుల సమ్మె ఉధృతం

● 14వ రోజు కలెక్టరేట్ వద్ద నిరసన

ఒంగోలు (కార్పొరేషన్), జనవరి 8 : ఏపీ మునిసిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పారిశుధ్యకార్మికుల సమ్మె సోమవారానికి 14వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం వేతనాలు పెంచడం లేదన్నారు. మునిసిపల్ కార్మికులపై నిర్బంధాన్ని చేపట్టడంతోపాటు పోలీసుతో ఆందోళనకారులను అడ్డుకోవడం ప్రభుత్వం చేతకాని తనం అన్నారు. అలాగే కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా ప్రయివేటు వ్యక్తులను ఏర్పాటు చేసి మొక్కుబడిగా పనులు చేపట్టడం దారుణమన్నారు. పోలీసుల నిర్బంధాలతో సమ్మెను అణచివేయడాన్ని కార్మికులు తప్పు పట్టారు. ప్రభుత్వ వైఖరి మార్చుకోకుంటే తగిన గుణపాఠం చెబుతామన్నారు. ప్రభుత్వ ఇలాగే మొండిగా వ్యవహరిస్తే ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొర్నెపాటి శ్రీనివాసరావు, తంబి శ్రీనివాసరావు, యు. కుమారి, సామ్రాజ్యం, బాలకృష్ణ, గోపి, శ్రీనివాసరావు తోపాటు పలువురు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే కార్పొరేషన్ కార్యాలయం వద్ద తమ నిరసనను కొనసాగించారు.


పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న కమిషనరు

పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు

ఒంగోలు (కార్పొరేషన్), జనవరి 8 : పారిశుధ్య కార్మికుల సమ్మె కారణంగా ప్రజారోగ్యానికి ఇబ్బంది తలెత్తకుండా ఉండేందుకు నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగర కమిషనరు ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం నగరంలో పలు ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. సమ్మె కారణంగా కార్మికులు విధులు బహిష్కరించడంతో ప్రయివేటు సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. అంతే కాకుండా పర్మినెంట్ వర్కర్స్‌ను కూడా కేటాయించి, నగరంలో చెత్త సమస్య లేకుండా రాత్రి, పగలు పారిశుధ్య పనులు చేపడుతున్నామని, ప్రజలు కూడా సమస్యను దృష్టిలో ఉంచుకుని సహకరించాలన్నారు. ఇళ్లలోని చెత్తను రోడ్లపై వేయకుండా ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ బండిలోనే వేయాలన్నారు. అలాగే హోటల్ యజమానులు, కూరగాయల వ్యాపారులు కూడా వ్యర్థాలను రోడ్డుపై వేయకుండా చెత్త డబ్బాలో భద్రపరచాలని, కార్పొరేషన్ నుంచి వచ్చే చెత్త సేకరణ ఆటోలలో వేయాలని కమిషనరు తెలిపారు. ఈ మేరకు నగరంలో విస్తృతంగా పర్యటించి అవసరమైన సలహాలు, సూచనలు కమిషనర్ చేశారు.


పొగతోటలను పరిశీలిస్తున్న బోర్డు అధికారులు

పొగాకు క్యూరింగ్‌లో జాగ్రత్తలు పాటించాలి

ఒంగోలు(రూరల్)జనవరి8: పొగాకు క్యూరింగ్ సమయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఒంగోలు పొగాకు బోర్డు వేలం కేంద్రం(రెండు) నిర్వహణాధికారి కొవి రామకృష్ణ చెప్పారు. ఒంగోలు పొగాకు వేలం కేంద్రం పరిధిలోని త్రోవగుంట , మద్దిరాలపాడు ఓబన్నపాలెం, చదలవాడ, వెంకట్రాజుపాలెం గ్రామాలలో సాగు చేసిన పొగాకు తోటలను , క్యూరింగ్ అయిన పొగాకును సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పొగతోటలలో మల్లె లేకుండా తొలిగించుకోవాలన్నారు. క్యూరింగ్ సమయంలో తగిన ఉష్ణోగ్రతలను పాటించాలన్నారు. గ్రేడింగ్ సయంలో అన్యపదార్థాలు లేకుండా చూసుకోవాలన్నారు. పొగతోటలలో అంతర సేద్యం తప్పక చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పొగాకు బోర్డు కార్యదర్శి దివి వేణుగోపాల్, ఆర్ఎం ఎం.లక్ష్మణరావు, కార్యాలయ ఏఎస్ జె.తులసి, ఐటీసీ ప్రతినిధి యశ్వంత్, పీఎస్ఎస్ ప్రతినిధి రామాంజనేయులు, టీమ్ లీడర్ ఎం.శ్రీనివాసరావు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

నేడు కలెక్టర్లతో కేంద్ర ఎన్నికల సంఘ సమావేశం

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 8 : రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు మంగళవారం జిల్లా కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన కార్యక్రమాలపై కలెక్టర్ దినేష్‌కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. అందుకు అవసరమైన సమగ్ర సమాచారాన్ని జిల్లా ఎన్నికల విభాగం అధికారులు తయారు చేశారు. చీఫ్ ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్ చంద్రపాండే, అరుణ్‌గోపాల్‌లు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని 26 జిల్లాల కలెక్టర్లతో పది నిమిషాల చొప్పున కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ప్రత్యేకంగా భేటీ అవుతున్నారు. ఈభేటీలో జిల్లాలో ఓటర్ల జాబితా సవరణతో పాటు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, జిల్లాలో చెక్‌పోస్టుల ఏర్పాటు, పోలింగ్ అనంతరం స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాలు తదితర అంశాలపై కలెక్టర్ దినేష్‌కుమార్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కేంద్ర ఎన్నికల సంఘం అధికారులకు వివరించనున్నారు.

వైభవంగా చంద్రశేఖర సరస్వతి ఆరాధన

ఒంగోలు (కల్చరల్),జనవరి 8:కంచి కామకోటి 68వ పీఠాధిపతి జగద్గురు చంద్రశేఖర మహాసరస్వతి వారి ఆరాధన సోమవారం వైభవంగా జరిగింది. స్థానిక కంచి పరమాచార్య ధార్మిక సేవాసమితిలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, గోపూజ, శ్రీ సుదర్శన లక్ష్మీ నరసింహహోమం, దత్త మూలమంత్ర హోమం, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మాగుంటను కలిసిన వైసీపీ వైపాలెం ఇన్‌చార్జ్

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 8 :ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డిని వైసీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో సోమవారం కలిశారు. ఈసందర్భంగా ఎంపీ మాగుంటను శాలువతో సత్కరించి బొకే అందించారు. వారి మధ్యపలు అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది.అలాగే మాగుంట అభిమానులు శ్రీనివాసులురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

స్పందన అర్జీల పరిష్కారానికి చర్యలు

● కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 8 : స్పందనలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో సోమవారం డయల్ యువర్ కలెక్టర్ అనంతరం జరిగిన స్పందన కార్యక్రమంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పలు రకాల సమస్యలను విన్నవించారు. ఆయా సమస్యలపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా నిబంధనల ప్రకారం పరిష్కారం చేయాలన్నారు. స్పందన అర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. స్పందనలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులుతో పాటు పలు శాఖల అధికారులు ఉన్నారు.


స్పందనలో అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

● పెరిగిన ధరలకు అనుగుణంగా దివ్యాంగులకు పెన్షన్ పెంచాలని వికలాంగుల హక్కుల పోరాటసమితి నాయకులు కోరారు. సమితి ప్రతినిధులు జిల్లాకలెక్టర్ దినేష్‌కుమార్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జాతీయ ప్రధాన కార్యదర్శి ఆనాల సురేష్, జొన్న బాలాజీ, తొరటి ఆనంద్, తిరివిధి బాబు, అంగలకుర్తి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

● వలసలు, కరువు నివారణ కోసం ఉపాధి హామీపనులను అన్ని గ్రామాల్లో చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరి ఆర్. వెంకట్రావు కోరారు. సోమవారం కలెక్టర్ దినేష్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

● అనధికారికంగా ఖాళీ స్థలాల్లో రేకుల షెడ్లు వేసుకొని మాంసాహారం, ఇతర పదార్థాలు తయారీ చేస్తున్నారని, వాటి వ్యర్థాల వల్ల ఇబ్బందులు పడుతున్నామని క్లోపేటకు చెందిన ప్రజలు ఫిర్యాదు చేశారు. అందువల్ల అక్కడ వంటల తయారీ లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

● నిరుద్యోగులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు జనవరి 1వతేదీన జాబ్ క్యాలెండర్ ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు ముత్తన శ్రీనివాసులు, బి శివప్రసాద్‌లు కోరారు. స్పందనలో ఆ మేరకు అర్జీని అందజేశారు.


కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న దివ్యాంగులు

దివ్యాంగుల ఇంటి స్థలాల్లో తవ్వకాలపై ఫిర్యాదు

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 8: కొత్తపట్నం మండలంలో దివ్యాంగులకు ఇచ్చిన ఇంటి స్థలాల్లో ఇసుక మాఫియా అక్రమ మైనింగ్ చేస్తూ వారి ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని తెలుగు దేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుట్లపల్లి సాయిజనార్దన్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం స్పందనలో కలెక్టర్ దినేష్‌కుమార్‌ను కొత్తపట్నం మండల దివ్యాంగులతో కలిసి ఈ ఫిర్యాదు చేశారు. కొత్తపట్నం మండలంలో 280 మంది దివ్యాంగులకు ఇంటి స్థలాలను ఇచ్చారని, ఆ స్థలాల్లో అధికార పార్టీ నేతలు ఇసుక మాఫియా చేస్తూ తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. ఈవిషయంపై అనేక సార్లు కొత్తపట్నం ఎస్ఐ, తహసీల్దార్‌ను కలిసి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అందులో పేర్కొన్నారు. దివ్యాంగులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పిన్ని శివయ్య, పురిణి కుమారి, వెంకటేశ్వరమ్మ, నాగమణి, నాంచర్లు,పద్మ, బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

ఆన్‌లైన్‌లో రుణం పేరుతో మోసం

● స్పందనలో ఎస్పీకి ఫిర్యాదు

ఒంగోలు (క్రైం)జనవరి8 : ఫేస్‌బుక్‌లో వ్యక్తిగత రుణం పేరుతో ప్రకటన ఇచ్చి తన వద్ద రూ. 95,800 నగదు తీసుకొని మోసం చేసారని టంగుటూరు మండలానికి చెందిన బాధితుడు ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. సోమవారం స్థానిక పోలీసు కార్యాలయంలో జరిగిన స్పందనలో జిల్లా నలుమూలల నుంచి 110 మంది తమ ఫిర్యాదులు అందజేశారు. అదే విధంగా టంగుటూరు మండలానికి చెందిన ఓ యువకుడు ఫేస్‌బుక్‌లో ప్రకటన ఆధారంగా రుణానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశాడు.ప్రాసెసింగ్ , ఇన్సూరెన్స్, ఎన్ఓసీ ఇలా వివిధ పేర్లతో రూ. 95,800 జమ చేయించుకొని రుణం ఇవ్వకుండా మోసం చేసారని ఎస్పీకి ఫిర్యాదు చేసాడు. ఐసీడీఎస్‌లో అంగన్వాడీ సూపర్‌వైజర్ ఉద్యోగం ఇప్పిస్తానని దర్శికి చెందిన కృష్ణ వేణిఅతని భర్త రూ. 7,50,000లు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేసాడని దర్శికి చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు. స్పందన లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరించమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కె.నాగేశ్వరరావు, శ్రీధరరావు, ఒంగోలు డీఎస్పీ కె.నారాయణస్వామిరెడ్డి ,దిశ డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుండ్లకమ్మ రిజర్వాయర్‌ను సాగర్ నీటితో నింపాలి

కలెక్టర్‌కు రైతు సంఘం నేతల వినతి

ఒంగోలు(రూరల్)జనవరి8: గుండ్లకమ్మ రిజర్వాయర్‌కు నాగార్జున సాగర్‌నుంచి రెండు టీఎంసీల నీటిని విడుదల చేసి నింపి దాని పరిధిలో సాగు చేసిన పంటలను కాపాడాలని కలెక్టర్‌కు సోమవారం స్పందనలో రైతు సంఘనాయకులు వినతి పత్రం సమర్పించారు. రైతుసంఘజిల్లా నాయకులు జె. జయంత్ బాబు మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబరు 1వ తేదీన 3వ నంబరు గేటు , డిసెంబరు 8వతేదీన 2వ నెంబరు గేటు కొట్టుకుపోయాయన్నారు. దీంతో గుండ్లకమ్మ రిజర్వాయర్‌లోని నీరు సముద్రం పాలయ్యిందని, ఫలితంగా రిజర్వాయర్ పరిధిలో సాగుచేసినపంటలకు ఇబ్బంది ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా రిజర్వాయర్ కుడి ,ఎడమకాలువలు చిల్లచెట్లు,జమ్ముతో నిండిపోయాయని, వాటిని తక్షణమే తొలిగించేలా చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘ నాయకులు ఎస్కె మాబు, రైతులు కె. మొరార్జి, వై. జగదీష్‌బాబు, చెన్నారెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


అర్జీని చూపుతున్న రైతుసంఘం నేతలు

మంత్రి సురేష్ కులంపై విచారణ చేయాలి

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 8 : రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ కుల ధ్రువీకరణపై సమగ్ర విచారణ చేయాలని దళిత మహాసభ జిల్లా అధ్యక్షుడు పి. ఇమ్మానియేలు కోరారు. ఈ మేరకు సోమవారం స్పందనల కలెక్టర్ దినేష్‌కుమార్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. మంత్రి ఆదిమూలపు సురేష్ క్రిస్టియన్ బీసీ(సీ) అని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఆదిమూలపు సురేష్ తండ్రి శ్యామూల్ జార్జి క్రిస్టియన్ మైనార్టీ కాలేజీలను స్థాపించారని తెలిపారు. మార్కాపురం మండలం గజ్జలకొండకు చెందిన ఆదిమూలపు జార్జి పాస్టర్ అని తెలిపారు. ఆయన కుమారుడు ఆదిమూలపు శ్యామూల్ జార్జి బీసీ(సీ)గా ఉన్నారని తెలిపారు. జార్జీ మార్కాపురం జడ్పీ బాలుర హైస్కూలులో ప్రధానోపాధ్యాయుడిగా పని చేసి ఉద్యోగ విరమణ చేశారన్నారు. ఆయన ఉద్యోగ విరమణ కూడా బీసీ సీ కింద ఉన్నందున మంత్రి సురేష్ కులంపై సమగ్ర విచారణ చేయాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. జార్జి కర్నూలులో ఏర్పాటు చేసిన కాలేజీలు కూడా క్రిస్టియన్‌మైనార్టీలుగా ఏర్పాటు చేసిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. అందుకు సంబంధించిన పలు ధ్రువీకరణ పత్రాలను కలెక్టర్‌కు అందజేశారు.


మండవ మురళీకృష్ణకు పురస్కారం అందజేస్తున్న నిర్వాహకులు

ఉత్సాహంగా సంక్రాంతి సరాగాలు

ఒంగోలు (కల్చరల్),జనవరి 8: సంక్రాంతి పండుగ సందర్భంగా ఒంగోలు అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటుచేసిన సంక్రాంతి సరాగాలు కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఒంగోలు కల్చరల్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 50 మంది గాయనీగాయకులు పాల్గొని వారి పాటలతో అలరించారు. అదేవిధంగా ప్రత్యేకంగా మహిళలకు నిర్వహించిన పాటల పోటీలో 15 మంది మహిళలు పాల్గొని సినీగీతాలను ఆలపించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి విజేతగా ఒంగోలుకు చెందిన డాక్టర్ మున్నంగి రాజకుమారి నిలువగా, ద్వితీయ బహుమతిని హైదరాబాదుకు చెందిన రావినూతన నాగమణి, తృతీయ బహుమతిని విశాఖపట్నంకు చెందిన లక్ష్మీప్రియలు గెలుపొందారు. అనంతరం ఏర్పాటుచేసిన సభకు ముఖ్యఅతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ హాజరై విజేతలకు నగదు బహుమతి, జ్ఞాపిక అందజేసి శాలువతో సత్కరించారు. ప్రరసం అధ్యక్షులు పొన్నూరి వెంకట శ్రీనివాసులు వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ సభలో మురళీకృష్ణ మాట్లాడుతూ తెలుగువారి సంప్రదాయం ఉట్టిపడే పండుగ సంక్రాంతి అని, ఈ పండుగ సందర్భంగా ఇటువంటి కార్యక్రమం ఏర్పాటుచేసి మన సంస్కృతీ సంప్రదాయం ప్రతిబింబించేలా మహిళలను గౌరవించటం హర్షణీయమన్నారు. నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ మాట్లాడుతూ కళాకారులు సమాజహితం కోసం పాటుపడేవారని, అటువంటి కళాకారులను రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రప్పించి గౌరవించటం హర్షణీయమని పేర్కొన్నారు. ఒంగోలు పార్లమెంటు తెలుగు మహిళ కార్యదర్శి మండవ లావణ్య మాట్లాడుతూ మంచి మంచి గాయనీగాయకులను ఒంగోలుకు పరిచయం చేయటమే కాకుండా వారికి పోటీలు నిర్వహించి సత్కరించటం హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. ప్రముఖ గాయనీ గాయకులు ఐ.మురళీకృష్ణ, ప్రసన్న లక్ష్మిలు నిర్వహణ సహకారం అందజేసిన ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య, వాణిజ్య పన్నుల శాఖ విశ్రాంత డిప్యూటీ కమిషనర్ ఆర్.సదానంద రావు, షేక్ సర్దార్ బాషా, జి.గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండవ మురళీకృష్ణను విశిష్ట కళా సేవారత్న బిరుదుతో, డాక్టర్ మద్దాలి మాధవరావును ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జీవనసాఫల్య పురస్కారంతో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

జగన్ పాలనలో రైతుకు ఉరి..ఇరిగేషన్ బలి

ఒంగోలు (కార్పొరేషన్), జనవరి 8 : జగన్ రెడ్డి తన పాలనలో రాష్ట్రాన్ని ధ్వంసం చేశారని, గడిచిన నాలుగున్నరేళ్ళుగా రైతుకు ఉరి.. ఇరిగేషన్ బలి అన్నచందంగా మారిందని తెలుగు దేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ పేర్కొన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులను నట్టేట ముంచేయడంతోపాటు, మద్యపాన నిషేధం అంటూ ఆ శాఖను తాకట్టు పెట్టారన్నారు. యువత భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేసి జాబ్ క్యాలెండర్‌ను పక్కన పడేసిన ఘనుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. రాబోయేది తెలుగు దేశం ప్రభుత్వమే అని, రాష్ట్రానికి ఏకైక రాజధాని అమరావతి అని ఆయన పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ పాలూరి వెంకటేశ్వరరెడ్డి, దాయనేని ధర్మ పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ

జగన్ పాలనలో సంక్షోభం

ఒంగోలు : జగన్ పాలనలో సంక్షేమ రాజ్యం కాదని, సంక్షోభ రాష్ట్రంగా మార్చారని తెలుగుదేశం పార్టీ శ్రేణులు విమర్శించారు. సోమవారం ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ ఓటమి తలరాతను మార్చలేరని అన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే అమరావతే రాజధాని అన్నారు. గడిచిన నాలుగున్నరేళ్లలో యువత భవిత చీకట్లోనే ఉండిపోయిందన్నారు. రైతు పక్షపాతి రాజ్యమని చెప్పుకునే వైసీపీ హయాంలో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. మీడియా సమావేశంలో నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జి షేక్ కపిల్ బాషా, గుర్రాల రాజ్ విమల్ తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరి సాహితీసేవలు అమూల్యం

ఒంగోలు (కల్చరల్),జనవరి 8: జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు, ఆధ్యాత్మిక ప్రవచకుడు పొన్నూరి వేంకట శ్రీనివాసులు సాహిత్యసేవల అమూల్యమని పలువురు కొనియాడారు. ఇటీవల రాజమహేంద్రవరంలో ఆంధ్ర సారస్వత పరిషత్ పూర్ణకుంభ పురస్కారాన్ని ఆయన అందుకున్న సందర్భంగా సోమవారం స్థానిక గాంధీరోడ్డు గీతామందిరంలో ఆయన్ను ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా మందిర నిర్వాహకులు మాట్లాడుతూ సాహిత్య, ఆధ్యాత్మిక, కళారంగాలలో తనదైన శైలిలో రాణిస్తూ రాష్ట్రస్థాయిలో జిల్లాఖ్యాతిని పొన్నూరి శ్రీనివాసులు ఇనుమడింపజేస్తున్నారన్నారు. అనంతరం పొన్నూరి మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మక పూర్ణకుంభ పురస్కారం లభించటం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

మహిళ మెడలో గొలుసు లాక్కెళ్లిన దుండగులు

కొత్తపట్నం,(ఒంగోలునగరం) జనవరి 8: రోడ్డుపై నిలబడి ఉన్న మహిళ మెడలో ఉన్న బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు లాక్కెళ్లిన సంఘటన సోమవారం సాయంత్రం మండలంలోని అల్లూరులో జరిగింది. అల్లూరులోని సాయిబాబా మందిరం ఎదురు రోడ్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు గేనం సుబ్బారావు నివాసం ఉంటున్నారు. ఆయన భార్య నళిని జయంతి సోమవారం రోడ్డులో నిలబడి ఉంది. ఇద్దరు యువకులు స్కూటర్‌పై వచ్చి ఒంగోలుకు ఎటు వైపు పోవాలంటూ అడిగారు. ఆమె సమాధానం చెప్పేలోగానే మెడలో ఉన్న బంగారు గొలుసు లాక్కునేందుకు ప్రయత్నించారు. జయంతి ప్రతిఘటించగా ఆమెను కింద పడేసి ఈడ్చుకుంటూ గొలుసు తెంచుకుని స్కూటర్‌పై పారిపోయారు. దీనిపై కొత్తపట్నం పోలీసు స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేశారు. ఒంగోలు- కొత్తపట్నం రహదారిలో కొప్పోలు గ్రామంలో ఉన్న సీసీ పుటేజీలను పరిశీలించి యువకులు ఇద్దరు స్కూటర్‌పై వెళుతున్న దృశ్యాలను సేకరించారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

నాగులుప్పలపాడు (ఒంగోలురూరల్) జనవరి 8: సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. అందులో భాగంగా సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ బెదరింపులకు భయపడేది లేదని,సమస్యలు పరష్కరించేంతవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. యూనియన్ నాయకులు వెంకటసుబ్బమ్మ, దుర్గాభవాని, రజిని, రమాదేవి, ముత్యాలమ్మ, వివిధ గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు , ఆయాలు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

అగ్నిహోత్రంతో పర్యావరణ పరిరక్షణ

ఒంగోలు (కల్చరల్),జనవరి 8: సంప్రదాయ అగ్నిహోత్రం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని శ్రీ సరస్వతి డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం కళాశాల ఆవరణలో అధ్యాపకురాలు కమ్మిశెట్టి లక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అగ్నిహోత్ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గోమాతను పూజించాలని, అదేవిధంగా సహజసిద్ధమైన పదార్థాలతో అగ్నిహోత్రం నిర్వహించటం ద్వారా దానినుంచి వెలువడే పొగవలన పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నిర్వాహకులు లక్ష్మి మాట్లాడుతూ ఆవు పేడ పిడకలు, ఆవు నెయ్యి, బియ్యం కలిపి అగ్నిహోత్ర కార్యక్రమం ఏర్పాటుచేశామన్నారు. ముఖ్యంగా గోమాత విశిష్టతను, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయటానికి ఇటువంటి కార్యక్రమం చేపట్టామని, ఇది ప్రతి పాఠశాల, కళాశాలలో నిర్వహిస్తే రాబోయే కాలంలో పర్యావరణానికి ఎటువంటి ముప్పు ఉండదని అన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


అగ్నిహోత్రం నిర్వహిస్తున్న సిబ్బంది

ఏపీ హాకీ జట్టుకు మైనంపాడు విద్యార్థులు


హాకీ క్రీడకు ఎంపికైన విద్యార్థులు

సంతనూతలపాడు, జనవరి 8: మండలపరిధిలోని మైనంపాడు జడ్పీహైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ టి.రవి కుమార్ తెలిపారు. ఈనెల 10 నుంచి 12వరకు తిరుపతిలో జరగబోయే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈసందర్భంగా సోమవారం స్కూల్ ఆవరణలో జరిగిన అభినందన సభలో ఎంపికైన విద్యార్థుల వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో హెచ్ఎం డీవీఎల్ నరసింహారావు, ఎస్ఎంసీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, గొడుగు కాలేషా, మారుతి, ఎస్‌జీఎఫ్ సెక్రటరి వనజ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్ష

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 8 : సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉద్యోగ భద్రతతో పాటు హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలన్నారు. రాష్ట్ర సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఫెడరేషన్(జేఏసీ) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు 20 వరోజైన సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట నిరవధిక దీక్షను నిర్వహించారు. ఈసందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ సర్వశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులందరికి పది లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో పాటు గ్రాట్యుటీ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హరిబాబు, కల్యాణి తదితరులు ఉన్నారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోకి సర్దుబాటు

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 8 : ఎయిడెడ్ పాఠశాలల్లో జీరో ఎన్‌రోల్‌మెంట్ నమోదైన ఉపాధ్యాయులను ప్రభుత్వ పాఠశాలల్లోకి సర్దుబాటు చేసేందుకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ సురేష్‌కుమార్, ప్రిన్సిపల్ సెక్రటరి ప్రవీణ్‌ప్రకాష్‌లు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఏపీ గిల్డ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్రావు, ప్రభాకరరెడ్డిలు ఒక సంయుక్త ప్రకటనలో హర్ష వ్యక్తం చేశారు.

హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

ఒంగోలు (క్రైం)జనవరి8: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ బి.పూర్ణమల్లేశ్వరరావు కుటుంబానికి సహోద్యోగులు రూ1.35 లక్షల నగదును ఎస్పీ మలికగర్గ్ చేతుల మీదుగా అందజేశారు. సోమవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భార్య శివపార్వతికి ఎస్పీ ఈ నగదును అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ పూర్ణమల్లేశ్వరరావు దొనకొండ రైల్వే పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్నాడు. గత ఏడాది అక్టోబరులో గుంటూరు జిల్లాలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఈ మేరకు 1998 బ్యాచ్ కానిస్టేబుళ్లు (ప్రస్తుతం హెడ్ కానిస్టేబుళ్లు) ఈమొత్తాన్ని సేకరించి ఎస్పీ ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్. శ్రీనివాసరావు, జి.పూర్ణచంద్రరావు, ఎస్.కె.ఖాదర్ తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 8 : స్థానిక లాయర్‌పేటలోని నారాయణ సీవో అండ్ ఒలింపియాడ్ స్కూలులో సోమవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందస్తుగా భోగిమంటలు వేసి పొంగలి పొంగించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సయ్యద్ నాగూర్ వలి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గులతో పాటు పలు రకాల పోటీలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏజీఎం పెద్దిరెడ్డి, ఆర్ఐ శ్రీనివాసులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష సిబ్బందికి రూ.42వేల ఆర్థిక సహాయం


సమగ్ర శిక్ష సిబ్బందికి ఆర్థిక సహాయం అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

కొత్తపట్నం(ఒంగోలు నగరం) జనవరి 8: గత కొంత కాలంగా వేతనాలు లేక ఇబ్బందులుపడుతున్న సమగ్ర శిక్ష సిబ్బందికి కొత్తపట్నం యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం రూ.42వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కొత్తపట్నం మండల యుటీఎఫ్ నాయకులు కొప్పోలు హనుమంతరావు, రాష్ట్ర నాయకులు కొండారెడ్డి తదితరులు తోటి ఉపాధ్యాయుల ద్వారా సేకరించిన నగదును మండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది, సీఆర్పీలకు ఎంఈవో చేతుల మీదుగా ఈ నగదును వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ప్రభాకరరెడ్డి, టీపీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వేతన బకాయిలు మంజూరు

ఒంగోలు(విద్య),జనవరి 8 : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లకు 2022-23 విద్యా సంవత్సరంలో వేసవి కాలానికి సంబంధించిన ఏప్రిల్, మే నెలల వేతనాలను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కాంట్రాక్టు లెక్చరర్ల జేఏసీ చైర్మన్ కుమ్మరగుంట సురేష్, కో చైర్మన్ కల్లూరి శ్రీనివాస్‌లు తెలిపారు.

ఘనంగా లక్ష తులసీ దళార్చన

ఒంగోలు (కల్చరల్),జనవరి 8:ఒంగోలు కేశవస్వామిపేట శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం ఉపాలయం శ్రీ రమా వసుంధరా సమేత శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో సోమవారం స్వామివారికి లక్ష తులసీ దళార్చన ఘనంగా జరిగింది. స్వామివారికి అభిషేకం, హోమం, లక్షతులసీ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సైకో ముఖ్యమంత్రిని తరిమికొట్టాలి

నాగులుప్పలపాడు (ఒంగోలురూరల్) జనవరి 8: మద్దిరాలపాడులో టీడీపీ, జనసేన నాయకులు బాబుష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన సాగిస్తున్న సైకో ముఖ్యమంత్రిని తరిమికొట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు స్వర్ణ కిషోర్ బాబు, బరకం మస్తాన్, బరకం సతీష్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

రామ శిలాస్పర్శిత అక్షతల పంపిణీ

ఒంగోలు (కల్చరల్), జనవరి 8: అయోధ్య నుంచి ఒంగోలు విశ్వహిందూ పరిషత్‌కు చేరుకున్న శ్రీరామ శిలాస్పర్శిత అక్షతలు, శ్రీరాముని చిత్రపటాలను వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో నగరంలోని పలు గృహాలకు సోమవారం పంపిణీ చేశారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే స్వామి, టీడీపీ నేతలు

వైసీపీ పాలనలో కనీవినీ ఎరుగని మోసం

- రంగులేసి అభివృద్ధి చేశామని చెప్పటం సిగ్గుచేటు
- ఈ ప్రభుత్వంలో ప్రచార ఆర్భాటం తప్ప అభివృద్ధి శూన్యం
- ఎమ్మెల్యే స్వామి ధ్వజం

సింగరాయకొండ, జనవరి 8 : వైసీపీ పాలనలో కనీవినీ ఎరుగని మోసం జరుగుతోందని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి విమర్శించారు. పంచాయతీ పరిధిలోని ఈద్గామిట్టలో సోమవారం రాత్రి నిర్వహించిన బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వామి మాట్లాడారు. వైసీపీ పాలనలో ప్రచార ఆర్భాటం తప్పా చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ప్రభుత్వ భవనాలకు ఆ పార్టీ రంగులు పులమటం, పట్టాదారు పాస్‌పుస్తకాలు, సర్వేరాళ్లు, చివరకూ మరుగుదొడ్లు, చెత్తబండ్లపై కూడా జగన్ బొమ్మలు వేయటం ద్వారా వారి స్టిక్కర్ల పిచ్చి పతాక స్థాయికి చేరిందని ఎద్దేవా చేశారు. ప్రజల సొమ్మును ఇంతలా ప్రచార ఆర్భాటానికి ఉపయోగించిన ప్రభుత్వం రాష్ట్ర చరిత్రలో లేదన్నారు. సంక్షేమం మాటున ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు జగన్ చేసిన మోసాన్ని ఆ వర్గ ప్రజలు గమనించారని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో బలహీన వర్గాల అభ్యున్నతికి అమలు చేసిన 100 పైగా సంక్షేమ పథకాలను రద్దుచేసి వారిని అధోపాతాళానికి తొక్కారని స్వామి మండిపడ్డారు. అధికార పార్టీ నాయకులు గంజాయి, మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తూ యువతను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే నాసిరకం మద్యాన్ని అమ్ముతూ ప్రజల ప్రాణాలను హరిస్తోందని చెప్పారు. సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని సంక్షేమం బాటలో పయనించాలంటే రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, నేతలు చీమకుర్తి కృష్ణ, షేక్ సంధానీబాషా, కూనపరెడ్డి సుబ్బారావు, సుదర్శి చంటి, మించల బ్రహ్మయ్య, అబ్దుల్ సుభాన్, యస్దాని, సనావుల్లా కరీం, సాజీద్ మాబాషా, మోటుపల్లి వెంకటేశ్వర్లు, కళ్లగుంట నరసింహ, పసుపులేటి శేషు, శీలం చంటి, రవిశంకర్‌రెడ్డి, వల్లెపు రవి, తుమ్మా కోటేశ్వరరావు, జనసేన నాయకులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీలతో మాట్లాడుతున్న సీఐ రంగనాథ్

అంగన్‌వాడీలను అడ్డుకున్న పోలీసులు

టంగుటూరు, జనవరి 8 : పెన్షన్ల పంపిణీకి టంగుటూరు వచ్చిన రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్‌ను సోమవారం అంగన్వాడీ కార్యకర్తలు కలిసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు టంగుటూరు వచ్చిన మంత్రిని కలవాలని రైల్వేగేటు దాటి బస్టాండ్ సెంటర్‌కు రాగానే పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం రెండోసారి స్టేట్ బ్యాంకు దాటి కాస్త ముందుకు రాగానే పోలీసులు మళ్లీ అడ్డుకున్నారు. ఈ క్రమంలో చివరకు 9మంది వస్తే వారిని తామే మంత్రి వద్దకు తీసుకపోయి అర్జీ ఇచ్చేలా చూస్తామని అంగన్వాడీలకు పోలీసులు సూచించారు. అందుకు తొలుత ససేమిరా అన్నా అంగన్వాడీలు తరువాత అంగీకరించారు. సీఐటీయూ నాయకులు టీ రాము, వీ మోజెస్‌తోపాటు అంగన్వాడీ యూనియన్ నాయకులు బీ శేషమ్మ, క్రాంతి, జ్యోతి, సుభాషిణిలను మంత్రి వద్దకు తీసుకుపోగా వారు మంత్రికి తమ సమస్యలు వివరించారు. తమపై ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని తక్షణమే వెనక్కి తీసుకునేలా కృషి చేయాలని కోరారు. అనంతరం వినతిపత్రం సమర్పించారు.

మంత్రి సురేష్ కార్యక్రమానికి బాలినేని వర్గం డుమ్మా

వేదిక మీదకు ఆహ్వానం పలకడంలోనూ ఎంపీడీవో తికమక

కొండపి, జనవరి 8 : కొత్తగా మంజూరైన పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం సోమవారం సాయంత్రం చిత్రవిచిత్రంగా సాగింది. నేతల అలకలు, ఆగ్రహాలతో సభ వాతావరణం వేడెక్కింది. సాయంత్రం 4 గంటలకు మంత్రి, వైసీపీ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ కొండపికి రాగా, అప్పటికే వైసీపీలో మూడు గ్రూపులుగా ఉన్న నాయకులు కొందరు మండల కార్యాలయం వద్దకు చేరుకోగా, ఇంకొందరు మండల పరిషత్ అతిథిగృహం వద్ద ఉన్నారు. మరికొందరు కామేపల్లి రోడ్డులోని ఓ భవనంలో వేచి ఉన్నారు. ఆ తర్వాత మూడు వర్గాల వారు ఎవరికి వారే సభ వద్దకు చేరుకున్నారు. ప్రధానంగా ఒక గ్రూపునకు నాయకత్వం వహిస్తున్న, మాజీమంత్రి బాలినేని సైన్యంగా పేరు పడ్డ మండల పార్టీ మాజీ కన్వీనర్ గోగినేని వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి ఏఎంసీ చైర్మన్ శారద, కొండపి ఎంపీపీ కే స్వప్నకుమారితో పాటు వైసీపీకి మంచి పట్టున్న నాలుగు గ్రామాల కీలక నాయకులు కొందరు మంత్రి కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. వీరు రాకున్నప్పటికీ వారి అనుచరులు కొందరు సభలోకి కొంత ముభావంగా కూర్చున్నారు.

కార్యక్రమం ప్రారంభం సందర్భంగా మంత్రి సురేష్, కొందరు నాయకులు వేదిక ముందు ఉన్న కుర్చీల్లో కూర్చున్నారు. ఎంపీడీవో వేదికపైకి ఆహ్వాన పేర్లు పలికే సమయంలో తొలుత కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిని ఆహ్వానించారు. అక్కడ ఎమ్మెల్యే లేకపోయినా పిలవడాన్ని పలువురు వైసీపీ నాయకులు ఎంపీడీవోపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనువెంటనే మంత్రి ఆదిమూలపు సురేష్‌ను వేదిక మీదకు ఆహ్వానించారు. అదేవిధంగా మిగిలిన నేతలను పదేపదే సభలో ఆశీనులు కావాలని ఆహ్వానించడం గమనార్హం. అనంతరం మంత్రి కొత్తగా మంజూరైన పింఛన్‌లను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి అరుణకుమారి, సర్పంచ్‌లు భువనగిరి సత్యనారాయణ, షేక్ వన్నూరు, వైసీపీ మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ గొట్టిపాటి మురళి, వైసీపీ నేత బొక్కిసం ఉపేంద్ర చౌదరి, రావెళ్ల రాజీవ్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు మంత్రి సురేష్ నివాళులర్పించారు.

ప్రొటోకాల్ తెలియదా?...

కె.ఉప్పలపాడు మాజీ సర్పంచ్, ప్రస్తుత ఆ గ్రామ ఎంపీటీసీ భర్త, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఢాకా పిచ్చిరెడ్డిని ఎంపీడీవో రమణమూర్తి చివరగా వేదికమీదకు ఆహ్వానించారు. దీనికి ఆగ్రహించిన పిచ్చిరెడ్డి నేరుగా ఎంపీడీవో వద్దకు వెళ్లి నీకు ప్రొటోకాల్ తెలియదా? ఎవరిని ఎప్పుడు పిలవాలో తెలియకుండా ఎలా ఉన్నారు? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మిగిలిన నాయకులు సర్దిచెప్పడంతో పిచ్చిరెడ్డి ఆగారు.

ఆద్యంతం మైకుల హోరు

పింఛన్‌ల పంపిణీ సందర్భంగా జగన్ డీజే పాటలు

ఆ శబ్దాలు ఆపినప్పుడు అంగన్‌వాడీల నిరసన నినాదాలు

ప్రభుత్వ జీవో ప్రతుల దహనం

కొండపి, జనవరి 8 : కొండపిలో మంత్రి సురేష్ సోమవారం పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు పోటాపోటీగా మైకులు హోరెత్తాయి. ప్రభుత్వ కార్యాలయాల సముదాయం ఎదుట అంగన్వాడీలు నిరసన శిబిరం కొనసాగుతుండగా, పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం సోమవారం సాయంత్రం 3 గంటలకు మంత్రి సురేష్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉంది. ఈ సందర్భంగా అక్కడ డీజే సౌండ్ సిస్టం ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సీఎం జగన్ అనుకూలమైన పాటలు పెట్టారు. దీనికి ఎదురుగా ఉన్న అంగన్‌వాడీలు డీజే ఆపగానే ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దగా నినాదాలు చేశారు. ఇలా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒకరు మార్చి ఒకరు పోటాపోటీగా డీజేలో జగన్‌కు అనుకూలంగా పాటలు, అంగన్‌వాడీల నిరసన నినాదాలు సాగాయి. ఇదిలా ఉండగా, మండల కార్యాలయం వెలుపల ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మంత్రి పూలమాల వేస్తుండగా అంగన్‌వాడీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో మంత్రి ఎస్సై నాగరాజును పిలిచి అంగన్వాడీలు ఐదుగురి వచ్చి వినతిపత్రం ఇవ్వవచ్చని సూచించారు. ఆ మేరకు ఎస్సై వెళ్లి ఆందోళన చేస్తున్న వారిలో ఐదుగురిని మండల కార్యాలయంలోకి తీసుకొచ్చి మంత్రికి వినతిపత్రం ఇప్పించారు. వారిలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి కేజీ మస్తాన్, సీఐటీయూ మండల నాయకుడు జి. వందనం, అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఆదిలక్ష్మి, శేషమ్మ, పున్నమ్మ పాల్గొన్నారు. మధ్యాహ్నం అంగన్‌వాడీలు శాంతియుతంగా కొండపిలోని ప్రధాన రోడ్లలో ప్రదర్శన చేశారు. కామేపల్లి రోడ్డు సెంటర్‌లోని గాంధీవిగ్రహం వద్ద ప్రభుత్వం ఇచ్చిన, ఎస్మా జీవో ప్రతులను దహనం చేశారు.



మంత్రి సురేష్ వస్తున్నపుడు ఆందోళన జరగకుండా అంగన్‌వాడీల శిబిరం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

గ్రామంలో మౌలిక వసతులు కల్పించండి

మంత్రి సురేష్‌కు టంగుటూరు సర్పంచ్ వినతి

టంగుటూరు, జనవరి 8 : గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని సర్పంచ్ మద్దిరాల మమత మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కోరారు. ఈమేరకు ఆమె మంత్రికి అర్జీ సమర్పించారు. కొత్త పెన్షన్ల పంపిణీకి సోమవారం టంగుటూరు వచ్చిన మంత్రిని కలసి గ్రామ సమస్యలను మమత వివరించారు. రామతీర్థం ప్రాజెక్టు నుంచి కావలసిన మేరకు నీటి సరఫరా రోజూ అందించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలో అంతర్గత రోడ్లు, డ్రెయిన్లు నిర్మించాలని, గురుకుల బాలికల హాస్టల్ వద్ద ఉన్న రక్షిత మంచినీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంకును పునర్నిర్మించాలని, అధ్వానంగా మారిన కొండపి రోడ్డుకు మరమ్మతులు వెంటనే చేయించాలని కోరారు. సర్పంచ్ వెంట మాజీ ఉపసర్పంచ్ మక్కెన కోటేశ్వరరావు ఉన్నారు.

విశ్వసనీయతే జగన్ పాలనకు నిలువెత్తు సాక్ష్యం

టంగుటూరు, జనవరి 8 : నిజాయితీ, నిబద్ధత, విశ్వసనీయత, పారదర్శకతే ముఖ్యమంత్రి జగన్ పరిపాలనకు నిలువెత్తు సాక్ష్యాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ చెప్పారు. టంగుటూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం కొత్తగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పథకాలు అమలుచేస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు. విదేశీవిద్యాదీవెన పథకాన్ని మరింత నిధులు పెంచి అమలు చేస్తున్నామని, ప్రతి పేద విద్యార్థి సైతం ప్రపంచ స్థాయిలో విద్యాపరంగా రాణించేందుకు ప్రాథమిక విద్యలోనే ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కోటేశ్వరమ్మ, వైసీపీ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, గొర్రెల పెంపకందారులు సంక్షేమ సంఘం జిల్లా చైర్మన్ బొట్లా రామారావు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ లింగంగుంట రవిబాబు, ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, టంగుటూరు సర్పంచ్ మద్దిరాల మమత పాల్గొన్నారు.



పెన్షన్లు పంపిణీ చేస్తున్న మంత్రి సురేష్

గుర్తుతెలియని వాహనం ఢీకొని దుప్పి మృతి

సింగరాయకొండ, జనవరి 8 : గుర్తు తెలియని వాహనం ఢీకొని దుప్పి మృతి చెందింది. ఈ సంఘటన కందుకూరు వెళ్లే రోడ్డు మార్గంలో కనుమళ్ల గ్రానైట్ ఫ్యాక్టరీ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. కనుమళ్ల పొలాల్లో నుంచి దుప్పి రోడ్డుపై పరిగెత్తుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలు కావడంతో గుర్తించి ఎస్సై టి. శ్రీరామ్ ఫారెస్ట్ అధికారులకు సమాచారమిచ్చారు. అటవీ శాఖ సెక్షన్, బీట్ అధికారులు కె. మోహన్‌రావు, శశిభూషణ్‌యాదవ్ సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. మెరుగైన చికిత్స కోసం దుప్పిని ఒంగోలు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది.



ప్రమాదంలో గాయపడిన దుప్పి

12 మద్యం బాటిళ్లు స్వాధీనం



పట్టుబడ్డ మద్యం బాటిళ్లతో ఎస్సై

టంగుటూరు, జనవరి 8 : అక్రమంగా మద్యం కొనుగోలు చేసి స్వగ్రామానికి తరలిస్తున్న ఓ వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ సంఘటన సోమవారం టంగుటూరు దక్షిణ బైపాస్ ఫ్లైఓవర్ వద్ద చోటుచేసుకుంది. జరుగుమల్లికి చెందిన కల్లగుంట శ్రీనివాస్ టంగుటూరులో కొనుగోలు చేసిన మద్యం బాటిళ్లతో జరుగుమల్లి వెళ్తున్నాడు. పోలీసుల తనిఖీలో అతని వద్ద నిబంధనలకు విరుద్ధంగా 12 మద్యం బాటిళ్లు ఉన్నాయి. శ్రీనివాస్‌ను, అతని వద్ద లభ్యమైన మద్యం బాటిళ్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎస్సై ఖాదర్‌బాషా సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థినులకు ట్యాబుల పంపిణీ

సింగరాయకొండ, జనవరి 8 : స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థినులకు సోమవారం ట్యాబుల పంపిణీ చేశారు. వీటిని ఒంగోలు ఉపవిద్యాధికారిణి టి. అనితరోజ్‌రాణి చేతుల మీదగా విద్యార్థినుల తల్లిదండ్రులకు అందజేశారు.

వెలిగొండ స్పెషల్ కలెక్టర్‌గా ఝాన్సీలక్ష్మి

ఒంగోలు (కలెక్టరేట్), జనవరి 8 : వెలిగొండ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్‌గా ఝాన్సీలక్ష్మి నియమితులయ్యారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేయగా, పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ఝాన్సీలక్ష్మిని వెలిగొండ ప్రాజెక్టు ఎస్‌సీగా నియమించారు.

ఐఎన్‌టీఎస్‌వో పరీక్షకు 235 మంది చైతన్య విద్యార్థుల ఎంపిక

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 8 : స్థానిక వీవీపీ రోడ్డులోని శ్రీ చైతన్య ఒలింపియాడ్ స్కూలులో ఇటీవల నిర్వహించిన ఐఎన్‌టీఎస్‌వో పరీక్షకు 235 మంది విద్యార్థులు ఎంపికైనట్లు బ్రాంచి ప్రిన్సిపాల్ అపర్ణ శిరీష తెలిపారు. ప్రతిసారి జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న వివిధ పోటీ పరీక్షలకు తమ బ్రాంచి ఎంపిక కావడం గర్వించ దగ్గ విషయమన్నారు. ఈసారి ఐఎన్‌టీఎస్‌వో మొదటి స్థాయిలో నిర్వహించిన ఫలితాల్లో ఎంటీఎస్‌వోకు 61 మంది, ఏటీఎస్‌వోకు 31 మంది, ఈటీఎస్‌వోకు 55 మంది, జీటీఎస్‌వోకు 27 మంది, ఎస్‌టీఎస్‌వోకు 61 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు.

ఎంపికైన విద్యార్థులను డీన్ వైశ్రీనివాసరావు, ఆర్‌ఐ అనిల్, కో ఆర్డినేటర్ జి. శ్రీనివాసరావులు అభినందించారు.

14నుంచి చీమకుర్తిలో మహిళల కబడ్డీ, ముగ్గుల పోటీలు

చీమకుర్తి, జనవరి 8: చంద్రన్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా టీడీపీ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి చీమకుర్తి పట్టణంలోని ఎంఎస్‌ఆర్ అపార్ట్‌మెంట్ ఆవరణలో జిల్లాస్థాయి ఆహ్వాన మహిళల కబడ్డీ పోటీలను, నియోజకవర్గ స్థాయిలో ముగ్గుల పోటీలను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సోమవారం రాత్రి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బీఎన్ విజయ్‌కుమార్ తెలియచేశారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతి రూ. లక్ష ,ద్వితీయ,తృతీయ బహుమతులుగా రూ.50వేలు, రూ.25వేలను అందివ్వనున్నారు. కబడ్డీ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.25వేలు, ద్వితీయ రూ.20వేలు, తృతీయ, నాల్గవ, ఐదవ, ఆరవ బహుమతులుగా 15,10,8, 6 వేలను అందివ్వనున్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు గొల్లపూడి సుబ్బారావు, మన్నం ప్రసాద్, యడ్లపల్లి రామబ్రహ్మం, రావిపాటి రాంబాబు, సూరంపల్లి హనుమంతరావు, ఉన్నం సుబ్బారావు, కాట్రగడ్డ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఎన్ విజయ్‌కుమార్

క్రికెట్ పోటీలను ప్రారంభించిన బీఎన్

మండలపరిధిలోని మంచికలపాడు గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను సోమవారం మాజీ ఎమ్మెల్యే టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బీఎన్ విజయ్‌కుమార్ పోటీలను ప్రారంభించారు.

వల్లూరులో తమిళనాడు బియ్యం పట్టివేత

ఒంగోలు (క్రైం)జనవరి8: తమిళనాడు నుంచి అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. సోమవారం తెల్లవారు జామున విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదనపు ఎస్పీ భవానీ హర్షకు అందిన సమాచారం మేరకు టంగుటూరు మండలం వల్లూరు వద్ద తనిఖీలు నిర్వహించి 625 బస్తాలు పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీంతో విజిలెన్స్ అధికారులు లారీ డ్రైవర్‌ను విచారించగా తడ, ఆరంబాకం ప్రాంతాలలో బియ్యం లారీకి లోడ్ చేసి ఛత్తీస్‌గఢ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు టంగుటూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. లారీ డ్రైవర్, లారీ యజమాని పై కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవరావు తెలిపారు. బియ్యాన్ని సింగరాయకొండ ఎంఎల్ఎస్ పాయింట్‌లో అప్పగించినట్లు తెలిపారు.



బియ్యం లారీని స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు

చీమకుర్తి బస్టాండ్ సెంటర్‌లో బంగారం చోరీ

ప్రయాణికురాలి బ్యాగ్ నుంచి 12 సవర్ల బంగారం అపహరణ

చీమకుర్తి, జనవరి 8 : అనునిత్యం రద్దీగా ఉండే చీమకుర్తి పట్టణంలోని పాతబస్టాండ్ సెంటర్‌లో సోమవారం సాయంత్రం సమయంలో చోరి జరిగింది. ఒంగోలుకు చెందిన మహిళ మునగపాటి పవిత్ర కొనకమిట్లలో జరిగిన ఫంక్షన్‌కు హాజరయ్యారు. అక్కడ నుంచి ఆమె సోదరితో కలిసి దుస్తుల కొనుగోలు చేసే నిమిత్తం చీమకుర్తిలో దిగారు. తమ పని ముగించుకున్న తదుపరి తన సోదరిని మార్కాపురం బస్ ఎక్కించి తాను ఒంగోలు వెళ్లటానికి బస్టాండ్‌లో వేచి చూస్తున్నారు. తన వద్ద ఉన్న దాదాపు 12సవర్ల బంగారాన్ని కర్రల సంచిలో పెట్టుకున్నారు. గుర్తు తెలియని ఆగంతుకుడు బ్యాగ్ నుంచి బంగారాన్ని తస్కరించాడు. తర్వాత బ్యాగులో చూచుకున్న ఆమె బంగారం లేకపోవటాన్ని గమనించి అవాక్కయింది.లబోదిబో మంటూ చీమకుర్తి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు విషయాన్ని తెలియచేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న సీసీ కెమెరాలో ఫుటేజీని పరిశీలించారు.

రూ. 50వేల ఆర్థిక సాయం

గిద్దలూరు టౌన్, జనవరి 8 : మండలంలోని కొంగళవీడు గ్రామంలో ఇటీవల మరణించిన టీడీపీ కార్యకర్త ఉలాపు శేఖర్ కుటుంబసభ్యులకు గిద్దలూరు రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.50వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి చేతుల మీదుగా ఈ నగదును అందించారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఉలాపు శేఖర్ కుటుంబసభ్యులకు నగదును అందచేశారు. కార్యక్రమంలో రిక్రియేషన్ ట్రెజరర్ త్రిమూర్తులరెడ్డి, ఉలాపు రాముడు, గోళ్ల పిచ్చయ్య, గోళ్ళ విష్ణువర్ధన్, పాశం రమేష్, సూరా స్వామిరంగారెడ్డి, నాగిరెడ్డి పవన్‌కుమార్‌రెడ్డి, బీరం రఘునాథరెడ్డి, జి.ఎం.వలి, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు యూటీఎఫ్ తోడ్పాటు


నగదును అందజేస్తున్న రమణారెడ్డి

రాచర్ల, జనవరి 8 : సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఎంఆర్‌సీ సిబ్బంది, సీఆర్‌పీ చేస్తున్న నిరవధిక సమ్మెకు యూటీఎఫ్ సోమవారం సంఘీభావం తెలిపింది. నిరవధిక సమ్మె చేస్తున్న వారికి యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రమణరెడ్డి రూ.6వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల కార్యదర్శి రంగారెడ్డి, కోశాధికారి శ్రీధర్‌రెడ్డి, హెచ్ఎం రామ్‌నాయక్, యూటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో విధ్వంసం, అరాచకం

విలేకర్ల సమావేశంలో టీడీపీ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జ్ అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, జనవరి 8 : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి జగన్‌రెడ్డి పాలనలో విధ్వంసం, అరాచకమే రాజ్యమేలిందని, టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం గిద్దలూరు టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఒకరి వ్యక్తి కారణంగా, ఒక రాష్ట్రంలో ఒకతరం, ప్రజలు ఇంతగా నష్టపోయిన సందర్భం దేశంలో ఎక్కడా లేదన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టిన జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసం, అరాచకంతో కూల్చివేశాడని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని వ్యవసాయం, ఉద్యానవనశాఖ రైతును రోడ్డున పడవేశాడన్నారు. సస్యశామలమైన రాష్ట్రం నేడు రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలు, అన్నదాతల ఆర్తనందలతో విలవిలలాడుతోందన్నారు. కౌలురైతు ఆత్మహత్యలలో రాష్ట్రం 2వ స్థానంలో, రైతు ఆత్మహత్యల్లో 3వ స్థానంలో ఉందన్నారు. రైతు అప్పుల్లో దేశంలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలోకి తెచ్చిన ఘనత వైసీపీ పాలకులదేనని విమర్శించారు. రాష్ట్రంలో ధాన్యం కొనేవారు లేరని, డ్రిప్ సబ్సిడీలు రావని, మద్దతు ధర ఊసేలేదని అన్నారు. దీంతో అన్నదాతకు బతుకే లేకుండా చేసిన ఘనత జగన్‌దేనన్నారు. ఇటువంటి అరాచకవాదిని ప్రజలు క్షమించాలా అని ప్రశ్నించారు. రివర్స్ టెండర్ల పేరుతో ఇరిగేషన్ రంగాన్ని నాశనం చేశాడన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉందన్నారు. ముఖ్యమంత్రికి సాగుకష్టం, నీటి విలువ తెలుసా అని విమర్శించారు. చంద్రబాబునాయుడు పట్టిసీమ కడితే దానిని పాడుచేసిన ఘనత కూడా జగన్‌దేనన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రాజెక్టులు కట్టడం అలా ఉంచితే కనీసం కాలువల్లో పూడికతీయని ప్రభుత్వం ఇదేనని విమర్శించారు. వాస్తవానికి ప్రభుత్వం కాంట్రాక్టర్లను కొన్ని సందర్భాలలో బ్లాక్‌లిస్టులో పెండుతుందని, ప్రస్తుతం కాంట్రాక్టర్లే ప్రభుత్వాన్ని బ్లాక్‌లిస్టులో పెట్టడం మొదటిసారన్నారు. ప్రస్తుతం యువత భవిష్యత్తు అంధకారంగా మారిందని, జగన్ పాలనలో డిఎస్సీకి, పోలీసుల ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. టీడీపీ హయాంలో రాష్ట్రానికి పరిశ్ర మలు వస్తే, జగన్ హయాంలో మాఫియా వచ్చిందని విమర్శించారు. నేడు గంజాయి రాజ్యమేలుతుందన్నారు. టీడీపీ హయాంలో ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు కల్పిస్తే ఈయన మాత్రం వలంటీర్ మటన్, ఫిష్‌మార్ట్‌లలో ఉద్యోగాలు ఇచ్చారన్నారు. పన్నుల భారంతో ప్రజల రక్తాన్ని పీలుస్తున్నాడన్నారు. టీడీపీ హయాంలో ప్రవేశపెట్టిన అన్నాక్యాంటీన్, చంద్రన్నకానుక, బెస్ట్‌స్కూల్స్ ఫీజ్ రీఇంబర్స్‌మెంట్, దళిత, బీసీల పథకాలన్నింటిని గంగలో కలిపాడన్నారు. రానున్న మూడు నెలల్లో ప్రజలు ఈ ప్రభుత్వాన్ని రద్దు చేయబోతున్నారని అన్నారు. మద్యపాన నిషేదమని సొంతబ్రాండ్లు పెట్టి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటు న్నాడన్నారు. సీపీఎస్ రద్దు అని, ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే అమరావతే మన రాజధాని అని పేర్కొన్నారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్‌యాదవ్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు షాన్వావలి, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి బైలడుగు బాలయ్య యాదవ్, పార్లమెంటు ఉపాధ్యక్షులు గోపారపు గోపాల్‌రెడ్డి, 7వ వార్డు కౌన్సిలర్ బిల్లా రమేష్‌యాదవ్, టీడీపీ నాయకులు బోయిళ్లపల్లి కిశోర్, షేక్ అహమ్మద్ బాషా, గుర్రం దానియేలు, దుత్తా బాలీశ్వరయ్య, పాముల వెంకటరమణ, ఉలాపు బాలచెన్నయ్య, ఎలిశెట్టి వెంకటప్ప, సుబ్బరాయశర్మ, మోపూరి పుల్లయ్య, చిలకల రమణయ్య పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

పోలింగ్ కేంద్రాల పరిశీలన


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అధికారులు

పెద్ద దోర్నాల, జనవరి 8: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను మండల అధికారులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దారు వేణుగోపాలరావు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆయా కేంద్రాలలో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్ల ఏర్పాటు, కిటికీలు, తలుపులు ఏమైనా మరమ్మత్తులకు గురైతే సరిచేస్తామన్నారు. దీని కోసం మండలంలోని అన్ని కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్సై అంకమ్మరావు, ఏవో జవహర్‌లాల్‌నాయక్, వీఆర్‌వో ఏడుకొండలు, పోలింగ్‌బూత్ అధికారులు ఉన్నారు.

పింఛన్ల పంపిణీ

రాచర్ల, జనవరి 8 : ఇటీవల ప్రభుత్వం పెంచిన రూ.3వేల ఫించన్‌ను అధికారులు లబ్దిదారులకు అందజేశారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో లబ్దిదారులను పిలిపించి పెరిగిన పింఛన్లను ఎంపీపీ షేక్‌ఖాశింబీ అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కవితాచౌదరి, ఎంఈవోలు కోటేశ్వరరావు, గిరిధరశర్మ, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ వెంకటరామిరెడ్డి, ఈవోఆర్‌డీ సురేష్, పంచాయతీ కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, అనీల్‌కుమార్, సూరా పాండురంగాంరెడ్డి, షేక్ నాయబ్‌రసూల్ పాల్గొన్నారు.

పాస్టర్ల సంఘం అధ్యక్షుడిగా సుందరరాజు


సుందరరాజును అభినందిస్తున్న పాస్టర్లు

ఎర్రగొండపాలెం, జనవరి 8 : నియోజకవర్గ పాస్టర్ల సంఘం నూతన కమిటిని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎర్రగొండపాలంలో ఈ ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్షుడిగా సన్నెపోగు సుందరరాజు, గౌరవాధ్యక్షుడిగా ఎం.ఐ.ప్రసాదు, ఉపాధ్యక్షుడిగా ఆర్.ఆనందరావు, కార్యదర్శిగా చాట్ల గంగయ్య, సంయుక్త కార్యదర్శిగా కె సామ్యేలు, కోశాధికారి బి సుందరయ్య, మరి కొందరు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

అధికారులు సక్రమంగా పనిచేయాలి


మాట్లాడుతున్న ఎంపీపీ సుబ్బారెడ్డి, ప్రశ్నిస్తున్న ఆంజనేయరెడ్డి

త్రిపురాంతకం, జనవరి 8: మండలంలోని అధికారులందరూ సక్రమంగా పని చేయాలని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి అన్నారు. మండల సర్వసభ్య సమావేశాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు అధికారుల తీరును ప్రశ్నించారు. ఉమ్మడివరం ఎంపీటీసీ సభ్యుడు ఆళ్ల ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ గృహనిర్మాణశాఖ ఏఈఈ శ్రీనివాస రావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న ఇళ్ల నిర్మాణంలో గుత్తేదారులను తీసుకొచ్చారని వారు పూర్తి స్థాయిలో ఇళ్లు నిర్మించకుండానే ఆపేశారన్నారు. అధికారులు దీనికి సమాధానం చెప్పాలన్నారు. పశువైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండడంలేదని, మందులు సరఫరా చేయడం లేదని ప్రశ్నించారు. అనంతరం ఎంపీపీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు పనులు చేయడంలో అధికారులు అలసత్వం వీడాలన్నారు. తక్షణమే ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.సాంబశివరావు, ఎంపీవో రాజశేఖరరెడ్డి, ఏపీవో సుజాత, ఏపీఎం కృపమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజరు, ఎన్నెస్పీ ఏఈఈ శివన్నారాయణ, పలువురు ఎంపీటీలు, సర్పంచులు పాల్గొన్నారు.

నుచ్చుపొద జాలర్ల సంఘంలో సభ్యత్వాలు కల్పించాలి


కలెక్టర్ వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పామూరు, జనవరి 8 : మండలంలోని మోపాడు రిజర్వాయర్, నుచ్చుపొద ఫిషర్ మెన్ సొసైటీ సంఘంలో యానాది, బెస్త కులాలను సభ్యులుగా చేర్పించాలని కలెక్టర్ దినేష్‌కుమార్‌కు యానాది, బెస్త మత్యకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పేరం సత్యనారాయణ, ఏపీ మత్యకారుల బెస్త సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓగూరి ఏడుకొండలు కలెక్టర్ దినేష్‌కుమార్‌ను కలిసి సోమవారం వినతిపత్రం అందచేశారు. మోపాడు రిజర్వాయర్ వద్ద మత్యకారుల సంఘంలో నూతన సభ్యుల ఎంపిక కోసం చేపల వేట నైపుణ్యం శిక్షణ కార్యక్రమం జరగనీయకుండా రాజకీయ నాయకులు అడ్డుకొంటున్నారన్నారు. ప్రస్తుతం సంఘంలో 40 మంది మాత్రమే సభ్యులుగా ఉన్నారని వారిలో 17 మంది, యానాది, గిరిజనులు, 23 మంది బెస్త కుటుంబాలు ఉన్నాయన్నారు. మూడు వేల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మోపాడు చెరువులో గత 40 సంవత్సరాలుగా నూతన సభ్యులను చేర్చుకోవాలని కోరుతున్నామన్నారు. మరో మూడు వందల మందిని సభ్యులుగా చేర్చుకోవచ్చున్న విషయంపై మత్యశాఖ సహకార సంఘం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. స్పందించిన కలెక్టర్ కోర్టు ఆదేశాలను అమలు పరచాలని, వారం రోజుల్లో స్కిల్ టెస్ట్ నిర్వహించాల్సిందిగా మత్యశాఖ జేడీని ఆదేశించినట్లు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు తాటిపర్తి వెంకటస్వామి, మానిటరింగ్ కమిటీ సభ్యులు పొట్లూరి లక్ష్మయ్య, గిరిజన సమైఖ్య అధ్యక్షుడు సైదా నాయక్, రమణయ్య, పోలయ్య, మత్యకారులు, రూపేష్, లక్కబోయిన ప్రసాద్, నారాయణ, కొండయ్య, ఆర్, చంద్రమౌళి, భాస్కర్, అంజమ్మ ఉన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి


భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో కార్యకర్తలు

మార్కాపురం వన్ టౌన్, జనవరి 8: టీడీపీ తోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని టీడీపీ నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ ఇన్‌చార్జ్ కందుల రామిరెడ్డి అన్నారు. స్థానిక 4వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమం సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికలలో వైసీపీకి బుద్ధి చెప్పాలన్నారు. మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతమ్మ మాట్లాడుతూ వైసీపీ హయాంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎనలేని అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

దుర్మార్గ పాలనకు త్వరలోనే చరమగీతం

రాష్ట్రంలో దుర్మార్గమైన పాలనకు చరమ గీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని టీడీపీ నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జ్ కందుల రామిరెడ్డి అన్నారు. స్థానిక 4వ వార్డులో సోమవారం సాయంత్రం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తానని నేటికి పూర్తి చేయకపోవటం వైసీపీకే చెల్లిందన్నారు. వైసీపీ హయాంలో ప్రతి వ్యవస్థ దెబ్బతిన్నదని, దేశంలో ఎక్కడా లేని విధంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఉన్నాయన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు కనిగిర రమణ, ప్రసాద్, ఈఎల్ వెంకటేశ్వర్లు, గులాబ్, గురవయ్య పాల్గొన్నారు.

బైకును వెనుక నుంచి ఢీకొన్న ఆటో

● ప్రమాదంలో మహిళమృతి

మార్కాపురం రూరల్ జనవరి 8: పట్టణ పరిధిలోని డ్రైవర్స్ కాలనీ వద్ద రోడ్డుపై వెళ్తున్న బైకును వెనుక నుంచి ఆటో ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న మహిళ అప్పల గురవమ్మ(70) మృతి చెందారు. ఈ ఘటన సోమవారం చోటుచేసుకుంది. పట్టణ ఎస్‌ఐ కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. తర్లుపాడు మండలం కందలపల్లి గ్రామానికి చెందిన గురవమ్మ తన కుమారుడితో కలిసి బైక్‌పై మార్కాపురం వస్తోంది. అదే సమయంలో మార్కాపురం వస్తున్న ఆటో బైక్‌ను వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న అప్పల గురవమ్మ రోడ్డుపై పడింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను జిల్లా వైద్యశాలకు తరలించి వైద్యం అందిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. ఘటనా స్థలాన్ని పట్టణ ఎస్సై కోటేశ్వరరావు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మద్యం సీసాలు స్వాధీనం



మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్న ఎస్సై

మార్కాపురం రూరల్ జనవరి 8: మండలంలోని రాయవరం గ్రామలో అక్రమంగా మద్యం అమ్ముతున్న ముగ్గురు వ్యక్తుల నుంచి 22 మద్యం సీసాలను సోమవారం రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ స్వాధీనం చేసుకున్నారు. రాయవరం గ్రామానికి చెందిన పి.నారాయణ వద్ద నుంచి 8 సీసాలు, బి.ఆదవయ్య వద్ద నుంచి 8 సీసాలు, చల్ల ఈరమ్మ వద్దనుండి 7 మద్యం సీసాలను కూల్‌డ్రింక్ షాపులు, బడ్డీ కొట్లలో అమ్ముతుండగా దాడి చేసి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా, అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్నా.., వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

గిద్దలూరు టౌన్ : అక్రమంగా నిల్వ ఉంచిన పది మద్యం క్వార్టర్ సీసాలను ఎస్సై మహేష్ పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. గిద్దలూరు మండలం కెఎస్‌పల్లి గ్రామంలో ఒక బంకులో అక్రమంగా మద్యం అమ్ముతున్న పట్నం లక్ష్మమ్మ వద్ద నుండి మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

కంభం : కంభం మండలం చిన్నకంభం గ్రామంలో అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని, బాటిళ్లను స్వాధీనం చేసుకకున్నట్లు ఎస్సై రాజేష్ సోమవారం సాయంత్రం విలేకరులకు తెలిపారు. అందిన సమాచారం మేరకు చిన్నకంభంలోని ఓ ఇంటిపై దాడి చేయగా 30 మద్యం బాటిళ్ళు ఉండడంతో ఆ వ్యక్తిని, బాటిళ్ళను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 8: గుజరాత్ అల్లర్లలో అత్యాచారానికి గురైన బిల్కిస్ భానో హత్యాచారం కేసులో దోషులపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయమని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సయ్యద్ జావీద్ అన్వర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో న్యాయ వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం, విశ్వాసం పెరిగిందన్నారు. బిల్కిస్‌భానో అత్యాచారం కేసులో దోషులకు రెమిషన్ మంజూరు చేస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కోర్టు కొట్టివేసింది.

14న కబడ్డీ టోర్నమెంట్

గిద్దలూరు, జనవరి 8 : మండలంలోని పొదలకొండపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ నెల 14న ఆదివారం ఉదయం 9గంటలకు శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం సమీపంలో నియోజకవర్గ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లుగా గ్రామయూత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతి రూ.15వేలు, ద్వితీయ బహుమతి రూ.7500 అందజేయ నున్నట్లు తెలిపారు. ఈ నెల 13వ తేదీలోపు రూ.400 ఎంట్రీ ఫీజును చెల్లించి 9000161869, 8309860590 నంబర్లకు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

మున్సిపల్ కార్మికుల భిక్షాటన


భిక్షాటన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

గిద్దలూరు, జనవరి 8 : డిమాండ్ల పరిష్కారం కోసం రెండు వారాలుగా సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు సోమవారం పట్టణంలో భిక్షాటన చేసి ప్రభుత్వానికి తమ నిరసన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా కార్మికుల సమ్మెకు బీజేపీ మద్దతు ప్రకటించింది. శిబిరం వద్దకు వెళ్లి వారితో కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాలలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు నాగయ్య, మురళీ, సీఐటీయూ నాయకులు ఆవులయ్య కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యదర్శి పిడతల రమేష్‌రెడ్డి, బీజేపీ నాయకులు రెడ్డిమల్లారెడ్డి, దూదేకుల బాదుల్లా, మట్టిమల్ల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన


సమ్మె చేస్తున్న కార్మికులు

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 8: స్థానిక మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్యాలయం ఎదురు సోమవారం నిరసన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీంద్ర దీక్షా శిబిరం వద్దకు వచ్చి ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల డిమాండ్‌ల పరష్కారానికి ఒప్పుకుందని వెంటనే సమ్మె విరమించి విధుల్లో చేరాలన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ చర్చలు సఫలం అయిన వెంటనే విధులకు హాజరవుతామన్నారు.

వెలిగొండ స్పెషల్ కలెక్టర్‌గా ఝాన్సీలక్ష్మి

ఒంగోలు (కలెక్టరేట్), జనవరి 8 : వెలిగొండ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్‌గా ఝాన్సీలక్ష్మి నియమితులయ్యారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేయగా, పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ఝాన్సీలక్ష్మీని వెలిగొండ ప్రాజెక్టు ఎస్‌సీగా నియమించారు.

జగన్‌రెడ్డి పాలన అంతా సంక్షోభమే

టీడీపీ ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు


భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లు అందజేస్తున్న ఎరిక్షన్‌బాబు

ఎర్రగొండపాలెం, జనవరి 8 : జగన్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలో సంక్షేమానికి బదులుగా సంక్షోభపాలన నడుస్తోందని ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు విమర్శించారు. ఎర్రగొండపాలెం టీడీపీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్రంలో అల్లకల్లోలం మినహా చేసిందేమి లేదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో అమలు చేసిన చంద్రన్న పెండ్లి కానుక, చంద్రన్న బీమా, ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి పథకాలను తొలగించారని అన్నారు. జగన్ పాలనలో విసిగిపోయిన ప్రజలు 2024లో చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసేందుకు ఎదురుచూస్తున్నారని అన్నారు. టీడీపీ జనసేన కలయికతో 160 ఎమ్మెల్యే సీట్లు గెలిచి టీడీపీ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. సమావేశంలో నియోజకవర్గ రైతు అధ్యక్షులు చిట్యాల వెంగళ్‌రెడ్డి, కాశికుంట సర్పంచి మంత్రు నాయక్, మాజీ సర్పంచి కంచర్ల సత్యనారాయణ గౌడ్, టీడీపీ నాయకులు తోట మహేష్, పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి, ఎంఐ ప్రసాదు, చేదూరి కిశోర్, మహిళా అధ్యక్షురాలు వి రమణమ్మ పాల్గొన్నారు.

గురిజేపల్లిలో భవిష్యత్‌కు గ్యారెంటీ

మండలంలోని గురిజేపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం బాబుష్యూరిటీ భవిష్యత్‌కు టీడీపీ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. టీడీపీ అధికారం చేపట్టగానే జిల్లాలో మహిళలకు ఉచిత ప్రయాణం, 18 నుంచి 59 లోపు మహిళలకు నెలకు రూ.1500 ఆర్థికసాయం, సంత్సరంలో 3సెలలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అమ్మకు వందనం వంటి కార్యక్రమం అమలుజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ నాయకులు చిట్యాల వెంగళ్‌రెడ్డి, కంచర్ల సత్యనారాయణగౌడ్, పాలడుగు వెంకట కోటయ్య, వెన్నా వెంకిరెడ్డి,కందుల నారాయణ రెడ్డి, కొత్త బాస్కర్, స్థానిక టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బినామీ పేర్లతో మొక్కల సొమ్ము మెక్కేశారు

● నాశిరకం మొక్కలతో రైతులను మోసం
● స్పందనలో కోమరోలు సర్పంచి


ఫిర్యాదు చేస్తున్న సర్పంచ్

పుల్లలచెరువు, జనవరి 8: ఉపాధి హామీ పథకంలో పుల్లలచెరువు మండలంలో సాగు చేసిన మొక్కల పెంపకంలో భారీగా అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని, బినామీ పేర్లతో అధికార పార్టీ నేతలు, అధికారులు కుమ్మక్కై కోట్ల రూపాయల నిధులను మెక్కేశారని కోమరోలు సర్పంచి కొల్లిపాటి శ్రీనివాసులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల పేరుతో సాగు చేస్తున్నట్లు చూపి లబ్ధిమాత్రం సీనియర్ మేట్ పొందుతున్నాడన్నారు. మొక్కలు నాటకుండానే బీనామీ పేర్లతో బిల్లులు చేసినట్లు ఆయన కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులకు రూ.30 విలువ చేసే నాణ్యమైన మొక్క కొనుగోలు చేసుకోనమని చెప్పిందన్నారు. అయితే అధికారులు మాత్రం రూ.5 విలువ చేసే నాశిరకం మొక్కలను అంటగట్టారన్నారు. కుందంపల్లి గ్రామంలో భూమి లేని ఒంటేరు శ్రీను, ఒంటేరు సునీత, మరి కొందరి పేరుతో మొక్కలు సాగు చేసినట్లు చూపి లక్షల రూపాయలను అధికార పార్టీ నాయకులు సీనియర్ మెక్కేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్పంచి తీర్మానం లేకుండానే రూ.4.70 లక్షల పనులు చేసేందుకు ప్రయత్నం చేశారన్నారు. అయితే ఉన్నతాధికారులు తీర్మానం అడగడంతో ఆ ఐడీలను ఏపీవో తొలగించారన్నారు. కోమరోలులో పనులు చేయకుండానే మస్టర్లు వేసుకొని కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారన్నారు. తక్షణమే ఉన్నాతాధికారులు మొక్కల పెంపకంలో అవినీతిపై విచారించాలని సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు


సాయిచైతన్యలో విద్యార్థుల వేడుకలు

గిద్దలూరు టౌన్, జనవరి 8 : సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించే సంక్రాంతి సంబరాలను అందరూ ఘనంగా నిర్వహించుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి.నారాయణ అన్నారు. సోమవారం పాఠశాల విద్యార్థులతో ముగ్గుల పోటీలు, భోగిమంటలు, ఆటపాటలను నిర్వహించి వారిలో ఉత్సాహాన్ని నింపారు. మన సంస్కృతి, మన సాంప్రదాయాలు విద్యార్థులకు తెలిసే విధంగా భారతీయ జనతాపార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు భవనాశి రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, బీజేపీ పట్టణ అధ్యక్షులు అబ్బిశెట్టి ఉదయ్‌కిరణ్, జిల్లా ఎస్సీమోర్చ ఇన్‌చార్జి బండారు జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెం : మండలంలోని వీరభద్రాపురం పాఠశాల ఆవరణలో సోమవారం తెలుగు సాంప్రదాయాలను ప్రతిబించే విధంగా విద్యార్థినిలు ముగ్గులుతో అలంకరణ చేశారు.


సంక్రాంతి సంబరాల్లో బీజేపీ నేతలు

సంక్రాంతి సాంప్రదాయాలను తెలిసే విధంగా అక్షయపాత్ర, రైతు, గ్రామీణ మహిళ, వివిధ వేష దారణలతో సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో పి.ఆంజనేయులు, హెచ్ ఎం మంత్రునాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్కాపురం వన్‌టౌన్ : శ్రీసాయి చైతన్య హైస్కూల్‌లో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావులు మాట్లాడుతూ తెలుగు వారు జరుపుకునే అతిపెద్ద పండుగ సంక్రాంతి అన్నారు. విద్యార్థులు సంక్రాంతి ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

అంగన్‌వాడీ కార్యకర్తల వినూత్న నిరసనలు


మార్కాపురం, గిద్దలూరులో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 8: తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెలో భాగంగా సోమవారం వినూత్నంగా నిరసన తెలిపారు. 'చెడు వినకు, చెడు కనకు, చెడు మాట్లాడకు' అంటూ ప్రదర్శన నిర్వహించారు. బీజేపీ నాయకులు సమ్మెకు సంఘీభావం తెలిపారు.

ఎర్రగొండపాలెం : . ఎస్మా చట్టంతో బెదిరించాలని ప్రభుత్వం చూస్తోందని బెదిరింపులకు భయపడేది లేదని అంగన్వాడీ కార్యకర్తలు అన్నారు. జీతాలు పెంచేవరకు సమ్మె కొనసాగుతుందని ధర్నాలు ఉధృతం చేస్తామన్నారు. ప్రధాన సెంటరులో మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటియూ నాయకులు షేక్ రఫీ, యూనియన్ నాయకులు జి మల్లేశ్వరి, పి సుబాషిణి, నాగరాజకుమారి, రామసుబ్బమ్మ, అరుణ,సునీత, తలపాటి సుబ్బమ్మ,సుజాత, విజయలక్ష్మి, రూత్‌మేరి, రామకుమారి,తిరుపాలమ్మ, పాల్గొన్నారు.

.కంభం : కంభలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో కంభం మండలం హజరత్‌గూడేనికి చెందిన కార్యకర్త చిన్నదేవి దీక్ష శిబిరంలో స్పృహతప్పి పడిపోయారు. దీంతో 108కు ఫోన్ చేసి కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంగన్‌వాడిలు ముఖ్యమంత్రి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు.


కంభంలో స్పృహతప్పిన కార్యకర్త

జీవో నంబరు 2 ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుబ్బారావు, కోకన్వీనర్ ఖాజావలి, భాస్కర్, దానం, ఇబ్రహీం, ఎస్ఎఫ్ఐ వెంకట్, నాగమణి, రమణమ్మ, లక్ష్మీదేవి, శ్రీదేవి, లలితకుమారి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల : అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని, ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీ నెరవేర్చాలని లేని పక్షంలో ఎన్నికల వరకూ సమ్మె కొనసాగించి తమ సత్తా చాటుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకటలక్ష్మీ, సుబ్బమ్మ, ముంతాజ్ బేగం, వెంకటరత్నం, పద్మ, భారతి, తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు : డిమాండ్ల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేపట్టిన అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలకు బీజేపీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడిల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి.నారాయణ, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, బిజెవైఎం అధ్యక్షులు సాయిచరణ్, ఎస్సీమోర్చ ఇన్‌చార్జి జయప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉరితాళ్లతో నిరసన

గిద్దలూరు : రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఎస్మా చట్టానికి నిరసనగా అంగన్‌వాడీ కార్యకర్తలు సచివాలయం ఎదుట ఉరితాళ్లతో నిరసన వ్యక్తం చేశారు. అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు స్వర్ణకుమారి, మున్నా మాట్లాడుతూ తమపై ఎస్మా చట్టం ప్రయోగించినా సమ్మెను ఆపబోమన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆవులయ్య, అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు విజయ, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ... వృద్ధురాలికి కన్సొలేషన్ బహుమతిని అందజేస్తున్న డాక్టర్ ఉగ్ర

ముగ్గుల సంక్రాంతి పండుగ

కనిగిరి, జనవరి 8 : "ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ని ర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు... ప వర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు... రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన" సారథ్యంలో కనిగిరిలో అమరావతి మెడికల్ సైన్సెస్ గుంటూరు ఎండీ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ము క్కు ఉగ్ర నరసింహారెడ్డి సౌజన్యంతో సోమవారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. సోమవారం జరిగిన ఈ ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. పట్టణంలోని పామూరు రోడ్డులోని అమరావతి గ్రౌండ్స్ ముగ్గుల పోటీకి వేదిక కాగా, వందలాది మంది మహిళలతో సంక్రాంతి పండుగ కళ సంతరించుకుంది. మహిళలు అందమైన ముగ్గులు వేసి ఆకర్షించారు. కొందరు వేసిన ముగ్గులు ఆలోచింపచేసేవిగా ఉండగా, మరికొందరి ముగ్గులు తెలుగు సంప్రదాయాలను ఇనుమడింప చేశాయి.


ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేత


చిన్నారితో కలిసి ముగ్గు వేస్తున్న మహిళ


ముగ్గు వేస్తున్న వృద్ధురాలు

సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపేలా పాలపొంగళ్లతో, శీతాకాలంలో సంక్రాంతి పండుగకు ముందే వచ్చే చెరకు గడల వలన కల్గే ఆరోగ్యం, భవిష్యత్ తరాల వారు చెట్ల సంరక్షణ, నీటి పొదుపు, బాలికల సంరక్షణ, పెద్దలను గౌరవించాలే తప్ప వృద్ధాశ్రమాల్లో చేర్చవద్దంటూ సం దేశాన్ని ఇచ్చే ముగ్గు ప్రథమ బహు మతికి ఎంపికైంది. సంక్రాంతి సంబరాలను ముంగిళ్ల ముంగిటకు తెచ్చేలా వేసిన ముగ్గు ద్వితీయ బహుమతిని సొంతం చేసుకుంది. భారతీయ సం స్కృతి సంప్రదాయాలను తరతరాలు కాపాడాలని, సంక్రాంతి పండుగ విశిష్టతను ప్రతిబింబించేలా వేసిన ముగ్గు తృతీయ బహుమతికి ఎంపికైంది. సంక్రాంతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా కొత్త పంటలతో ధాన్యం ఇళ్లకు చేరడం, చెరకు తోటలు, ధాన్యపు రాసులు, ప్రమిదలలో దీపాలు లాం టివి మహిళామణులు వేసిన ముగ్గులు తిలకించడానికి వచ్చిన వందలాది మంది ప్రజలతో ముగ్గుల పోటీ ఆవరణ కిటకిటలాడి సంక్రాంతి తిరుణాళ్లను తలపించింది.


అన్న క్యాంటీన్ వద్ద భోజనాలు చేస్తున్న మహిళలు

ఊపిరి ఉన్నంతవరకూ సేవ చేస్తా

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి : ఊపిరి ఉన్నంతవరకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర నర సింహారెడ్డి అన్నారు. పా మూరు రోడ్డులోని అమరావతి గ్రౌండ్స్‌లో సోమవారం ఆంధ్ర జ్యోతి - ఏబీఎన్ ము గ్గుల పోటీ విజేతల బహుమతుల ప్రదానోత్సవ సభలో డాక్టర్ ఉగ్ర ప్రసంగించారు. తన ప్రాంతం అన్ని రంగాల్లో ముందుండాలన్నదే తన సంకల్ప మన్నారు. ఇక్కడ ప్రజలకు తనవంతు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. ఈ ప్రాంత ప్రజలెవరూ ఆకలితో ఉండ కూడదనే అన్న క్యాంటీన్‌ను, ఉచిత కంటి ఆపరేషన్‌లు, కాళ్ల సం బంధ వ్యాధులకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. తాను చేసే సేవా కార్యక్రమాల వలన ప్రజలకు మేలు జరిగి, వారు స్వయంగా తనతో వారి అనుభవాలు పంచుకున్నప్పుడు తనకెంతో సంతృప్తి, ఆనందాన్ని ఇస్తుందన్నారు. అంతే కాకుండా ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలకు ఇంత భారీ స్థాయిలో ముగ్గుల పోటీలకు మహిళలు తరలిరావడం చూస్తే మహిళల్లో చైతన్య స్ఫూర్తి తొణికిసలాడిందన్నారు. మహిళా సంక్షేమానికి మహిళలను ప్రోత్సహించే కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. మహిళలకు అండగా ఉంటానన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేసే అవకాశం వస్తుందన్నారు. రా జకీయ స్వార్థ ప్రయోజనాలు పొందడానికి తాను రాజకీయాల్లో కొనసాగించడం లేదన్నారు. కనిగిరి ప్రాంతం వెనుకబాటుకు గు రి కాకూడదనేదే తన ఆలోచన అ న్నారు. ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ ఏటా ముగ్గుల పోటీలను నిర్వహిస్తూ మం చి సంప్రదాయానికి శ్రీకారం చుట్టిందని అభినందించారు. కనిగిరి ప్రాంత మహిళా చైతన్యాన్ని ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ ద్వారా ప్రపంచంలోని తెలుగు ప్రజలందరూ తిలకిస్తారన్నారు. అంతే కాకుండా తాను ఆంధ్రజ్యోతి పత్రికకు రుణపడి ఉం టానన్నారు. అదేవిధంగా సభకు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి బ్రాంచి మేనేజర్ బీవీ సుబ్బారావు, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి శ్రీనివాసరావు, ఏబీఎన్ స్టాపర్ వెంకట్రావు, కెనరా బ్యాంక్ టు గెదర్ ఉయ్ కెన్, న్యాయ నిర్ణేతలు ఎర్రం ప్రమీలా, ఉమామహేశ్వరి, తెలుగు మహిళలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేణులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర


కన్సొలేషన్ బహుమతులు అందుకున్న వారితో ఉగ్ర


కార్మికులకు మద్దతు తెలుపుతున్న జనసేన, బీజేపీ నాయకులు

డిమాండ్లు సాధించే వరకు పోరాటం

మద్దతు తెలిపిన జనసేన, బీజేపీ నాయకులు

దర్శి, జనవరి 8 : డిమాండ్ల సాధించే వరకూ పోరాటం సాగిస్తామని దర్శి నగర పంచాయతీ కార్మికులు పేర్కొన్నారు. సోమవారం నగర పంచా యతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జనసేన పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి బొటుకు రమేష్‌బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు గరికపాటి వెంకట్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాడపాకుల శ్రీనివాసులు శిబిరానికి వచ్చి కార్మికులకు మద్దతు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించటంలో నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థపాలనతోనే అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు టీ రవిబాబు, ఏఐటీయూసీ నాయకులు హనుమంతరావు, ఆర్ కరుణానిధి, కె జీవరత్నం, పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు ఇర్మియా, పుల్లయ్య, మరియమ్మ పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సందడి

దొనకొండ, జనవరి 8 : దొనకొండలోని సెయింట్ ఆంథోనీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని సిస్టర్ అరుణపవిత్ర నేతృత్వంలో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలతో చిన్నారులు సందడి చేశారు. పాఠశాల ప్రాంగణంలో అందమైన రంగవల్లులు వేసి గొబ్బెమ్మ ప్రతిమలను ఏర్పాటు చేసి భోగి మంటలు వేశారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులను ధ రించి ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, హరిదాసు తదితర వేషధారణతో ఎంతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ గుడిపల్లి థామస్ మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులకు పండగల విశిష్టత, సంప్రదాయాలు, సంస్కృతిల గురించి అర్థమయ్యేలా వివరించడం కోసమే కా ర్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ఉపాధ్యాయులు వారిని అన్నివిధాలా ప్రోత్సహించ డం అభినందనీయమని హెచ్ఎం సిస్టర్ అరుణపవిత్ర వివరించారు. కార్యక్రమంలో డీకన్ బ్రదర్ జ్యానేస్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, పలువురు తల్లితండ్రులు పాల్గొన్నారు.


హరిదాసు వేషం వేసిన విద్యార్థితో పాఠశాల యాజమాన్యం

రవాణాధికారికి సన్మానం

పామూరు, జనవరి 8 : ప్రకాశం జిల్లా రవాణాధికారి కిరణ్‌ప్రభాకర్‌ను ఒంగోలు కార్యాలయంలో మాదిగ ఉద్యోగ సమాఖ్య సభ్యులు సోమవారం కలిసి సత్కరించారు. మాదిగ ఉద్యోగ సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షుడు పాల్, పామూరు మండల అధ్యక్షుడు ఆర్ ఏలియా, పాస్టర్ జోసఫ్, షాల్మాన్ పాల్గొన్నారు.

బెల్టు షాపుపై దాడి

ముండ్లమూరు, జనవరి 8 : మండలంలోని పసుపుగల్లులో బెల్టు షాపు పై ఎస్ఐ యూ.వెంకటకృష్ణయ్య సిబ్బందితో వెళ్లి సోమవారం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో వ్యక్తిపై కేసు నమోదు చేసిన 15 క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.


ఎల్లమ్మ తల్లి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ కొలుపులు

పామూరు, జనవరి 8 : మండలంలోని వీరభద్రాపురం గ్రామంలోని శ్రీ ఎల్లమ్మతల్లి పూనాటివారి దేవ ఇల్లు దేవస్థానంలో ఆది, సోమవారాల్లో జరిగిన కొలుపుల కార్యక్రమంలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలుపుల కార్యక్రమంలో దూరప్రాంతాల్లో నివశిస్తున్న భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించారు. కొలుపుల్లో పాల్గొన్న భక్తులకు దేవస్థాన నిర్వాహకులు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, పువ్వాడి వెంకటలక్ష్మమ్మ, దంపతులు, మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ, సర్పంచ్ పువ్వాడి జయమ్మ, మాజీ సర్పంచ్ గొడుగులూరి మహాలక్ష్మయ్య, మాజీ ఉప సర్పంచ్ పువ్వాడి చినలక్ష్మయ్య, దేవరపు మాల్యాద్రి, రమణమ్మ, దంపతులు, పువ్వాడి వెంకటేశ్వర్లు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు పూనాటి వెంకటేశ్వర్లు, మల్లికార్జున, జమ్ములపాలెంకు చెందిన పూనాటి వెంకటేశ్వర్లు, పద్మావతి దంపతులు, కుటుంబ సభ్యులు. దేవస్థాన నిర్వాహకులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌నకు ఎంపిక పరీక్ష

దొనకొండ, జనవరి 8 : మూడవ తరగతి నుంచి ఏడు వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు కే రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్ నర్సరావుపేట వారి ఆధ్వర్యంలో ఏడు సంవత్సరాల మెరిట్ స్కాలర్‌షిప్ ఎంపిక నిమిత్తం ఈనెల 11వ తేదీన స్థానిక గౌతమి డిగ్రీ కాలేజీలో పరీక్ష నిర్వహిస్తుననట్లు అకడమిక్ డైరెక్టర్ శివన్నారాయణ తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటలకు ప్రారంభించి 90 నిమిషాల పాటు మ్యాథ్స్, ఇంగ్లీష్, లాజికల్ రీజనింగ్‌లో ఇంగ్లీష్ మీడియంలో ఉంటుందన్నారు. ఈ టెస్టులో ప్రతి తరగతిలో మెరిట్ సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఈనెల 17న కే రిడ్జి క్యాంపస్‌లో భారత మాజీ ఉప రా ష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ద్వారా బహుమతులను అందిస్తారన్నారు. దొనకొండ, కురిచేడు మండలాలకు చెందిన విద్యార్థులకు దొనకొండలో పరీక్ష నిర్వహిస్తారన్నారు. పూర్తి వివరాలకు 9642510330, 9703884065 నెం బర్లను సంప్రదించాలని గౌతమి డిగ్రీ కాలేజీ అడ్మిన్‌పి ఎఫ్రాయిమ్ (నాని) తెలిపారు.

వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలి

- భిక్షాటన చేస్తూ మున్సిపల్ కార్మికులు.. కళ్లకు గంతలు కట్టుకుని అంగన్‌వాడీల నిరసన

కనిగిరి, జనవరి 8 : వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని కోరుతూ అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు వేర్వేరుగా సోమవారం వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు కనిగిరిలో వీధుల వెంట తిరుగుతూ భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకుడు గుజ్జుల బాలిరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఎన్నికలకు ముందు జగన్ చేసిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఆప్కాస్ నుంచి మినహాయించడంతో పాటు రిటైర్మెంట్‌తో బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పదవ పీఆర్‌సీ ప్రకారం రూ.20వేల వేతనం అమలు చేయాలన్నారు. విధి నిర్వహణలో మృతి చెందిన కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్‌లు కళ్లకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పీసీ కేశవరావు మాట్లాడుతూ సమస్యలు కానరాని గుడ్డి వైసీపీకి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చేందుకు కల్లబొల్లి వాగ్దానాలిచ్చి హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి అంగన్‌వాడీలపై నిరంకుశ ధోరణి అవలంబించడం దుర్మార్గమన్నారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందడుగు వేయాలన్నారు. లేకుండా చలోఅమరావతి కార్యక్రమాన్ని నిర్వహించి నిరవధిక దీక్షలకు సిద్ధమవుతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికులు ఎస్‌కే ఖాదర్‌వలి, దస్తగిరి, రమణమ్మ, నాసర్‌వలి, రత్తయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకులు రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, రజిని పాల్గొన్నారు.


దర్శిలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు, పామూరులో మద్దతు తెలుపుతున్న టీడీపీ, జనసేన నేతలు

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

పామూరు : సమస్యలను పరిష్కారించాలని 28 రోజులుగా సమ్మె చేస్తున్నా వైసీపీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని, న్యాయమైన కోర్కెలను తీర్చకుండా మహిళలపై ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల ధర్నాకు టీడీపీ, జనసేన పార్టీ నాయకులు మద్దతు తెలిపి పాల్గొన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ఎస్మాతో అంగన్‌వాడీలను భయపెట్టి ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం హక్కులను కాలరాయడమేనని ధ్వజమెత్తారు. ఇలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్న వైసీపీ పాలకులు మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సయ్యద్ అమీర్ బాబు, షేక్ ఖాజారహంతుల్లా, దేవరపు మాల్యాద్రి, సీపీఐ నాయకులు, వీ సుబ్బారావు, ప్రసాద్, ఇండ్ల నరసింహారావు, సీఐటీయూ అధ్యక్షుడు మాల్యాద్రి, గౌస్‌బాషా, వై.నారాయణ, అంగన్‌వాడీ, ఐద్వా నాయకులు పాల్గొన్నారు.

ఉద్యమం అణచివేతకు వైసీపీ కుట్ర

దర్శి : న్యాయమైన డిమాండ్ల కోసం ప్రజాసామ్యబద్ధంగా అంగన్‌వాడీలు చేస్తున్న ఉద్యమాన్ని అణచివేసేందుకు వైసీపీ కుట్ర పన్నుతోందని సీఐటీయూ దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి టీ రంగారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 28వ రోజు సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ వేతనంతో విధులు నిర్వహిస్తున్న కార్యకర్తలపై నిబంధనలకు విరుద్ధంగా ఎస్మా చ ట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గమన్నారు. సమస్యలను పరిష్కరించడకుండా ఉద్యమాన్ని ఆపాలని చూడడం అన్యాయమన్నారు. ఇలాంటి వైఖరితో ఉద్యమం మరింత ఉధృతంగా మారుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్‌నాయకులు తిరుపతమ్మ, నాగజ్యోతి, అచ్చమాంబ, పద్మావతి, సుజాత, జయమణి, అనిత, శివకుమారి, మల్లేశ్వరి, వెంకటరమణ పాల్గొన్నారు.


దగ్ధమవుతున్న బ్యారన్

ప్రమాద వశాత్తు పొగాకు బ్యారన్ దగ్ధం

రూ.5లక్షల ఆస్తి నష్టం

ముండ్లమూరు, జనవరి 8 : మండలంలోని ఉమామహేశ్వర అగ్రహారం గ్రామానికి చెందిన మల్లినేని ఆదినారాయణ, కాటూరి సుబ్బారావులకు చెందిన పొగాకు బ్యార్నీ ప్రమాద వశాత్తు సోమవారం ఉదయం అగ్నికి ఆహుతైంది. పెదరావిపాడుకు చెందిన చుంచు సుబ్బారావు లీజుకు తీసుకొని అందులో 1200 పొగాకు కర్ర ఉంచాడు. ఐతే ఒక కర్ర విరిగి పొగాకు గొట్టంపై పడడంతో మంటలు చెలరేగి పూర్తిగా కాలి పోయాయి. దీంతో రూ.5 లక్షలు మేర నష్టం వాటిల్లిందని లీజు యజమాని సుబ్బారావు తెలిపారు. మంటలను అ దుపు చేయలేక పోయారు. గ్రామంలో కొందరు వచ్చి ట్యాంకర్ల ద్వారా నీరు తీసుకు వచ్చి అదుపు తెచ్చారు. అప్పటికే పూర్తిగా బ్యారన్ దగ్ధమైంది.

ఉత్సాహంగా సాగుతున్న ఎడ్ల పోటీలు

దర్శి జనవరి 8 : జనసేన పార్టీ దర్శి ని యోజకవర్గ నాయకుడు గరికపాటి వెంకట్ ఆ ధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒం గోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. దర్శి పట్టణంలో వా రం రోజులు ముందుగానే సంక్రాంతి పండుగ కళ సంతరించుకుంది. సోమవారం న్యూ క్యాటగిరీ ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 24 జతల ఎడ్లు పాల్గొన్నాయి. ఈ పోటీలు అర్ధరాత్రి వరకు సాగా యి. పెద్ద ఎత్తున పోటీల్లో ఎడ్లు పాల్గొంటుండడంతో ఎక్కువ సమయం సాగుతోంది. పెద్దసంఖ్యలో మహిళలు కూడా వచ్చి పోటీలను తిలకిస్తున్నారు. పోటీలను తిలకించేందుకు వచ్చిన ప్రజలకు భోజన వసతి కల్పిస్తున్నారు. ఎడ్ల పోటీలను సోమవారం రాత్రి అ ద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీఆర్ ఆంజనేయులు, దర్శి ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ పిచ్చయ్య, రాష్ట్ర విభిన్న ప్ర తిభావంతుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తిలకించారు. చివరగా మంగళవారం సీనియర్ క్యాటగిరీ ఎడ్ల బలప్రదర్శనతో పోటీలు ముగుస్తాయి.



పోటీలను తిలకిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి, మాజీ ఎమ్మెల్యేలు పాపారావు, ఆంజనేయులు

ఆరుపళ్ల ఎడ్ల విజేతలకు బహుమతుల అందజేత

జనసేన పార్టీ నేత గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒం గోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో భా గంగా ఆదివారం నిర్వహించిన ఆరుపళ్ల ఎడ్ల బండలాగుడు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు గరికపాటి వెంకట్‌కు చెందిన ఎడ్లు 4117.7 అడుగుల దూరం బండను లాగి ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నాయి. నాగులుప్పలపా డు మండలం, మద్దిరాలముప్పాలకు చెందిన పుచ్చకాయల శేషాద్రిచౌదరి ఎడ్లు 4090.6 అడుగుల దూరం బండను లాగి ద్వితీయ స్థానం దక్కించుకున్నాయి. గుంటూరు జిల్లా, కొండబాల వారిపాలెంకు చెందిన గూడవల్లి ల క్ష్మీ దీక్షిత చౌదరి ఎడ్లు 3727.4 అడుగుల దూ రం బండ లాగి మూడవ స్థానంలో నిలిచా యి. కర్నూల్ జిల్లా, పంచలింగాలకు చెందిన సుంకన్న బ్రదర్స్‌కు చెందిన ఎడ్లు 3632.3 అడుగుల దూరం లాగి నాల్గవస్థానం, గుం టూరు జిల్లా, డొప్పలపూడికి చెందిన పమిడి అంజయ్య రాజుపాలెంకు చెందిన వినోద్‌కుమార్‌కు చెందిన ఎడ్లు 3631.5 అడుగుల దూ రం బండను లాగి ఐదవ స్థానం. నంద్యాల జిల్లా, మల్లెలకు చెందిన షేక్ మహిమున్నా ఎడ్లు 3441.5 అడుగుల దూరం బండను లాగి ఆరవ స్థానం, బాపట్ల జిల్లా, మార్టూరుకు చెందిన జీ వెంకటకృష్ణయ్యయాదవ్ ఎడ్లు 3300 అడుగుల దూరం బండను లాగి ఏడవస్థానం. కర్నూల్ జిల్లా, వెంకటగిరికి చెందిన పీఎల్‌కే బుక్స్ శశాంకకు చెందిన ఎడ్లు 3300 అడుగుల దూరం బండను లాగి ఏడవ స్థానం. కడప జిల్లా, దాసరపల్లికి చెందిన మొలకల చిన్నవీరన్న ఎడ్లు 3250.1 అడుగుల దూరం బండను లాగి ఎనిమిదవ స్థానాన్ని దక్కించుకున్నాయి. ఈ పోటీల్లో మొత్తం 21 జతల ఎడ్లు పాల్గొన్నాయి. గెలుపొందిన ఎడ్ల యజమానులకు ప్రథమ బహుమతిగా రూ.60వేలు, ద్వితీయ రూ.50వేలు, మూడవ రూ.40వేలు, నాల్గవ రూ.30వేలు, ఐదవదిగా రూ.25వేలు, ఆరవదిగా రూ.20వేలు, ఏడవదిగా ఒకొక్కరికీ రూ.18వేలు, ఎనిమిదవ బహుమతిగా రూ.15వేల నగదు బహుమతిని వెంకట్ అందజేశారు.


ఆరుపళ్ల విభాగం ఎడ్ల పోటీల్లో గెలుపొందిన యజమానికి ప్రథమ, రైతు పుచ్చకాయల శేషాద్రిచౌదరికి ద్వితీయ బహుమతిని అందజేస్తున్న వెంకట్



ఈఆర్‌వోల గుండెల్లో లబ్..డబ్



- నేడు, రేపు విజయవాడలో సీఈసీ, ఈసీలు
- పూర్తి కసరత్తుతో మూడు జిల్లాల అధికారులు
- ఓటర్ల జాబితాల్లో అక్రమాలపై ఫిర్యాదు చేయనున్న చంద్రబాబు, పవన్
- గుంటూరు పశ్చిమలో జరిగిన అక్రమాలను చంద్రబాబుకు నివేదించిన పార్టీ శ్రేణులు

బాపట్ల, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ఎన్నికల సంఘం ముఖ్య కమిషనర్ రాజీవ్‌కుమార్‌తో పాటు ఎన్నికల కమిషనర్లు అరుణ్‌గోయల్, అనూప్‌చంద్ర పాండే మంగళవారం నుంచి రెండు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించనుండటంతో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, ఈఆర్‌వోల, బీఎల్‌వోల గుండెల్లో రైళ్లు పరుగెడుతోన్నాయి. సీఈసీ, ఈసీలు రాష్ట్ర, జిల్లా ఎన్నికల అధికారులతో సమావేశమై ఇప్పటివరకు ఎస్ఎస్ఆర్-2024కు సంబంధించి క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కార పురోగతిపై సమీక్షించనున్నారు. అలానే సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత పైనా చర్చించనున్నారు. అలానే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అధ్యక్షులతోనూ సమావేశమై ఫిర్యాదులు స్వీకరించనున్నారు. సీఈసీనే స్వయంగా హాజరౌతుండటంతో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌తో పాటు ఇతర పార్టీల ముఖ్య నేతలు కూడా హాజరై ఫిర్యాదులు అందజేయాలని నిర్ణయించారు. దీంతో ఎవరిపై సీఈసీ కన్నెర్ర చేస్తారోనని అంతా భయపడిపోతున్నారు.

గుంటూరు జిల్లా ఫాం-7లపై అధికారుల ఉదాసీనం

స్పెషల్ సమ్మరి రివిజన్ - 2024 ప్రారం భమైన తర్వాత గుంటూరు నగరంలో పెద్దసంఖ్యలో బోగస్ ఫారం-7లను వైసీపీ నేతలు వారి అనుచరుల ద్వారా పెట్టించారు. ప్రతిపక్ష టీడీపీ, జనసేనకు సానుభూతిపరులుగా ఉండే ఓటర్ల పేర్లను లిస్టుల్లో నుంచి తొలగించడమే లక్ష్యంగా గంపగుత్తగా దర ఖాస్తులు చేయించారు. నవంబరు 2 నుంచి 5వ తేదీ మధ్యన దాదాపుగా 2,500లకు పైగా ఓటు తొలగింపు దరఖాస్తులు చేయించారు. ఇవి ఎక్కువగా శేషిరెడ్డి కొండా, శేషిరెడ్డి చల్లా, వెంకాయమ్మ సిద్దే, రాము లన్నల బౌతుల, వెంకటరెడ్డి పులుసు, సంజీవరెడ్డి ఆనం పేర్లతో పెట్టించారు. దీనిపై తెలుగుదేశం పార్టీ నేతలు అభ్యంతరం పెట్టడంతో ఈసీ ఆదేశాల మేరకు రిటర్నింగ్ అధికారి సమక్షంలో విచారణ జరిగింది. విచారణలో తప్పుడు ఫారం-7లను అని తేలినప్పటికీ కఠినమైన సెక్షన్లు పెట్టకుండా బెయి లబుల్ సెక్షన్లు పెట్టి పోలీసు కేసు నమోదు చేయించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 9-8-34లో ధనలక్ష్మి సంగీత విద్యాలయం ఉండగా అక్కడ 60 ఓట్లు చేర్చారు. అలానే 9-1-19లో 85 ఓట్లు ఉంటే టీడీపీ ఫిర్యాదు మేరకు ఇప్పటివరకు 45 మాత్రమే తొలగించారు. కాగా మంత్రి విడదల రజని గుంటూరు పశ్చిమ వైసీపీ సమన్వయకర్తగా నియామకం కావడంతో ఆమె తన ఓటును చిలకలూరిపేట నుంచి బదిలీ చేసుకొనేందుకు తప్పుడు సమాచారంతో ఫారం-8 పెట్టారు. 9-2-98 డోర్ నెంబరులో ఖాళీ స్థలం ఉండగా అక్కడ తాను నివసిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిపై కూడా టీడీపీ నాయకులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్ల పేర్లను అలానే కొనసాగించారు. వాటిని తుది ఓటర్ల జాబితా ప్రచురణ నాటికి తొలగిస్తామని అధికారులు చెప్పారు. అయితే ఎన్ని తొలగించారనేది తెలియాల్సి ఉన్నది. డోర్-టూ-డోర్ పరిశీలనలో 27,297 మంది స్థానికంగానే నివాసం ఉంటున్నట్లు తేలింది. దాంతో వారి ఓట్లను తిరిగి ఓటర్ జాబితాలో చేర్చారు. అయితే రాజకీయ పార్టీలు వారి ఓట్ల తొలగింపునకు గతంలో దరఖాస్తులు పెట్టగా వాటిని బీఎల్‌వో, ఏఈఆర్‌వో, ఈఆర్‌వోలు ఆమోదించారు. ఎవరైతే తప్పుడు నిర్ణయాలు తీసుకొన్నారో వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని రాజకీయ పార్టీల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా నాయకులు ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబుని కలిసి ఇక్కడి అధికారుల నిర్లక్ష్యం, వైసీపీకి పక్షపాతంగా వ్యవహరిస్తుండటంపై ఫిర్యాదు చేశారు. ఆయా ఆధారాలను చంద్రబాబు మంగళవారం సీఈసీకి ఇవ్వనుండటంతో ఎన్నికల సంఘం ముఖ్య కమిషనర్, కమిషనర్లు వాటిపై ఏవిధమైన చర్యలు తీసుకొంటారోనన్న ఉత్కంఠ నెలకొన్నది.

సోమవారమే విజయవాడకు బాపట్ల కలెక్టర్, ఎస్పీ

జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం సాయంత్రమే విజయవాడ బయల్దేరి వెళ్లారు. సీఈవో సమీక్ష ఖరారు అయిన దగ్గర నుంచే జిల్లా అధికారులు దానికి సంబంధించిన నివేదికలను తయారు చేసే పనిలో నిమగ్న మయ్యారు. ఆదివారం ఎస్పీ కార్యాలయం మొత్తం ఇందుకు సంబంధించిన కస రత్తు లోనే నిమగ్న మయి ఉంది. ఇక సోమవారం కలెక్టర్, ఎస్పీ భేటీ కూడా ఇదే అంశం ప్రధాన ఎజెండాగా చర్చసాగింది. సవివర నివేది కలతో కలెక్టర్, ఎస్పీ సీఈవో సమీ క్షకు హాజర వనున్నారు.

పర్చూరుకు సంబంధించే టెన్షన్...

జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాలన్నీ సమస్య కాక పోయినా పర్చూరు మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా వార్తల్లో ఉండడంతో అందుకు సంబంధించి సీఈవో ఏం అడిగినా జవాబిచ్చేదానికి కావాల్సిన రిపోర్టులన్నీ కలెక్టర్ తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా శాంతి భద్రతలకు సంబంధించి ఎస్పీ రిప్రజెంటేషన్ ఇవ్వాల్సి ఉన్నం దున ఆ అంశంపై సమగ్ర నివేదికలతో సిద్ధమై వెళ్లారు.

భోజన విరామం తర్వాత...

బాపట్ల జిల్లాకు సంబంధించి సీఈవోకు ఇచ్చే రిప్రజెంటేషన్ మంగళవారం భోజన విరామం తర్వాత కొన సాగనుంది. బుధ వారం కూడా కొనసాగే సమా వేశంలో సవరణ ప్రక్రియ, ఎన్నికల సన్నద్ధతపై చర్చించనున్నారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదులతో పాటు వాటిపై తీసు కున్న చర్యలు కూడా ప్రధానంగా చర్చకు రానున్నట్లు తెలుస్తోంది.

పల్నాడులో ప్రక్షాళనపై ఇంకా సందేహాలే..

హలో.. ఓటు కోసం ధర ఖాస్తు చేసుకున్నారా? అయితే సచివాలయానికి రండి అంటూ బీఎల్‌వోల నుంచి దరఖాస్తు దారులకు ఫోన్ కాల్ వస్తుంది. ధ్రువ పత్రాలతో రావలసిందిగా వారు ధరఖాస్తు దారులను ఆదేశిస్తున్నారు. ఫారం -7 విషయంలోనూ ఇదే తంతు. దరఖాస్తుదారులు సదరు పత్రాలతో సచివాలయానికి వెళ్లకుంటే ఆ వ్యక్తికి ఓటు నమోదు కానట్లే. ఇదీ పల్నాడు జిల్లాలో ఓటర్ల దరఖాస్తుల పరిశీలన తీరు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఓటుకు సంబంధించి అందిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్న నిబంధన ఉంది. దీనిని బీఎల్‌వోలు తుంగలో తొక్కుతున్నారు. జిల్లాలో నకిలీ ఓట్లు 18,035 ఉన్నట్లు రాజకీయ పార్టీలు గుర్తించాయి. ఈ మేరకు వీటిని తొలగించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నేతలు సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. నియోజకవర్గాల వారీగా ఓటరు ఐడెంటీ కార్డు నెంబరు, డోరు నెంబరు కూడా తెలియజేస్తూ వివరాలు అందజేశారు. వీటిని ఈ సారైనా తొలగించేందుకు సదరు అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో చూడాలి. ఒకే ఓటర్లకు రెండు చోట్ల ఓట్లు నమోదయ్యాయి. వీటి విషయంలో అనేక మార్లు ఫిర్యాదులు ఇస్తున్నా అధికారులు స్పందించడంలేదన్న విమర్శలున్నాయి. ఇటువంటి ఓట్లు జిల్లాలో 3,841 ఉన్నట్లు నిర్ధారించారు. వీటిని సరిదిద్దడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. జీరో డోర్ నెంబర్‌లపై జిల్లాలో 5,019 ఓట్లు నమోదయ్యాయి. దాదాపు జిల్లా వ్యాప్తంగా మరణించిన 23,100 మందికి ఓట్లు ఉన్నాయని గుర్తించారు. జాబితాలో వీటిని నమోదు చేసి సంబంధిత అధికారులకు తొలగింపు దర ఖాస్తులు అందజేశారు. ఆయా విషయాలను టీడీపీ శ్రేణులు తమ రాష్ట్ర కార్యాలయానికి పంపారు. వీటిపై ఫిర్యాదు చేయ నున్నట్లు సమాచారం.



అంగన్వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ ఉద్యమంలో వెనకడుగు వేసేది లేదని ఉద్యోగులు తెగేసి చెబుతున్నారు. ప్రభుత్వం ఎస్మా ప్రయోగించినా ఏమాత్రం తగ్గేదిలేదని తేల్చి చెబుతున్నారు. చెప్పడమే కాదు.. తొలి రోజు చేసి చూపించారు కూడా! ఎస్మా ప్రయోగంపై అధికారులు ఎన్నిరకాలు ఒత్తిళ్లకు గురిచేసినా ఉద్యోగులు మాత్రం తొలిరోజు విధుల్లో చేరలేదు. దీంతో ఎస్మా హెచ్చరికల ప్రభావం మూడు జిల్లాల్లో ఎక్కడా పని చేయలేదని స్పష్టమవుతోంది.

తగ్గేదే లే

- ఎస్మా ప్రయోగించినా వెనక్కి తగ్గని అంగన్వాడీలు

- తొలిరోజు ప్రభావం చూపని ఎస్మా ఆదేశాలు
- ఒకటి రెండు చోట్ల మినహా అన్ని చోట్లా విధులకు దూరంగానే ఉద్యోగులు
- మిగిలిన అన్నిచోట్లా వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి తప్పని తిప్పలు
- టెంట్లు పీకేస్తామంటూ అధికారుల నుంచి హెచ్చరికలు
- రిలే, ఆమరణ నిరాహార దీక్షల దిశగా సిబ్బంది అడుగులు

బాపట్ల, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో 5,100 అంగన్వాడీ, మిని అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. కిందటి నెల 12వ తేదీ నుంచి ఉద్యోగులు ఆందోళన చేపట్టడంతో అవి మూతపడ్డాయి. తరువాత వాటి తాళాలు పగలకొట్టి వాటి నిర్వహణ బాధ్యతను వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి అప్పగించారు. కానీ అది సత్ఫలితాలను ఇవ్వలేదు. వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తంగా తయారయింది. బాలింతలు, గర్భిణులకు వండి పెట్టడం, పోషణ అందజేయడం నామమాత్రంగా మారిపోయింది. గడిచిన నెల రోజులుగా ప్రీ స్కూలు చిన్నారుల హాజరు 20 శాతం కంటే తక్కువగా నమోదవుతోంది. సోమవారం 27 శాతం నమోదయినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. దీంతో ఉద్యోగులను బలవంతంగానైనా ఆందోళన నుంచి విరమింపజేయాలని ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడానికి సిద్ధమైంది. అయినప్పటికీ ఆ ప్రభావం ఏమాత్రం పనిచేయలేదు.

- ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం

తమ సమస్యలపై ఆందోళన చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఉద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమను చర్చలకు పిలవకుండా పక్కన పెట్టి సీఐటీయూ, ఏఐటీయూసీ సంఘాలను సోమవారం చర్చలకు పిలవడం ఉద్యోగుల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది. తమకు సంఘీభావం ప్రకటించిన సంఘాలను బెదిరించి, సంఘీభావం లేకుండా చేయాలన్న కుట్రతోనే ప్రభుత్వం, అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. మంగళవారం ఉద్యోగుల నిరసన శిబిరాలను తొలగిస్తామని అధికారులు హెచ్చరికలు పంపినట్లు ఉద్యోగులు చెబుతున్నారు. అదేగనుక జరిగితే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు. ఎస్మా ప్రయోగంపై న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నారు. తమ విధులు అత్యవసర సేవల పరిధిలోకి రావని, కోర్టులోనే ఇది తేల్చుకుంటామని చెబుతున్నారు. ఎస్మా ప్రయోగాన్ని నిరసిస్తూ నిరాహార దీక్షలకు సంసిద్ధమవుతున్నారు. ప్రభుత్వం గనుక నిరసన శిబిరాలను తొలగిస్తే అక్కడే రిలే నిరాహార దీక్షలు చేపడతామని, అప్పటికీ ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే ఆమరణ నిరాహార దీక్షలు చేయక తప్పదని హెచ్చరిస్తున్నారు.



రేపల్లెలో కళ్ళకు గంతలు కట్టుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

- నిరాహార దీక్షలు చేపడతాం: దీప్తి , జిల్లా ప్రధాన కార్యదర్శి


ప్రభుత్వం ఉద్యోగులను బలవంతంగా లొంగదీసుకోవాలని చూస్తోంది. మరో వైపు ఆందోళనా శిబిరాలను పీకేయాలని చూస్తోంది. ఎస్మా ప్రయోగించి ఉద్యోగుల జీవితాలతో ఆడుకోవాలనుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ప్రభుత్వం ఇలానే బెదిరింపులకు దిగితే ఉద్యమం మరింత ఉధృతమవుతుంది. ప్రభుత్వం మా టెంట్లు బలవంతంగా పీకేయాలని చూస్తోంది. అదే జరిగితే అక్కడే నిరాహార దీక్షలకు దిగుతాం.

- ఉద్యమాన్ని నీరుగార్చే కుట్రలు తగవు: టీ రాధ, గుంటూరు నగర కార్యదర్శి

అంగన్వాడీ ఉద్యోగులకు సరైన పరిష్కారం చూపాలి. కనీసం సరైన రీతిలో చర్చలు కూడా జరపకుండా ప్రభుత్వం నిర్బంధ పద్ధతులు అవలంబిస్తోంది. నిర్బంధం వల్ల ఉద్యమం మరింత ఉధృత మవుతుంది. ఎస్మా పేరు చెప్పి బెదిరిస్తే బెదిరేది లేదు. ఉద్యోగులు ఉద్యమం నుంచి విధుల్లోకి వస్తున్నారని తప్పుడు లెక్కలు చూపడం సిగ్గుచేటు.

మూడు జిల్లాల్లో 200 కేంద్రాల్లో ఉద్యోగులు

మూడు జిల్లాల్లో 5వేలకు పైగా అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, సోమవారం 200 మంది వరకూ విధులకు హాజరయినట్లు ఉద్యోగులు చెబుతున్నారు. గుంటూరు నగరంలోనే ఎక్కువమంది విధులకు హాజరయ్యారు. కాగా గ్రామీణ ప్రాంత ఉద్యోగులు మాత్రం పట్టుదలగా ఉన్నారు. అధికారిక లెక్కల ప్రకారం గుంటూరు సీడీపీవోలో 127, మంగళగిరిలో 50, పిరంగిపురంలో 5, పొన్నూరులో 13, ప్రత్తిపాడులో 46, తెనాలిలో ఒక అంగన్వాడీ కేంద్రం తెరిచినట్లు అధికారులు చెబుతున్నారు. అధికారిక లెక్కల ప్రకారం చూసుకున్నా గుంటూరు జిల్లాలోని 1482 అంగన్వాడీ కేంద్రాల్లో 240మంది మాత్రమే విధులకు హాజరయ్యారు. అయితే ఈ గణాంకాలు తప్పని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఉద్యమాన్ని నీరుగార్చడానికి అధికారులు ఇలాంటి తప్పుడు లెక్కలు చూపుతున్నారని ఉద్యోగులు అంటున్నారు. ఆందోళన విరమించి విధుల్లో చేరుతున్నారన్న ప్రచారం కల్పించడానికే ఐసీడీఎస్ అధికారులు ఇలా తప్పుడు లెక్కలు చూపుతున్నారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.



అయినకాడికి.. అమ్ముకుంటున్నారు..!

- అన్నదాతలకు అందని వరి మద్దతు ధర
- బహిరంగ మార్కెట్‌వైపే అన్నదాతల మొగ్గు



బాపట్ల, జనవరి 8(ఆంధ్రజ్యోతి): వరి మద్దతు ధర ఆర్భాటపు ప్రకటనలకే పరిమితం తప్ప రైతులకు ఒనగూరే ప్రయోజనం గుండుసున్నాగానే కనబడుతోంది. ధాన్యం సేకరణలో ప్రభుత్వం విధిస్తున్న అలవిమాలిన నిబంధనలను భరించలేక అన్నదాతలు అయినకాడికి తమ ధాన్యాన్ని బహిరంగమార్కెట్‌లో అమ్ముకోవడానికే మొగ్గు చూపుతున్నారు. మిచౌంగ్ తుపాన్ ధాటికి చేతికొచ్చిన పంట దెబ్బతిని రైతాంగం కుదేలైంది. మద్దతు ధరకు ధాన్యం కొనుగోలులో ఉదారంగా వ్యవహరిస్తామన్న పాలకుల మాటమీద నమ్మకం లేక తమ పంటను బయటే అమ్ముకుని భారీ నష్టాలను అన్నదాతలు చవిచూస్తున్నారు. ఖరీఫ్ కొనుగోళ్లు మొదలై నెలన్నర కావొస్తున్నా ఇప్పటివరకు రైతుభరోసా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు సేకరించిన ధాన్యం కేవలం 5,767 మెట్రిక్ టన్నులే కావడం గమనార్హం. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 78,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలనే లక్ష్యాన్ని యంత్రాంగం పెట్టుకుంది. ప్రస్తుతం సేకరణ జరుగుతున్న తీరు పరిశీలిస్తే 25,000 మెట్రిక్ టన్నులకు మించకపోవచ్చనే అంచనాగా ఉంది.

దెబ్బతిన్న ధాన్యం ఒక్క టన్నూ రాలేదు...

మిచౌంగ్ తుఫాన్ విరుచుకుపడినప్పుడు నూర్పుళ్ల మీద ఉన్న ధాన్యం దాదాపు పదివేల మెట్రిక్ టన్నుల వరకు దెబ్బతిని ఉండొచ్చనే అంచనాను యంత్రాగమే వేసింది. ఇదంతా కేంద్రం ఇచ్చిన సడలింపుల్లో భాగంగా రైతుభరోసా కేంద్రాలకు చేరుతుందని లెక్కకట్టారు. కానీ ఇప్పటివరకు మొత్తం సేకరించిందే 5,767 మెట్రిక్ టన్నులయితే అందులో నిబంధనల విషయంలో ఉదారంగా వ్యవహరించి మద్దతు ధరకు అన్నదాతల దగ్గర నుంచి కొనుగోలు చేసింది శూన్యమని గణాంకాలు ధ్రువీకరిస్తున్నాయి.

వాస్తవానికి మిచౌంగ్ తుఫాన్ ధాటికి కనీసంగా 7,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వరకు అయినా దెబ్బతిని ఉంటుందనేది కచ్చితమైన లెక్కగా ఉంది. కానీ ప్రభుత్వ నిర్ణయాలతో విసిగి వేసారిన అన్నదాతలు మద్దతు ధరపై ఆశలు పెట్టుకోకుండా దళారులనే ఆశ్రయించి నిలువునా దోపిడీకి గురవుతున్నారు. దెబ్బతిన్న ధాన్యంతో పాటు మొత్తం 75,000 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటికే బహిరంగ మార్కెట్‌లోని వ్యాపారుల వద్దకు చేరిందనేది అంచనాగా ఉంది

సడలింపులన్నీ పేపర్లమీదనే...

మద్దతు ధరకు కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఇచ్చే మినహాయింపులన్నీ పేపర్లమీదే తప్ప క్షేత్రస్థాయిలో తమకు అందుతున్న దాఖలాలే లేవని వేమూరు మండల రైతు ఒకరు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుభరోసా కేంద్రాల వద్దకు వెళ్లిన తమకు ఏవేవో నిబంధనలనూ.. రేటు విషయంలోనూ కోత వేయడానికి సిద్ధపడుతున్నారని, ఇన్ని అగచాట్లు పడేకంటే బయటే అయినకాడికి అమ్ముకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

గతేడాది కన్నా తీసికట్టుగానే....

గతేడాది ఖరీఫ్ సీజన్‌లో 1.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యాన్ని అధికారులు పెట్టుకోగా సీజన్ ముగిసేసరికి అది కాస్తా 78,334 టన్నులకే పరిమితమైంది. ఇదే దిగదుడుపు అంటే ఈ ఏడాది ఖరీఫ్ సేకరణ మరింత తీసికట్టుగా ఉండనుంది. ఈఖరీఫ్‌లో సేకరణ లక్ష్యమే 78,000 మెట్రిక్ టన్నులుగా నిర్ధారించారు. ప్రస్తుతం సేకరణ 5,767 మెట్రిక్ టన్నులకు చేరుకుంది. మార్చి చివరి వారం నాటికి ఖరీఫ్ సేకరణ ముగుస్తుంది. మొత్తం 25,000 మెట్రిక్ టన్నుల దగ్గరే ధాన్యం సేకరణ ఆగిపోనుంది. మహా అయితే ఇంకో 5,000 మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశం ఉంది తప్ప అంతకుమించి పెరిగే సంకేతాలే కనబడడం లేదు.వాస్తవానికి మిచౌంగ్ వల్ల అధిక పరిమాణంలో వరి దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని దీంతో ప్రభుత్వ అందించే మద్దతు ధర కోసం రైతులంతా క్యూ కడతారని అందరూ భావించారు. కానీ గతంలో అన్నదాతలకు మద్దతు ధర విషయంలో ఎదురైన చేదు అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఆ కేంద్రాల వైపు చూడడానికే రైతాంగం జంకే పరిస్థితిని ప్రస్తుత పాలకులు తీసుకొచ్చారని రైతు సంఘాలు మండిపడుతున్నాయి.

వైసీపీ పాలనలో విధ్వంసం

» సంక్షోభంలో రాష్ట్రం » ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, జనవరి 8: అన్నపూర్ణగా పేరొందిన ఆంధ్రప్రదేశ్ జగన్ పాలనలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానంలో ఉందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ వ్యవస్థను బలిచేసి రైతులకు ఉరివేశారని ఆవేద న వ్యక్తం చేశారు. ఈమేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వై సీపీ పాలనలో విధ్వంసం, అరాచకం తప్ప ఒరిగింది ఏమీ లేదన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలుపెట్టి రాష్ట్రాన్ని కూల్చివేశారన్నారు. ప చ్చని రాష్ట్రంలో నేడు రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఏలూరి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇలాంటి పరిస్థితి నెలకొందన్నారు. కౌలు రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం రెండో స్థానంతో జ గన్ రికార్డు నెలకొల్పారన్నారు. ప్రాజెక్టుల సంగతి దేముడికి ఎరుక కనీసం కా లువల్లో పూడిక తీయలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. జగన్ పాలనలో ప్రధాన బాధ్యులుగా యువత మిగిలారన్నారు. చంద్రబాబు యువతకు ఉ ద్యోగాలు తెస్తే, జగన్ రాష్ట్రానికి గంజాయి తెచ్చారని ఎద్దేవ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం నిరుద్యోగులకు టీచర్ ఉద్యోగాలు ఇస్తే జగన్ ప్రభుత్వం వ లంటీర్ల పదవులు ఇచ్చారన్నారు. నిరుపేదలకు చేయూతనందించే ప్రతి పథకాన్ని జగన్ ప్రభుత్వం కనుమరుగు చేసిందన్నారు. అందులో ప్రధానంగా అన్న క్యాంటీన్‌లు కావటం ఇందుకు నిదర్శనమని ఏలూరి పేర్కొన్నారు.

ఇంటింటికీ అయోధ్య రాముని అక్షతలు

పర్చూరు, జనవరి 8: అయోధ్య నుంచి పర్చూరుకు చేరుకున్న శ్రీరాముని అక్షింతలను సోమవారం ఇంటింటికి పంపిణీ చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు బృందావనం లక్ష్మీనాథ్ సారథ్యంలో భక్తులకు పంపిణీ చేశారు. దీంతోపాటు అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముని కరపత్రాలు, కుంకుమ, జెండాను పంపిణీ చేశారు. ఈనెల 22న జరిగే శ్రీరాముని కల్యాణం సందర్భంగా అక్షింతలను పంపిణీ చేసినట్లు అర్చకులు తెలిపారు. కల్యాణ సమయంలో అయోధ్య నుంచి తెచ్చి పంచిపెట్టిన అక్షింతలను స్వామివారి చిత్రపటాలకు వేసి పూజలు చేస్తే సమస్య దోషాలు వీడి సుఖశాంతులు ప్రాప్తిస్తాయని అర్చకులు తెలిపారు.

విద్యార్థుల్లో నైపుణ్యతను పెంపొందించాలి

పర్చూరు, జనవరి 8: విద్యార్థుల్లో నైపుణ్యతను పెంపొందించే విధంగా విద్యాబోధన సాగాలని జిల్లా పరిషత్ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు రత్నబాబు అన్నారు. సోమవారం స్థానిక ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించేవిధంగా స్పెల్ బీ ప్రోగ్రాం నిర్వహించారు. నాలుగు కేటగిరీలుగా నిర్వహించిన పోటీపరీక్షలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లక్ష్మయ్య, ఎకడమిక్ డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ షాఫియా బేగమ్, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బలరాం

చీరాల, జనవరి 8: రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యే కరణం బలరాం అన్నారు. స్థానిక ఏరియా వైద్యశాలలో సోమవారం ఆసుపత్రి అడ్వయిజరీ కమిటీ సమావేశం జరిగింది. ఆసుపత్రిలో ఉన్న వనరులు, పోస్టుల ఖాళీలు, ఓపీ, ఇన్‌పేషెంట్లకు అందుతున్న సేవలు, రోగులకు అందిస్తున్న మెనూ, పారిశుధ్య చర్యలు తదితర అంశాలను సమీక్షించారు. డయాలసిస్ యూనిట్, సీటీ స్కాన్, ఎక్స్‌రే, బ్లడ్ బ్యాంక్ తదితరాలకు సంబంధించి చర్చించారు. అదనపు వనరులకు సంబంధించి మరోమారు సమావేశం అవ్వాలని తీర్మానించారు. సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణి, అడ్వయిజరీ కమిటీ సభ్యులు ఆర్ఎంవో హరిబాబు, డాక్టర్ గుంటుపల్లి(హైమా) సుబ్బారావు, డాక్టర్ పోలవరపు వెంకటేశ్వరప్రసాద్, కళ్ళగుంట అంజమ్మ, చుక్కా నాగలక్ష్మి, నర్సింగ్ సూపరింటెండెంట్ జ్యోతి, ఏవో లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సేవలు అందించాలి

చీరాల, జనవరి 8: చట్టపరిరక్షణ, అపరాధ పరిశోధన తదితర అంశాలలో పారదర్శకంగా సేవలు అందించాలని ఎస్పీ వకుల్ జిందాల్‌ను టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య కోరారు. సోమవారం ఎస్పీ వకుల్ జిందాల్‌ను ఆయన కలిశారు. దుశ్శాలువాతో ఎస్పీని సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గజవల్లి శ్రీనివాసరావు, గంజి పురుషోత్తమ్, బొగ్గుల పార్థసారధి, బోయిన శివరామకృష్ణ, కాగిత అంతోని, కోటి మోహన్, పులిపాటి శేఖర్, షేక్ దరీషా పాల్గొన్నారు.

ఒంగోలులో కరోనా కేసు

ఒంగోలు (కలెక్టరేట్), జనవరి 8 : జిల్లా కేంద్రమైన ఒంగోలులో సోమవారం ఒక కరోనా పాజిటివ్ కేసు నమోదైంది. నగరంలో వెల్డింగ్ పనిచేసే వ్యక్తిని కోల్‌కతాకు చెందిన వ్యక్తి కలిశారు. ఆతర్వాత జ్వరం, ఒళ్లు నొప్పులు రావడంతో ప్రైవేటు వైద్యశాలలో చూయించుకున్నారు. అయినా తగ్గకపోవడంతో జీజీహెచ్‌లో పరీక్ష చేయించుకోగా పాజిటివ్ అని తేలింది. దీంతో ఆయన వైద్యశాలలో చేరి చికిత్స పొందుతున్నాడు.

జిల్లాకు ఐదువేల రేషన్ కార్డులు మంజూరు

ఒంగోలు (కలెక్టరేట్), జనవరి 8 : జిల్లాకు కొత్తగా ఐదువేల తెల్లరేషన్ కార్డులు మంజూరయ్యాయి. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం ఆరు నెలలకు ఒకసారి రేషన్ కార్డులను ఇస్తోంది. కొత్తగా కార్డులు మంజూరైన వారికి వలంటీర్ల ద్వారా వాటిని అందించనున్నారు. దరఖాస్తు చేసుకున్న వారు వీఆర్వోలను సంప్రదించి కార్డు తీసుకోవాలని డీఎస్‌వో ఉదయభాస్కర్ కోరారు. వీరంతా ఎండీయూ వాహనాల వద్ద ఈనెల నుంచే రేషన్ కూడా పొందవచ్చని ఆయన తెలిపారు.

అవనిపై హరివిల్లు

» ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలకు భారీ స్పందన
» కనిగిరిలో నిర్వహణ
» పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు

అందమైన రంగవల్లులతో అవనిపై హరివిల్లు సౌందర్యం ఆవిష్కృతమైంది. సంక్రాంతి విశిష్టతను, పల్లె జీవనాన్ని తెలియజేస్తూ నారీమణులు వేసిన ముగ్గులు అందరినీ కట్టిపడేశాయి. "ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు... పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు... రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన" సారథ్యంలో కనిగిరిలో అమరావతి మెడికల్ సైన్సెస్ గుంటూరు ఎండీ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సౌజన్యంతో సోమవారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. 200 మంది తరుణీమణులు తరలివచ్చి వారిలోని సృజనాత్మకతను వెలికితీసి మనోహరంగా ముగ్గులు వేశారు.



కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో ముగ్గుల పోటీల్లో ముగ్గులు వేస్తున్న మహిళలు

కనిగిరి, జనవరి 8 : కనిగిరిలోని అమరావతి గ్రౌండ్ ముత్యాల ముగ్గులతో మెరిసిపోయింది. తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా నారీమణులు వేసిన రంగవల్లులు అందరినీ కట్టిపడేశాయి. ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 8 గంటల నుంచే తరలివచ్చారు. పోటీలు ప్రారంభమయ్యే సమయానికి ప్రాంగణం నిండిపోయింది. వెలిగండ్ల మండలం మొగళ్లూరు గ్రామానికి చిరివెళ్ల కవితకు ప్రథమ, కనిగిరి పట్టణానికి చెందిన ఎం.తిరుమలకు ద్వితీయ, కనిగిరి మండలం పేరంగుడిపల్లి గ్రామానికి చెందిన పి.హైమావతి తృతీయ బహుమతి లభించాయి. వీరికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి విజేతకు 32 అంగుళాల ఎల్ఈడీ స్మార్ట్ టీవీని, ద్వితీయ బహుమతిగా ట్రావెలింగ్ లగ్జరీ సూట్‌కేస్, తృతీయ బహుమతిగా రాకింగ్ రిలాక్స్ చైర్‌ను అందజేశారు. కన్సొలేషన్ బహుమతుల కింద ఒంగోలుకు చెందిన కె.సుబ్బలక్ష్మికి లగ్జరీ సూట్‌కేస్, కె.విజయలక్ష్మికు రాకింగ్ రిలాక్స్ చైర్, బద్వేలుకు చెందిన కాత్యాయనికి గొడుగును ఇచ్చారు. పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ టీ ఫ్లాస్క్‌లను అందించారు. న్యాయ నిర్ణేతలుగా ఎర్రం ప్రమీల, ఉమామహేశ్వరి వ్యవహరించారు. ఆంధ్రజ్యోతి బ్రాంచి మేనేజర్ ఐ.వీ సుబ్బారావు, ఎడిషన్ ఇన్‌చార్జి శ్రీనివాసరావు, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. స్పాన్సర్స్ లోగోలతో ముగ్గులు వేసిన మహిళలకు కన్సొలేషన్ పార్టిసిపెంట్ బహుమతులను అందజేశారు.

ఆంధ్రజ్యోతి ప్రయత్నం అభినందనీయం



ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఏటా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను నేటి తరానికి, భవిష్యత్ తరాలకు తెలిసేలా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి లభించడం ఎంతో సంతోషంగా ఉంది. పండుగల విశిష్టత భావితరాలు గుర్తుంచుకునేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న యాజమాన్యానికి నా కృతజ్ఞతలు.

\- చిరివెళ్ల కవిత,
ప్రథమ బహుమతి విజేత

సృజనాత్మకత వెలుగులోకి..



మహిళల్లో సృజనాత్మకతను వెలికితీసి ప్రోత్సహించేందుకు ఇలాంటి ముగ్గుల పోటీలు ఎంతో దోహదం చేస్తాయి. ఆధునిక యుగంలో సనాతన సంప్రదాయాలు కనుమరుగవుతున్నాయి. భావితరాలకు తె లుగువారి పండుగలు తెలియకుండా పోతున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రజ్యోతి ముత్యాల ముగ్గుల పో టీలు నిర్వహించడం అభినందనీయం.

\- పి.హైమావతి,
తృతీయ బహుమతి విజేత

పండుగకు ముందే సంక్రాంతి శోభ

సంక్రాంతి తెలుగు ప్రజలకు పెద్ద పండుగ. ఈ పండుగ శోభన ఆంధ్రజ్యోతి ఏటా ముందే తీసుకువచ్చేలా ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం హర్షించదగిన విషయం. మాతరం యువతకు ఇలాంటి కా ర్యక్రమాలు ఎంతో మధురానుభూతిని కలిగిస్తాయి. ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలి.

\- ఎం.తిరుమల, ద్వితీయ బహుమతి విజేత





వైసీపీకి వరుస షాక్‌లు

» గిద్దలూరు నియోజకవర్గంలో టీడీపీలోకి భారీగా చేరికలు
» సాదరంగా ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే ముత్తుముల



మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన బెస్త సంఘం నాయకులు

గిద్దలూరు టౌన్, జనవరి 8 : వైసీపీకి గిద్దలూరు నియోజకవర్గంలో వరుస షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఆపార్టీ ముఖ్య నాయకుల నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు టీడీపీలో చేరుతున్నారు. తాజాగా నియోజకవర్గంలో బెస్త, యానాది సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సైకిల్ ఎక్కారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవారం అర్ధవీడు మండలం మొహిద్దీన్‌పురం గ్రామానికి చెందిన బెస్తసంఘం సొసైటీ అధ్యక్షుడు వేల్పుల చిన్నరంగయ్య, సొసైటీ మాజీ అధ్యక్షుడు వేల్పుల చిన్నదిబ్బయ్యలు సొసైటీ సభ్యులతో కలిసి వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో సొ సైటీ సభ్యులు వేల్పుల పెద్దదిబ్బయ్య, వేల్పుల చిన్న వెంకటయ్య, వేల్పుల రామయ్య, వేల్పుల రమణ, వేల్పుల వెంకటరాములు, వేల్పుల రంగనాయకులు, వేల్పుల అంకయ్య, మొర్రిబోయిన చిన్న అంకయ్యతోపా టు భారీ సంఖ్యలో బెస్తలు ఉన్నారు. రాచర్ల మండలం జేపీ.చెరువు గ్రామానికి చెందిన ప లు యానాది కుటుంబాలు సోమవారం టీడీపీ లో చేరాయి. కరిపిరెడ్డి శివారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిలో యాటగిరి పెద్దరంగస్వా మి, యాటగిరి చిన్నరంగస్వామి, యాటగిరి బాలకృష్ణ, పాముల చెంచులక్ష్మి, పాముల నరసింహులు, విజయ్‌కుమార్, యాటగిరి లక్ష్మీరంగ య్య, పు లి వీరయ్య పులిచెర్ల వీరమ్మ, పులి ఆంజనేయులు, లక్ష్మీదేవి ఉన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్‌యాదవ్, టీడీపీ రాచర్ల మండల అధ్యక్షుడు కటికె యోగానంద్, పార్లమెంటు నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వర్‌రెడ్డి, పఠాన్ సనావుల్లాఖాన్, సొంటం కల్యాణ్‌రెడ్డి, కంభం మం డల బీసీ అధ్యక్షుడు బొందలపాటి వెంకటరమణ, బెస్త సంఘం పార్లమెంటు అధ్యక్షుడు బొందలపాటి వెంకటేశ్వర్లు, కంభం బేస్తసం ఘం మాజీ అధ్యక్షుడు కన్నెబోయిన చిన్నపుల్లయ్య, వేల్పుల భూపాలుడు పాల్గొన్నారు.

నేటి నుంచి రావినూతలలో సంక్రాంతి కప్ క్రికెట్ పోటీలు



పోటీలకు సిద్ధమై వికెట్లతో ఉన్న టర్ఫ్ పిచ్

మేదరమెట్ల , జనవరి 8: రావినూతల స్పో ర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీభమర సంక్రాంతి కప్ 2024, 30వ టీ20 అంతర్‌రాష్ట్ర క్రికెట్ పోటీలు మంగళవారం నుంచి ప్రారంభమై 16వ తేదీ వరకు జరుగుతాయని ఆర్ఎస్‌సీఏ చైర్మన్ కారుసాల నాగేశ్వరరావు(బాబు) తెలిపారు. నాకౌట్ కం లీగ్ ప ద్ధతిలో జరిగే ఈ పోటీల్లో 16 జట్లు పాల్గొంటాయన్నారు. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు రా ష్ట్రాల నుంచి జట్లు పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. మొదటి బహుమతిగా రూ.3లక్షలు, రెండో బహుమతిగా రూ.2 లక్షలు, మూడో బహుమతిగా రూ.లక్ష అందిస్తున్నట్లు చెప్పారు. మ్యాన్‌ఆఫ్ ది టోర్నమెంట్, బెస్ట్ బ్యాట్స్‌మెన్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బౌలర్, బెస్ట్ ఫీల్డర్, ప్రతి పోటీలో మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా అఖిల భారత బ్యాడ్మింటన్ కార్యదర్శి కరణం పున్నయ్య చౌదరి, ప్రముఖ సినీనటుడు యర్రా రఘుబాబు, శ్రీభమర టౌన్‌షిప్ మేనేజింగ్ డైరెక్టర్ గల్లా రామచంద్రరావు, డాక్టర్ బి.జవహర్, ప్రముఖ న్యాయవాది మోహన్‌దాస్ హాజరవుతారని నాగేశ్వరరావు తెలిపారు.

గ్రామంలో క్రికెట్ సందడి

సంక్రాంతి కప్ క్రికెట్ పోటీలు కొరిశపాడు మండలం రావినూతల గ్రామస్థులకు ఎంతో ఇష్టమైనవి. దేశ విదేశాలలో ఎక్కడ ఉన్నా సంక్రాంతి పండుగకు గ్రామానికి రావడం, క్రికెట్ పోటీలను వీక్షించడం ప్రతి సంవత్సరం జరిగుతుంది. ఇక్కడకు వచ్చే క్రీడాకారులు కూడా పండుగకు తమ గ్రామానికి వెళ్తున్నట్లే భావిస్తారు. అంతర్జాతీయ క్రీడాకారులు అయిన వేణుగోపాలరావు, వెంకటపతిరాజు, టీం ఇండియా మాజీ సెలెక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్, నోయల్ డేవిడ్, రంజీ, ఐపీఎల్ పోటీలలో పాల్గొంటున్న ఎంతో మంది క్రీడాకారులు ఇక్కడ పోటీలలో పాల్గొన్నవారే. పోటీలలో పాల్గొనే పదహారు జట్లకు గతంలో ఎంతో వ్యయప్రయాసలు కోర్చి ఎక్కడెక్కడో బస ఏర్పాటు చేసేవారు. పెవిలియన్ భవనం పూర్తి అయిన తరువాత క్రీడాకారులందరికీ స్టేడియంలోనే బస ఏర్పాటుచేశారు. గత 30 ఏళ్లగా ఇక్కడ పోటీలలో పాల్గొనే ఆటగాళ్లకు ఉచిత వసతి, భోజనం, ఆర్ఎస్‌సీఏ వాళ్లే ఏర్పాటు చేస్తున్నారు.

సంక్రాంతికి ఆర్టీసీ స్పెషల్ బస్సులు

» సాధారణ చార్జీలతోనే ప్రయాణ సౌకర్యం
» రాను,పోను ఒకేసారి రిజర్వేషన్‌పై 10 శాతం రాయితీ
» ఆర్ఎం సుధాకర్‌బాబు వెల్లడి

ఒంగోలు (కార్పొరేషన్), జనవరి 8 : సంక్రాంతి పండుగకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను నడుపుతోంది. మంగళవారం నుంచి 165 బస్సులు నడపనున్నట్లు సంస్థ రీజియన్ మేనేజర్ బి.సుధాకర్‌బాబు తెలిపారు. సోమవారం ఒంగోలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. సంక్రాంతి సందర్భంగా వివిధ ప్రధాన నగరాల నుంచి సొంత ఊర్లకు వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం స్పెషల్ బస్సులను ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ నుంచి 150, బెంగళూరు నుంచి 5, చెన్నై నుంచి 10 బస్సులు మంగళవారం నుంచి ఈనెల 13వ తేదీ వరకు నడుస్తాయని చెప్పారు. ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అవసరమైతే మరికొన్ని బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ఎలాంటి అదనపు చార్జీల భారం లేకుండా సాధారణ చార్జీలతోనే వీటిలో ప్రయాణించవచ్చన్నారు. టికెట్ బుకింగ్, కార్గో సేవలు, బస్సులలోనే డిజిటల్ లావాదేవీల సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. చిల్లర సమస్య తలెత్తకుండా ఫోన్‌పే, గూగుల్ పే, క్యూ ఆర్ కోడ్, స్కాన్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఒకేసారి రాను, పోను రిజర్వేషన్ చేయించుకున్నవారికి చార్జీలో 10 శాతం రాయితీ ఉంటుందన్నారు. ప్రయాణికులకు 24 గంటల సేవల కోసం 149, 0866-2570005 నంబర్లతో కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎం కోరారు.



దగ్ధమవుతున్న బ్యారన్

ప్రమాద వశాత్తు పొగాకు బ్యారన్ దగ్ధం

రూ.5లక్షల ఆస్తి నష్టం

ముండ్లమూరు, జనవరి 8 : మండలంలోని ఉమామహేశ్వర అగ్రహారం గ్రామానికి చెందిన మల్లినేని ఆదినారాయణ, కాటూరి సుబ్బారావులకు చెందిన పొగాకు బ్యార్నీ ప్రమాద వశాత్తు సోమవారం ఉదయం అగ్నికి ఆహుతైంది. పెదరావిపాడుకు చెందిన చుంచు సుబ్బారావు లీజుకు తీసుకొని అందులో 1200 పొగాకు కర్ర ఉంచాడు. ఐతే ఒక కర్ర విరిగి పొగాకు గొట్టంపై పడడంతో మంటలు చెలరేగి పూర్తిగా కాలి పోయాయి. దీంతో రూ.5 లక్షలు మేర నష్టం వాటిల్లిందని లీజు యజమాని సుబ్బారావు తెలిపారు. మంటలను అ దుపు చేయలేక పోయారు. గ్రామంలో కొందరు వచ్చి ట్యాంకర్ల ద్వారా నీరు తీసుకు వచ్చి అదుపు తెచ్చారు. అప్పటికే పూర్తిగా బ్యారన్ దగ్ధమైంది.

రసకందాయం

» ఆ ఇద్దరిపైనే అందరి దృష్టి..!
» సీఎంను కలవాలని బాలినేనికి పిలుపు
» ఈరోజు కుదరదు రేపు చూస్తానన్న మాజీ మంత్రి
» ఐప్యాక్ ప్రతినిధితో భేటీకే పరిమితమైన మాగుంట
» మార్కాపురంపై తుది నిర్ణయం వాయిదా
» జంకెను రమ్మని మళ్లీ వెనక్కి పంపిన సీఎంవో
» సర్దుకుపోవాలిన నాగార్జునరెడ్డికి సీఎం సూచన

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

జిల్లాలో వైసీపీ రాజకీయం రసకందాయంలో పడింది. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్న దానిపై అందరూ దృష్టి సారించారు. కొంతకాలంగా అసంతృప్తితో ఉన్న ఆ ఇద్దరు నేతలు ఆ పార్టీ ముఖ్య నాయకులకు కూడా దూరంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సీఎంను కలవాలని బాలినేనికి పిలుపు రాగా ఈరోజు కుదరదు మరోరోజు వస్తానని సమాచారం పంపారు. మాగుంట మాత్రం ఐప్యాక్ ప్రతినిధులతో భేటీకి మాత్రమే పరిమితమయ్యారు. ఈనేపథ్యంలో మార్కాపురం టికెట్ ఖరారు కోసం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని సీఎం పిలిపించుకున్నా తుది నిర్ణయం తీసుకోకుండానే పంపించేశారు. దీంతో రానున్న రెండురోజుల్లో బాలినేని, మాగుంటల విషయంలో సీఎం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది చర్చనీయాంశమైంది.

విజయవాడ చేరుకొని పార్టీ నాయకులను కలవని బాలినేని

బాలినేనికి రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సోమవారం ఉదయం ఫోన్‌చేసి మధ్యాహ్నం 2 గంటలకల్లా తాడేపల్లి వచ్చి సీఎంను కలవాలని సమాచారం ఇచ్చారు. తొలుత చూద్దాం అని చెప్పిన బాలినేని తదనంతరం మళ్లీ విజయసాయిరెడ్డితో ఫోన్‌లోనే అనేక అంశాలపై మాట్లాడి స్పష్టత తీసుకునే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. అన్నింటికీ విజయసాయి 'అంతా ఐప్యాక్ చూస్తుంది. చాలా విషయాల్లో సీఎం మావద్ద బయటపడటం లేదు. మీరు వస్తే మాట్లాడదామని ఆయన అన్నారు' అని అన్నట్లు బాలినేని అనుచరులు చెబుతున్నారు. సరే హైదరాబాద్‌లో ఉన్నాను, మీరు చెప్పిన సమయానికి కొద్దిగా అటోఇటో అక్కడకు వస్తానని చెప్పిన బాలినేని తదనంతరం నిర్ణయం మార్చుకొన్నారు. కారణం ఏమైనా తాను ఈ రోజు కలవలేనని రేపు చూద్దామని విజయసాయిరెడ్డికి చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే బాలినేని సోమవారం సాయంత్రం 3 గంటల తర్వాత విజయవాడ చేరినా పార్టీ నాయకులు ఎవరినీ కలవకుండా లాడ్జిలో ఉన్నట్లు తెలిసింది. మాగుంటకు లోక్‌సభ టికెట్ ఇవ్వడంతోపాటు కనిగిరి, మరికొన్ని అసెంబ్లీ స్థానాల్లో చేర్పులు, మార్పులు అనివార్యమని.. అప్పుడే తాను సీఎంను కలిసినా ఉపయోగం ఉంటుందని బాలినేని అంటున్నట్లు తెలిసింది. అయితే విజయసాయితో సహా పలువురు నాయకులు ఒంగోలులో నివాస స్థలాల కోసం భూమి కొనుగోలుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నారని మీరు ఒకసారి సీఎంను కలిసి వెళ్లాలని సూచించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బాలినేని మంగళవారమైనా సీఎంను కలుస్తారా? లేదా? వేచి చూడాల్సి ఉంది.

ఐప్యాక్ నుంచి మాగుంటకు పిలుపు

మరోవైపు మాగుంటకు ఐప్యాక్ ఇన్‌చార్జి రిషిసింగ్ పదేపదే ఫోన్ చేసి కలవాలని కోరినట్లు సమాచారం. దీంతో సోమవారం రాత్రి 9 గంటల సమయంలో మాగుంట ఆయనతో భేటీ అయ్యారు. ఒంగోలు లోక్‌సభ టికెట్‌ను మాగుంటకు కాకుండా మరొకరికి ఇవ్వాలని సీఎం జగన్ తలచిన విషయం తెలిసిందే. ఆయన మాజీ మంత్రి శిద్దాతో మాట్లాడేటప్పుడు ఒంగోలు పార్లమెంట్‌కు రెడ్డి సామాజికవర్గం నుంచి వేరేవారిని రంగంలోకి దింపబోతున్న విషయమూ చెప్పారు. దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి.. తనకు దర్శి టికెట్ ఇవ్వనప్పుడు ఎంపీ స్థానం నుంచి అవకాశం కల్పించాలని కోరగా సానుకూలంగా స్పందించ లేదు. ఆతర్వాత పార్టీ నాయకులతో రెడ్డి సామాజికవర్గానికే ఎంపీ టికెట్ కేటాయిద్దామన్న సంకేతాన్ని సీఎం ఇచ్చారని తెలిసింది. ఆ సమయంలోనూ మాగుంట పేరును ప్రస్తావించలేదని సమాచారం. ఈనేపథ్యంలో ఐప్యాక్ ప్రతినిధులు మాగుంటను పిలిచి మాట్లాడటం చర్చనీయాంశమైంది.

మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి ఈ పర్యాయం అవకాశం ఇవ్వలేకపోతున్నానని సర్దుకుపోవాలని సీఎం సూచించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే నాగార్జునరెడ్డితోపాటు, అటు ఆ టికెట్ రేసులో ఉ న్న మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డికి కూడా సో మవారం సీఎంవోకు రావాలని సమాచారమిచ్చారు. మధ్యాహ్నానికి ఇద్దరూ అ క్కడకు చేరుకున్నారు. కొంతసేపటి తర్వాత సీఎంవో అధికారులు జంకె వెంకటరెడ్డిని పిలిచి మీకు మరో రోజు సీఎంను కలిసే అవకాశం ఇస్తామని, ఈ రోజు కష్టమని చెప్పడంతో ఆయన వెనుదిరిగి వెళ్లిపోయారు. సాయంత్రం ఎ మ్మెల్యే నాగార్జునరెడ్డితో మాత్రం సీఎం మాట్లాడినట్లు తెలుస్తోంది. అవసరాల దృష్ట్యా పార్టీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఆయనకు సూచించినట్లు సమాచారం. అయితే బాలినేని రాకపోవడం, విజయసాయిరెడ్డి కూడా వేరేపనుల్లో ఉండటంతో మార్కాపురం టికెట్ విషయమై తుది నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించకుండా వాయిదా వేసినట్లు తెలుస్తోంది.

ఒంగోలు చేరుకున్న మాగుంటను సోమవారం సాయంత్రం ఆయన అనుచరులు, వివిధప్రాంతాలకు చెందిన నాయకులు పలువురు కలిశారు. ఎక్కువమంది రాజకీయ అంశాలను ప్రస్తావిస్తూ మీరు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మాకు సమ్మతమే అని చెప్పినట్లు తెలిసింది. కొందరైతే గౌరవం లేనిచోట ఉండటం ఎందుకంటూ వైసీపీకి గుడ్‌బై చెప్పాలని సూటిగా చెప్పినట్లు సమాచారం. శనివారం నుంచి అటు హైదరాబాద్‌లోను, సోమవారం విజయవాడలోనూ బాలినేనిని ఆయన అనుచరులు ఎక్కువమంది కలిశారు. మీరు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మీతోనే ఉంటామని ప్రకటించారు.

కార్మికులపై ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలి


అద్దంకిలో పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

అద్దంకిటౌన్, జనవరి 8: కార్మికులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హమీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్నా, ప్రభుత్వం ఏమీ తెలియనట్లు మొండివైఖరి అవలంబించడం తగదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మె సోమవారానికి 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రధాన రోడ్డుపైకి పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పెనుబాక ఆదాము, గాలి బీష్మా, అంజమ్మ, ఆలివేలు, తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రవికుమార్


సంఘ సేవకుడు జ్యోతయ్యను పరామర్శిస్తున్న రవికుమార్

అద్దంకి, జనవరి 8: పలు కుటుంబాలను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సోమవారం పరామర్శించారు. సంఘసేవకుడు పంతంగి జ్యోతయ్య ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకోగా పరామర్శించారు. 3వ వార్డులో నాగిడి కొండయ్య భార్య ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. 11వ వార్డులో విశ్రాంత ఏఎస్సై గోచిపాతల ఐజాక్ ప్రభాకర్ ఇటీవల మృతిచెందగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 9వ వార్డులో కొత్తపల్లి శ్రీనివాసరావు తండ్రి ఇటీవల మృతిచెందగా కుటుంబసభ్యులను పరామర్శించారు. 19వ వార్డులో టీడీపీ నేత మస్తాన్‌వలి సోదరుడు బొమ్మాసా ఇటీవల మృతిచెందగా కుటుంబసభ్యులను పరామర్శించారు. కొండముది బ్రహ్మాచారి ఇటీవల మృతి చెందగా త్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మత్స్యకారులకు అండగా ఉంటా!


మాట్లాడుతున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండయ్య

చీరాల, జనవరి 8: మత్స్యకారులకు అన్నివిధాల అండగా ఉంటామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య చెప్పారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం వేటపాలెం మడలం రామాపురం, కఠారివారిపాలెంలకు చెందిన పలువురు మత్స్యకార మహిళలు కొండయ్యను కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో రానున్న టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అందుకోసం చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన రోటరీ సభ్యులు

మార్టూరు, జనవరి 8: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని వలపర్ల జడ్పీ హైస్కూల్లో సోమవారం మొక్కలు నాటారు. క్లబ్ అధ్యక్షుడు తాళ్లూరి సాంబశివరావు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి, ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్కూల్లో వంద మొక్కలను నాటటంతో పాటు, వాటిని సక్రమంగా పెంచాలని సాంబశివరావు కోరారు. కార్యక్రమంలో ఇంటూరి ఆంజనేయులు, షేక్ ఖాజా హుస్సేన్, కొర్రపాటి కాజారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని బైకిస్టుకు గాయాలు

మార్టూరు, జనవరి 8: మార్టూరు నుంచి డేగరమూడి వెళ్లే సర్వీసు రోడ్డులో రామ్‌నగర్ సమీపంలో ముందు వెళుతున్న ద్విచక్రవాహనదారుడు దేవరకొండ అనిల్‌ను వెనుకవస్తున్న ఆర్‌టీసీ బస్సు ఢీ కొనడంతో గాయాలయ్యాయి. అందిన సమాచారం మేరకు.. సోమవారం ఉదయం చిలకలూరిపేటకు చెందిన అనిల్ వ్యక్తిగత పనినిమిత్తం ద్విచక్రవాహనంపై మార్టూరుకు వస్తున్నాడు. ఈక్రమంలో చిలకలూరిపేట వైపు నుండి కనిగిరి డిపోకు చెందిన ఆర్‌టీసీ బస్సు విజయవాడ నుండి వస్తూ ద్విచక్రవాహనాన్ని ఢీ కొనడంతో గాయపడ్డాడు. క్షతగాత్రుడిని 108 వాహనంలో ప్రభుత్వ ఆస్పత్రి కి తరలించారు.

తైక్వాండో పోటీలలో సత్తా చాటిన విద్యార్థులు

చినగంజాం, జనవరి 8: మండలంలోని చినగంజాం సత్యం హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో రజిత పతకాలు సాధించారు. మార్యాపురంలో రాక్వెల్ల్ పబ్లిక్ స్కూల్ ఆదివారం జరిగిన 37వ జూనియర్స్, క్యాడెట్ జూనియర్, సీనియర్స్ బాలబాలికలు జిల్లా స్థాయి తైక్వాండో చాంపియన్ షిప్-2024 పోటీలలో పతకాలు సాధించినట్లు కోచ్ వాటుపల్లి సుబ్రమణ్యం తెలిపారు. ఈ పోటీలలో స్నిగ్ధశ్రీ, జనని, యామని, కేదారలక్ష్మి, అవిక్త్‌లు రజిత పతకాలు సాధించినట్లు చెప్పారు. సోమవారం హెచ్.ఎం రాయని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన అభినందన సభలో కరస్పాండెంట్ నున్నా హరనాథ్‌బాబు, ఉపాధ్యాయులు కల్పనాదేవి, మేరికుమారి, తుమ్మలపెంట రమేష్‌బాబు, రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్‌సలాం, కోచ్ సుబ్రమణ్యం, విద్యార్థులను అభినందించారు.

కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

చినగంజాం, జనవరి 8: మండలంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు నిర్వహించినా, పందాలలో పాల్గొన్నా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ కెసురేష్ హెచ్చరించారు. మోటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జీడిచెట్లపాలెం గ్రామ శివారులో కోడిపందాల స్థావరంపై ఎస్‌ఐ తన సిబ్బందితో సోమవారం దాడి చేశారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. రెండు కోళ్లను, రూ.1800 నగదుని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచినట్లు తెలిపారు.

పర్చూరులో 13 నుంచి క్రికెట్ పోటీలు

పర్చూరు, జనవరి 8: పర్చూరులోని బుగ్వేడ్ క్రికెట్ ఆరీనా క్రీడా ప్రాంగణంలో ఈనెల 13 నుంచి మెగా సౌత్ ఇండియా లెవెల్ క్రికెట్ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తులసి శివనాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి రూ.3 లక్షలు, రెండవ బహుమతి రూ.2 లక్షలు, మూడవ బహుమతి రూ.లక్ష చొప్పున అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

పేరాల(చీరాలటౌన్), జనవరి 8 : విద్యార్థి దశలో వినోదంతోపాటు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పేరాల ఏఆర్‌ఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాల్మన్‌రాజు పేర్కొన్నారు. సోమవారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు మానవ శరీర భాగాలు, సైన్స్ ప్రయోగాలు, పర్యావరణ స్పృహను కలిగించే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, గాంధీ, యల్లమందేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కోనంకిలో చోరీ

మార్టూరు, జనవరి 8: మండలంలోని కోనంకి గ్రామంలో పి.వాసుదేవరావు అనే ఉపాధ్యాయుడి ఇంటిలో సోమవారం మధ్యాహ్నం చోరీ జరిగింది. రూ.30 వేలు విలువ చేసే మూడు వెండి పళ్లాలు, మరి కొంత నగదు కలిపి మొత్తం రూ.లక్షా 90 వేలు చోరీకి గురయ్యాయి. ఎస్సై ఎం.శ్రీనివాసరావు కథనం మేరకు.. వాసుదేవరావు మండలంలోని తాటివారిపాలెంలో, అతని భార్య వెంకట శ్యామలాదేవి బొబ్బేపల్లిలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఉదయం పాఠశాలలకు వెళ్లి మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇంటికి వచ్చారు. అనంతరం మార్టూరులో ఎమ్మార్సీ భవనంలో జరిగిన సమావేశానికి హాజరై సాయంత్రం ఇంటికి రాగా, గేటు తాళం కప్ప నేలపై పడి ఉంది.. దాంతో హడావుడిగా ఇంట్లోకి వెళ్లిచూడగా బీరువా తలుపులు తెరచి ఉన్నాయి. అందులో ఉన్న మూడు వెండి పళ్లాలు, నగదు అపహరించారు. సమాచారం అందుకున్న సీఐ అక్కేశ్వరరావు, ఎస్‌ఐ శ్రీనివాసరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితులైన ఉపాధ్యాయ దంపతులతో మాట్లాడారు. బాధితురాలు శ్యామలాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అద్దంకి వైసీపీలో కొనసాగుతున్న వార్

- 11న వైసీపీ సాధికార బస్సు యాత్ర
- ఆ తర్వాత మరిన్ని కీలక పరిణామాలకు అవకాశం
- ఢీ అంటే ఢీ అంటున్న ఇరువర్గీయులు

అద్దంకి, జనవరి 8: అద్దంకి వైసీపీలో వార్ కొనసాగుతోంది. ఇప్పటికే వైసీపీ క్యాడర్ ఇరువర్గాలుగా విడిపోయింది. ఈనెల 11న అద్దంకిలో జరిగే వైసీపీ సాధికార బస్ యాత్ర తరువాత మరిన్ని కీలక పరిణామాలు జరిగే అవకాశం ఉన్నట్లు చర్చ సాగుతుంది. నాలుగున్నరేళ్ళుగా వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్న బాచిన కృష్ణచైతన్య ను తప్పించి గుంటూరు జిల్లాకు చెందిన పాణెం హనిమిరెడ్డిని నెల రోజుల క్రితం ఇన్‌చార్జ్‌గా నియమించారు. తొలుత ఒకింత సందిగ్ధంలో ఉన్న నేతలు, కార్యకర్తలు క్రమేమి వర్గాలుగా విడిపోయారు. దీంతో వైసీపీ నేతలు, క్యాడర్ ఒక్కసారిగా రెండు వర్గాలుగా మారారు. వైసీపీ ఇన్‌చార్జ్‌గా ఉన్న హనిమిరెడ్డి అధిష్ఠానం అండదండలతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. క్యాడర్, కార్యకర్తల బలం ఉన్న బాచిన కృష్ణచైతన్య అంతర్గత సమావేశాలు, పరామర్శలు చేస్తున్నారు.. దీంతో ఇద్దరు నాయకులు ఎవరికి వారు వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నేతలు, కార్యకర్తలు కూడా అత్యధిక శాతం ఎవరి వర్గం వారుగా విడిపోయారు. కొద్దిమంది మాత్రం రెండుచోట్ల హాజరవుతున్నారు. కృష్ణచైతన్య గత మూడు రోజులుగా రోజుకొక మండలం చొప్పున కొరిశపాడు, పంగులూరు, అద్దంకి మండలాల నేతలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. సమావేశాలకు ఆయా మండలలోని ప్రధాన నాయకులతో పాటు గ్రామస్థాయి నాయకులు కూడా పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. సోమవారం విరామం ఇవ్వగా, మంగళవారం బల్లికురవ, బుధవారం సంతమాగులూరు మండలాల నేతలతో కృష్ణచైతన్య సమావేశాలు నిర్వహించనున్నారు.

11న సాధికార బస్సు యాత్ర

వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన వైసీపీ సాధికార బస్సు యాత్ర ఈనెల 11న అద్దంకి లో జరగనుంది. ఈయాత్ర ఇన్‌చార్జ్ హనిమిరెడ్డి ఆధ్వర్యంలో జరగనుంది. కృష్ణచైతన్యతో పాటు ఆయన పక్షాన నిలిచిన నేతలు, కార్యకర్తలు గైర్హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. దూరంగా ఉన్న నేతలను దగ్గర చేసుకోవాలన్న ఉద్దేశంతో సాధికార బస్సు యాత్రకు హాజరుకాని నేతలపై వేటు పడుతుందని హెచ్చరికలు కూడా పంపుతున్నట్లు తెలుస్తుంది. చైతన్య పక్షాన పలు మండల పార్టీల అధ్యక్షులతో పాటు కీలక నేతలు ఉన్నారు. ఈనేపథ్యంలో ఈ హెచ్చరికలను చైతన్య వర్గీయులు లెక్క చేయకుండా తాడోపేడో తేల్చుకునేందుకే సిద్ధమవుతున్నట్లు సమాచారం. దీంతో సాధికారిక బస్సు యా త్ర తరువాత ఇరువర్గీయుల మధ్య మరింత అగాధం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

అంగన్‌వాడీలపై 'ఎస్మా' ప్రభుత్వ పతనానికి నాంది

- పలు సంఘాల నేతలు ధ్వజం
- 28వ రోజుకు చేరిన సమ్మె


అద్దంకిలో ఎస్మా జీవో ప్రతులను తగలబెడుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

అద్దంకిటౌన్, జనవరి 8: అంగన్‌వాడీలపై వైసీపీ ప్రభుత్వం ఎస్మా ఉపయోగించడం చేతగాని చర్య అని, ప్రభుత్వ పతనం దీనితోనే ప్రారంభం అయిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీలు తమ డిమాండ్ల సాధనకోసం చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారానికి 28వ రోజుకు చేరుకుంది. తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో ప్రభుత్వం విడుదల చేసిన ఎస్మా జీవో నెం.2 ప్రతులను త గులబెట్టి నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు జి.శారద, మనోలత, అనిత, అ నంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


బల్లికురవలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

చీరాల, జనవరి 8: తమపై ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు సోమవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తాము సమ్మె నోటీసు ఇచ్చినపుడు ప్రభుత్వానికి నిబంధనలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. కేవలం తమ సమ్మెను, తమ ఉద్యమాన్ని అణచివేసేందుకు మాత్రమే వైసీపీ ప్రభుత్వం నిరంకుశ ధోరణిని అవలంభిస్తుందన్నారు. అందుకు తగిన విధంగా సమయం వచ్చినపుడు తాము బటన్ నొక్కి మరీ సమాధానం చెప్తామని హెచ్చరించారు. వారికి సీఐటీయూ బాధ్యులు ఎం.వసంతరావు, తదితరులు సంఘీభావం తెలిపారు.

కళ్లకు గంతలు కట్టుకొని..

బల్లికురవ, జనవరి 8: గత 28 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని అంగన్‌వాడీ కార్యకర్తలు సోమవారం కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వీర్యం చేయాలని చూస్తుందని, అందుకే కార్యకర్తల సమ్మెను పట్టించుకోవటం లేదని విమర్శించారు. అంగన్‌వాడీలకు సీఐటీయూ నేతలు సీహెచ్ గంగయ్య, బత్తుల హనుమంతరావు సంఘీబావం ప్రకటించారు. కార్యక్రమంలో సంఘ నేతలు నాగమణి, జాస్లిన్, సునంద, అరుణ, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు: ఇంకొల్లు మండలం పావులూరు గ్రామంలో అంగన్‌వాడీలు తమ న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని సోమవారం నిరసన తెలిపారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాడతామని చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, ప్రాజెక్టు లీడర్లు సరళ, శ్రీలత, అనంతలక్ష్మి, రాజ్యలక్ష్మి, రమాదేవి, అంజమ్మ, లావణ్య, దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చినగంజాం, జనవరి 8: తమ న్యాయమైన డిమాండ్ల కోసం అందోళనలు చేస్తున్న అంగన్‌వాడీలపై ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.ప్రతాప్‌కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వేతనాలు పెంచడంతో పాటు దీర్ఘకాలంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 28వ రోజు కొనసాగింది. ప్రభుత్వం ఎస్మాతో భయపెట్టాలని చూసినా ఆదిరేది బెదిరేది లేదని అంగన్‌వాడీ సంఘం నాయకులు హైమావతి, రంగనాయకమ్మ, ఆదిలక్ష్మి, కె.యానాదమ్మ అన్నారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు, ఆయాలు నల్ల రిబ్బన్లు కళ్లకు గంతలుగా కట్టుకొని నిరసన తెలిపారు.

మార్టూరు: నల్లటి వస్త్రాలను మెడలో ధరించి సోమవారం మండల కాంప్లెక్స్ వద్ద మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెను కొనసాగించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బత్తుల హనుమంతరావు, అంగన్‌వాడీలు శ్యామల, విజయ, సుహాసిని, అంజలి రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. యద్దనపూడి మండలంలోనూ సమ్మెను కొనసాగించారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు


బల్లికురవ: కొణిదెన ఉన్నత పాఠశాలలో సంక్రాంతి వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

అద్దంకి, జనవరి 8: మండలంలోని పలు పాఠశాలల్లో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థుల చేత ముగ్గులు వేయించి, భోగి మంటలు వేశారు. గాలి పటాలు ఎగురవేశారు. మంగళవారం నుంచి సంక్రాంతి సెలవుల నేపథ్యంలో సోమవారం హెచ్‌ఎంలు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని ప్రకాశం ఎయిడెడ్ పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.


అద్దంకి: విప్పర్లవారిపాలెం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలలో ముగ్గులు, భోగి మంటలు వేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

అద్దంకిటౌన్: సంక్రాంతి సంబరాలలో భాగంగా ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. మండలంలోని బొమ్మనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పీఈటీ హనుమంతరావు ఆధ్వర్యంలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయులు పరిశీలించి ముగ్గులలో ప్రతిభ చూపిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. చిన్నారుల వేషధారణలు, కోలాట ప్ర దర్శన, భోగి మంటలతో చిన్నారులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నారు.

బల్లికురవలో.. బల్లికురవ, జనవరి 8: మండలంలోని పలు పాఠశాలల్లో సోమవారం ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు నిర్వహించారు. కొణిదెన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలు కాకోలు శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో హెచ్‌ఎం కేబీ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో సంక్రాతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. అలాగే, బల్లికురవ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం హనుమంతరావు పాల్గొన్నారు.

యద్దనపూడి(మార్టూరు): యద్దనపూడి మండలంలోని పలు పాఠశాలల్లో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. మండలంలోని యనమదల యూపీ స్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు భవాని ఆధ్వర్యంలో బాలికలు పొంగళ్లు పెట్టారు. స్కూల్లో రంగు రంగుల ముగ్గులు పెట్టారు. విద్యార్థులు ధింసా నృత్యాలను వృత్తాకారంగా చేసి అలరించారు. కార్యక్రమంలో సునీత, సుధారాణి, లీలారాణి, రత్నకుమారి కొర్రపాటి రాణి, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు. అలాగే, మార్టూరు మండలం వలపర్ల గ్రామంలోని సుమేధ స్కూల్లో భోగి మంటలు వేశారు. కార్యక్రమంలో చైర్మన్ ప్రమీలా దేవి, ఉపాధ్యాయురాలు సుభాషిణి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

చినగంజాం: మండలంలోని మున్నంవారిపాలెం ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. హెచ్‌ఎం ఎం.మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో సర్పంచ్ పద్మావతి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయటానికి సంక్రాంతి సంబరాలు దోహదపడతాయని అన్నారు. పాఠశాల ఆవరణలో రంగవల్లికలు, సంప్రదాయ కోలాటాలు, భోగి మంటలు, గాలిపటాలు, గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ నృత్యాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మునిరత్నం, ఉపాధ్యాయులు ఎస్.నాగమల్లేశ్వరరావు, ఎన్.చంద్రశేఖర్, పి.హిమవంతేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు సరఫరాచేసి రైతులను ఆదుకోవాలి

- ఎమ్మెల్యే కరణం బలరాం


రైతుల సమస్యను పరిష్కరించాలని ఫోన్‌లో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బలరాం

చీరాల, జనవరి 8: తోటవారిపాలెం ఎత్తిపోతల పథకం పరిధిలో సాగుచేసిన పైర్లు బెట్టకొచ్చాయని, కనీసం పది రోజుల పాటు సాగునీరు, ఉచిత విద్యుత్ అనివార్యంగా సరఫరా చేయాలని ఇరిగేషన్, విద్యుత్ అధికారులకు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి చెప్పారు. స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో సోమవారం పలు గ్రామాల రైతు ప్రతినిధులు, రైతులు ఎమ్మెల్యే బలరాంను సాగునీటిని సరఫరా చేయించి ఆదుకోవాలని కోరారు. వెంటనే బలరాం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.

పంట ఉత్పత్తులు చేతికందే సమయంలో బెట్టకు వస్తే జరిగే నష్టాన్ని అధికారులకు వివరించారు. అందుకు అధికారులు సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే బలరాంను కలిసిన వారిలో అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, జీఎం వెంకటేశ్వర్లు, సాయిల వాసు, గవిని సాంబు, రామకృష్ణ, బుజ్జి, పలుగ్రామాల రైతులు ఉన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చీరాల, జనవరి 8: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. సోమవారం స్థానిక ఎస్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ ప్రాంగణంలోని ఓఏటీలో చీరాల మండలం తోటవారిపాలెం, పట్టణంలోని జయంతిపేట పరిధిలోని 194 మందికి నివేశన స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ సరోజిని, తహసీల్దార్ ప్రభాకరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక మసీదు సెంటర్లో నిర్మాణంలో ఉన్న డ్రైనేజి, రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే బలరాం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి పరిశీలించారు. అలాగే, 31వ వార్డులో నిర్మాణంలో ఉన్న చిన్న పిల్లల పార్కు పనులను పరిశీలించారు. మండల పరిధిలోని జాండ్రపేటలో రేషన్ సరుకుల పంపిణీ చేస్తున్న ఓ ఎండీయూ వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీచేసి కార్డుదారులతో మాట్లాడారు. దేవాంగపురి పంచాయతీ పరిధిలో దేవాంగ భవన్ కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఆయా కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లీకులు అరికట్టేదెప్పుడో..!

- రోడ్డు పాలవుతున్న తాగునీరు


అద్దంకిలోని భవానీ సెంటర్‌లో మంచినీటి పైప్‌లైన్ నుంచి లీకై రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు

అద్దంకి, జనవరి 8: అద్దంకి పట్టణంలో మంచినీటి పైప్‌లైన్‌లు లీకులు అవుతుండటంతో నీరు వృథా అవుతూ రోడ్లపై పారుతుంది. పట్టణంలోని భవానీ సెంటర్‌లో నామ్‌రోడ్డు, రేణింగవరం రోడ్డు కూడలిలో పక్షం రోజులుగా మంచినీటి పైప్‌లైన్ లీకు అవుతుంది. దీంతో నీటి విడుదల జరిగిన ఉదయం, సాయంత్రం సమయాలలో నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. రోడ్డుపై చేరిన నీరు డ్రైనేజీ కాలువల పాలవుతున్నాయి. ప్రధాన కూడలి ప్రాంతంలో పైప్‌లైన్‌ల నీరు లీకవుతున్నా అధికారులకు కనిపించకపోవటం విమర్శలకు తావిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీటి పైప్‌లైన్‌ల లీకులకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, వాహనచోదకులు కోరుతున్నారు.

నేడు జిల్లా స్థాయి సదస్సు

అద్దంకిటౌన్, జనవరి 8: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు స్థానిక వైఎస్ఆర్ కాంత్రి పథం కార్యాలయంలో యువత ఉద్యోగ ఉపాధి నైపుణ్యాభివృద్ధి అవకాశాలు-సవాళ్ళుపై జిల్లా స్థాయి సదస్సు జరుగుతుందని రిసోర్స్ సెంటర్ బాపట్ల రిజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. అద్దంకి పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు.

రోటరీ ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్ పేపర్ల అందజేత

అద్దంకిటౌన్, జనవరి 8: రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో పలు ఉన్నత పాఠశాలలలోని పదో తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ చేశారు. మండలంలోని శంఖవరప్పాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోము రమణారెడ్డి సౌజన్యంతో మోడల్ టెస్ట్ పేపర్లు అందజేశారు. అలాగే, మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాలం హనుమారెడ్డి సౌజన్యంతో మోడల్ టెస్ట్ పేపర్లు అందజేసినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు చిన్ని మురళీకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ చప్పిడి వీరయ్య, సందిరెడ్డి శ్రీనివాసరావు నర్రా శ్రీలక్ష్మి, హెచ్‌ఎం శ్రీనివాసులు, నాగభూషణమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

అద్దంకిటౌన్, జనవరి 8: ప్రభుత్వ పాఠశాలకు దాతలు అందించే సహాయ సహకారాలు మరువలేనివని హెచ్‌ఎం కేవీ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన గొట్టిపాటి శ్రీనివాసరావు మధ్యాహ్నం భోజనానికి ఉపయోగపడేలా గ్రైండర్‌ను అందజేశారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు కుంచాల విజయలక్ష్మి ప్లేట్‌లు, గ్లాసులు నిల్వ ఉంచే స్టీల్ స్టాండ్‌లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోగులమూడి నగేష్, హెచ్‌ఎం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

14న మండలస్థాయి ముగ్గుల పోటీలు

అద్దంకిటౌన్, జనవరి 8: సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని వేలమూడుపాడు గ్రామంలో ఈనెల 14న రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ, వేలమూరిపాడు గ్రామ అభివృద్ధి కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయి ముగ్గుల పోటీలు జరుగుతాయని నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 13వ తేది రాత్రి 9 గంటలలోపు తమ పేర్లును అద్దంకిలోని ఆకృతి స్కిల్స్, నవయుగ స్వీట్స్, కావ్య మెస్‌లలో తమ పేర్లను స్వయంగా నమోదు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 93477 74141, 9866738093 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

కాలనీల్లో అన్నిరకాల మౌలిక వసతులు


కాలనీలో ముఖద్వారం నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న హనిమిరెడ్డి

అద్దంకి, జనవరి 8: జగనన్న కాలనీలలో అన్నిరకాల మౌలిక వసతులు కల్పిస్తున్నట్టు వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాణెం హనిమిరెడ్డి అన్నారు. అద్దంకి పట్టణంలోని వేలమూరిపాడు రోడ్డులో జగనన్న కాలనీ వద్ద ముఖద్వారం నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా కాలనీల లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ, వైసీపీ పట్టణ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, కమిషనర్ శ్రీనివాసులు, వైస్‌చైర్మన్‌లు దేసు పద్మేష్, అనంతలక్ష్మి, పలువురు కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు.. పంగులూరు, జనవరి 8: పార్టీలకతీతంగా అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు మంజూరుచేస్తున్నట్లు వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనిమిరెడ్డి అన్నారు. పంగులూరు స్థానిక మార్కెట్ యార్డ్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో నూతన లబ్ధిదారులకు హనిమిరెడ్డి పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తేళ్ళ నాగమ్మ, ఎంపీడీవో రామాంజనేయులు, పులికం కోటిరెడ్డి, ప్రసాదరెడ్డి, పలువురు నేతలు పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన కృష్ణచైతన్య

పంగులూరు, జనవరి 8: పంగులూరు మండలంలో శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య సోమవారం పర్యటించారు. మండలంలోని కోటపాడు గ్రామంలో అనారోగ్యంతో వైద్య చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు భవనం బ్రహ్మారెడ్డిని పరామర్శించారు. అనంతరం కొండమంజులూరు గ్రామంలో మృతి చెందిన సందిపాగు సంతోషమ్మ భౌతికకాయం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులైన సర్పంచ్ కొలకలూరి ప్రభాకర్, ఎంపీటీసీ సుప్రియను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో వైసీపీ మండల కన్వీనర్ ఎర్రం శ్రీనివాసరెడ్డి, ఆర్వీ సుబ్బారావు, సుభాని, బొప్పూడి వెంకన్నబాబు, జంపని రాజేష్, సుందరరామిరెడ్డి, తదితరులు ఉన్నారు.

అనుమతులు లేని లేఅవుట్‌లలో రాళ్ల తొలగింపు

అద్దంకిటౌన్, జనవరి 8: ఎటువంటి అనుమతులు తీసుకోకుండా పొలంలో లే అవుట్‌లు వేయడంతో మంగళవారం గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారులు పరిశీలించి తొలగించారు. చక్రాయపాలెం గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో ఎటువంటి అనుమలు తీసుకోకుండా అక్రమంగా లే అవుట్ వేశారు. మంగళవారం అక్రమంగా వేసిన రాళ్లను సిబ్బందితో కలిసి తొలగించినట్లు పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, వీఆర్వో జ్యోతిరావు తెలిపారు. గ్రామ పంచాయతీ అనుమతులు తీసుకోకుండా అక్రమ లే అవుట్‌లు వేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలి


వేటపాలెం(చీరాల), జనవరి 8: రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలని డీపీఎం వాణిశ్రీ చెప్పారు. మండలంలోని దేశాయిపేట పంచాయతీ ఆర్‌బీకే-4లో సోమవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఏవో కాశీవిశ్వనాథ్, ఏపీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రకృతి సేద్యం ఉత్పత్తులను సమాఖ్యల స్టాల్స్‌లో విక్రయించేవిధంగా ప్రోత్సహించే అవకాశాలను కూడా వివరించాలన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

క్విజ్ పోటీలో విజేతలకు బహుమతులు అందజేత

ఇంకొల్లు, జనవరి 8: ఇంకొల్లు నివేదిత స్కూల్‌లో ఆంగ్ల బాష సామర్థ్యంపై ప్రిన్సిపాల్ పి.సుధాకర్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ జి.సుబ్బారావు, అకడమిక్ డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక

చినగంజాం, జనవరి 8: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం మధ్యాహ్నం 2గంటలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక నిర్వహించనున్నట్లు ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చెరుకూరి పుల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన బాలబాలికలు శిక్షణ అనంతరం కర్నూలు జిల్లా పంద్యాలలో ఈనెల 20 నుంచి 23 వరకు జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.







బిట్రగుంట : గురుకులంలో భోగిమంటలు వేసి సంబరాలు జరుపుకుంటున్న విద్యార్థులు

సంక్రాంతి సంబరం

విద్యాసంస్థల్లో ముందస్తు వేడుకలు

చిన్నారి హరిదాసుల కీర్తనలు.. చిట్టి చేతులతో రూపుదిద్దుకున్న రంగవల్లులు.. వాటి మధ్య గొబ్బెమ్మలు.. బాలికలు ఆటపాటలు.. తెలుగు సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా వస్త్రధారణ.. ఇలా సంక్రాంతి పండుగ ముందే వచ్చేసిందా!? అనిపించేలా విద్యాసంస్థల్లో సోమవారం వేడుకల సంబరాలు అంబరాన్ని తాకాయి. మంగళవారం నుంచి విద్యాసంస్థలకు సెలవుల నేపథ్యంలో పెద్దపండుగ విశిష్టతను చిన్నారులకు తెలిసేలా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు వేడుకలు నిర్వహించారు. విద్యార్థులపై భోగి పండ్లు పోసి ఉపాధ్యాయులు ఆశీర్వదించగా, వివిధ అంశాల్లో క్రీడాపోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. బోగోలు మండలంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల్లో ప్రిన్సిపాల్ పద్మావతి ఆధ్వర్యంలో హరిదాసు, గంగిరెద్దుల వేషధారణ, తెలుగింటి ఆడపిల వస్త్రధారణ, పల్లెటూరి జానపద నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అట్టహాసంగా జరిగాయి.

- బిట్రగుంట



నెల్లూరులో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు, పిల్లలను ఆశీర్వదిస్తున్న ఉపాధ్యాయినులు (పైన)

జగన్‌కు మొండివైఖరి తగదు!

● కలెక్టరేట్ ఎదుట మున్సిపల్ కార్మికుల ధర్నా

నెల్లూరు (సిటీ), జనవరి 8 : దేశవ్యాప్తంగా కరోనా వారియర్స్‌గా గుర్తింపు తెచ్చుకున్న పారిశుధ్య కార్మికుల పట్ల మొండిగా వ్యవహరించడం సీఎం జగన్‌కు తగదని మున్సిపల్ కార్మికులు వేలెత్తిచూపారు. 14వ రోజు సోమవారం గాంధీబొమ్మ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించి, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు అజయ్‌కుమార్, మాదాల వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాసులు, పెంచలనరసయ్య మాట్లాడారు. కార్మిక వర్గాల పట్ల ప్రభుత్వం నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తోందని, ఈ విధానం సరికాదన్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న తమను పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న కనీస డిమాండ్‌ను వినడానికి కూడా జగన్‌కు తీరికలేదా అని మండిపడ్డారు. ఈ ఆందోళనలో నాయకులు నాగేశ్వరరావు, కన్నెరకుమార్, కొండా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కాగా, కందుకూరులో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు మద్దతు ప్రకటించగా, కావలిలో భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు.



కావలిలో భిక్షాటన చేస్తున్న కార్మికులు



బోగోలులో అంబేడ్కర్ విగ్రహం ఎదుట ప్రమాణం చేస్తున్న అధికారులు, సిబ్బంది

బాధ్యతగా నడుచుకుంటాం!

జిల్లావ్యాప్తంగా 'జన్ భగీదారి'

"భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ అందరం బాధ్యతగా నడుచుకుంటాము." అని అంటూ అధికారులు ప్రతిజ్ఞ చేశారు. సోమవారం 'జన్ భగీదారి' కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా ఉన్నత స్థాయి నుంచి దిగువ స్థాయి వరకు అందరూ అంబేడ్కర్ విగ్రహాల ఎదుట ప్రతిజ్ఞ చేశారు. బోగులులో తహసీల్దారు హేమంత్ కుమార్, ఎంపీడీవో వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులుర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠిక ప్రమాణం చేశారు. పాఠశాలల్లోనూ ఉపాధ్యాయులు బాబాసాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థులతో ప్రమాణం చేయించారు. సచివాలయాల్లో కూడా జన్ భగీధరి కార్యక్రమం జరిగింది.

- బిట్రగుంట

పర్సంటేజీ కొట్టు.. బిల్లు పట్టు !


● కాంట్రాక్టర్ల నెత్తిన మరో భారం
● కోర్టు ఆదేశిస్తున్నా కొర్రీలు వేస్తున్న ప్రభుత్వం
● దొడ్డిదారిన మామూళ్లు ఇస్తే బిల్లు విడుదల
● ఆ మార్గం కోసం ఎగబడుతున్న కాంట్రాక్టర్లు
● భారీగా బిల్లుల పెండింగ్.. ముందుకు కదలని పనులు

గత ప్రభుత్వం హయాంలో ఎవరు ముందు బిల్లు పెడితే వారికి మంజూరయ్యేది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక తొలుత కీలక నేతలు సిఫార్సుల మేరకు బిల్లులు మంజూరు చేసేవారు. ఆ తర్వాత కోర్టు ఆదేశిస్తే గానీ బిల్లులు మంజూరయ్యేవి కావు. ఇప్పుడు కోర్టులు ఆదేశాలు ఇస్తున్నా, పలు రకాల కొర్రీలతో వెనక్కు వెళుతున్న బిల్లులు, పర్సంటేజీ ఇస్తే మాత్రం వెంటనే విడుదలవుతున్నాయి. అది కూడా అందరికీ ఈ మార్గం సాధ్యం కావడం లేదు. సరైన మార్గంలో వెళ్లిన వారికే ఫలితం కనిపిస్తోందని కాంట్రాక్టర్ల వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఇప్పటికే ఏళ్ల తరబడి పెట్టిన పెట్టుబడి ప్రభుత్వం నుంచి రాక వడ్డీలతో సతమతమవుతున్న కాంట్రాక్టర్లకు ఈ కొత్తరకమైన పద్ధతి గుదిబండలా మారింది.

నెల్లూరు, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): బిల్లులు ఇప్పించేందుకు కొందరు బ్రోకర్లు తయారయ్యారని, వారు దాదాపు పదిశాతం వరకు పర్సంటేజీ డిమాండ్ చేస్తున్నట్లు అధికార వర్గాలు బహిరంగంగానే చెప్పుకుంటుండటం గమనార్హం. పర్సంటేజీలు ఇస్తున్న ఒకరిద్దరు కాంట్రాక్టర్లకు బిల్లు అప్‌లోడ్ చేసిన వెంటనే విడుదల అవుతోందని ఉదాహరణగా చూపిస్తున్నారు. దీంతో అధికారులను అడుక్కోలేక, కోర్టుల చుట్టూ తిరగలేక, వడ్డీలు కట్టలేక పలువురు ఎంతోకొంత పర్సంటేజీ ఇచ్చి బిల్లులు తెచ్చేసుకుందామన్న ఆలోచన కనిపిస్తోంది. బినామీలతో పనులు చేయించిన పలువురు ప్రజాప్రతినిధులు కూడా ఇదేబాటలో వెళుతుండడం పరిస్థితికి అద్దం పడుతోంది. జిల్లాలోని ఇంజనీరింగ్ శాఖల్లో రూ.వందల కోట్ల బిల్లులు పేరుకుపోయి ఉన్నాయి. ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ వంటి శాఖల్లో ఈ బిల్లుల పెండింగ్ మూలంగా ఎక్కడి అభివృద్ధి అక్కడే ఆగిపోయింది.



● ఇరిగేషన్ శాఖలో గత ప్రభుత్వంలో చేసిన వర్కులకు వైసీపీ ప్రభుత్వం బిల్లులను ఆపేసింది. రకరకాల విచారణలతో ఆలస్యం చేయడంతో కాంట్రాక్టర్లంతా కోర్టుకెళ్లి ఆదేశాలు తెచ్చుకున్నారు. మొదట్లో కంటెప్ట్ రాకముందే బిల్లులు చెల్లిస్తుండగా ఇప్పుడు కంటెప్ట్ వచ్చినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ప్రస్తుతం జిల్లాలో అన్ని శాఖలతో పోలిస్తే ఇరిగేషన్ శాఖలోనే కోర్టు ధిక్కరణ కేసులు అధికంగా ఉన్నాయి. కోర్టు నుంచి బిల్లులు తెచ్చుకున్న కాంట్రాక్టర్లు మిగిలిన పనులను చేయకుండా చేతులెత్తేస్తున్నారు. డీఆర్-డీఎం చానెల్ ఆధునికీకరణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కోర్టు చుట్టూ తిరిగి మూడేళ్ల తర్వాత ఇటీవల బిల్లు తెచ్చుకున్నారు. ఇక మిగిలిన కాలువ పనులు చేయలేనని అధికారులకు నోటీసు ఇచ్చారు.



ఇరిగేషన్ శాఖలో సుమారు రూ.200 కోట్ల వరకు బిల్లులు పెండింగ్ ఉన్నట్లు సమాచారం.



● బిల్లుల మంజూరుకు ఏ విధానాన్ని ప్రాతిపదికగా తీసుకుంటున్నారో అర్థం కావడం లేదు. ముందుగా పంపిన వారికి కాకుండా చివరగా బిల్లు అప్‌లోడ్ చేసిన ఒకరిద్దరు కాంట్రాక్టర్లకు మంజూరైపోతున్నాయి. పోనీ అత్యవసర పనులకైనా బిల్లులు ఇస్తున్నారా అంటే అదీ లేదు. సోమశిల అప్రాన్ నిర్మాణం చేపట్టడం అత్యవసరమని నిపుణుల కమిటీ సూచించినా రెండేళ్ల నుంచి సదరు కాంట్రాక్టర్‌కు బిల్లు ఇవ్వకపోవడంతో ఎక్కడి పనులు అక్కడ ఆగిపోయాయి. సర్వేపల్లి రిజర్వాయర్ పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌కు బిల్లులు రాకపోవడంతో రివిట్‌మెంట్ పనులు సగంలో ఆగిపోయాయి. దీని మూలంగా మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు కట్ట కోతకు గురైంది.



● ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల్లో కూడా రోడ్లు, భవనాలు నిర్మించిన కాంట్రాక్టర్లకు నాలుగేళ్ల నుంచి బిల్లులు సరిగా రావడం లేదు. ఎన్డీబీ వంటి కీలకమైన కేంద్ర వర్కులకు కూడా ఒక్క రూపాయి బిల్లు ఇవ్వలేదు. దీం తో ప్రధానమైన ఆ రోడ్ల పనులు అర్థాంతరంగా ఆగిపోయాయి. కనీసం ప్యాచ్ వర్కులకు కూడా బిల్లులు రాని దుస్థితి నెలకొంది. దీంతో పంచాయతీరాజ్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులతో రూ.160 కోట్లతో గ్రామీణ రోడ్ల అభివృద్ధికి టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు పనులకు ముందుకు రావడం లేదు. ఇటీవల రాష్ట్రంలోని కాంట్రాక్టర్లంతా విజయవాడలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా ఫలితం కనిపించలేదు. దీంతో అందరూ పర్సంటేజీల మార్గమే శరణ్యమని చెప్పుకుంటుండడం పరిస్థితికి అద్దం పడుతోంది.

న్యాయం చేసేదెవరు?

నీటి సంక్షోభం తప్పదా!?

రానున్న నాలుగు మాసాల్లో జిల్లాకు నీటి సంక్షోభం తప్పదా? అనే ప్రశ్నకు అవుననే సమాధానం నిపుణుల నుంచి వినిపిస్తోంది. ఇందుకు కారణం జిల్లాలోని ప్రధాన జలవనరుల్లో నీటినిల్వలు తగ్గడం. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ చర్యలపై ఇప్పటినుంచే దృష్టి సారించాల్సి ఉండగా ఆ దిశగా యంత్రాంగం దృష్టిసారించడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

● జలాశయాల్లో తగ్గుతున్న నిల్వలు
● భయపెడుతున్న 'సోమశిల'
● భవిష్యత్తు నీటి అవసరాలపై ఆందోళన


అనంతసాగరం, జనవరి 8 : గతేడాది నెల్లూరుతోపాటు రాయలసీమ జిల్లాల్లో లోటు వర్షపాతం కారణంగా అవసరాలకు అనుగుణంగా నీటి వనరులకు నీరు లభ్యత సమకూరలేదు. దీంతో సోమశిల, కండలేరు, కలిగిరి రిజర్వాయర్లలో ప్రస్తుతం ఆశించిన రీతిలో జలాలు లేవు. ఉన్న నీటిని కొంతమేరకు తాగునీటి అవసరాలకు మినహాయించి మొదటి పంటకు నీరు ఇస్తున్న పరిస్థితి. ఈ పంట చేతికందే సరికి రిజర్వాయర్లు ఖాళీ అయ్యేలా కనిపిస్తోంది. రానున్న వేసవికి తాగునీటి అవసరాలకు అనుగుణంగా నీరు సమకూర్చుకునే విషయంలో యంత్రాంగం చిత్తశుద్ధిగా వ్యవహరించాలి.

● రోజువారీగా 3,150 క్యూసెక్కుల సరఫరా

సోమశిల జలాశయంలో గతేడాది ఈ సమయానికి 50 టీఎంసీలకుపైగా నీటి నిల్వ ఉండగా ప్రస్తుతం 32.020 టీఎంసీలు మాత్రమే ఉంది. ఐఏబీ తీర్మానం ప్రకారం డెల్టా పరిధిలోని 2.2 లక్షల ఎకరాలకు నీరు ఇస్తున్నారు. దీంతోపాటు నాన్‌డెల్టా రైతుల విన్నపం మేరకు వారికి కూడా నీరు సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో సోమశిల నుంచి రోజువారీగా 3,150 క్యూసెక్కుల నీరు కిందకు వదులుతున్నారు. రెండు చోట్ల సాగులో ఉన్న వరి చేతికందాలంటే ఏప్రిల్ వరకు నీరు ఇవ్వాల్సి ఉంటుంది. సాగులో వెనుకబడ్డ రైతులను దృష్టిలో పెట్టుకొంటే మరో 15 రోజులు నీరు ఇవ్వక తప్పదు. ఇలాంటి పరిస్థితుల్లో 3,150 క్యూసెక్కుల వంతున 90 రోజులపాటు సోమశిల జలాలు కిందకు తరలిస్తే 2,83,500 క్యూసెక్కులు అంటే 26 టీఎంసీల నీరు ఖర్చవుతుంది. ఇక ఉన్న నీటిమట్టం 32 టీఎంసీలలో 26 టీఎంసీలు మినహాయిస్తే ప్రాజెక్టులో మిగిలేది 6 టీఎంసీలే. ఇది ఇలా ఉంటే మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో ఎండతీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. దీంతో ఉన్న జలాలు కొంత మేరకు ఆవిరయ్యే ప్రమాదం ఉంది.

● తాగునీటి ఇబ్బందే!

ఏప్రిల్ నాటికి నీటిమట్టం సోమశిల నీటిమట్టం డెడ్‌స్టోరేజ్ కన్నా తక్కువకు చేరుకొనే పరిస్థితి ఉండగా తాగునీటి అవసరాలకు నీటి ఇబ్బందులు వస్తాయేమోనన్న ఆందోళన ఇప్పటి నుంచే కలుగుతోంది. ప్రాజెక్టుకు నీటిమట్టం పూర్తిగా పడిపోతే జిల్లావ్యాప్తంగా బోర్లకు భూగర్భజలాలు తగ్గే అవకాశం ఉంటుంది. ఇలాంటి పరిస్థితులను ముందుగానే అధికారులలోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



భూమిని మార్చేశారు.. ఇల్లు కూల్చేశారు !

కలెక్టరేట్‌లో దంపతుల ఆత్మహత్యాయత్నం ● అడ్డుకున్న పోలీసులు

నెల్లూరు(హరనాథపురం), జనవరి 8 : కలెక్టరేట్‌లో ని తిక్కన భవన్ ఎదుట నెల్లూరు రూరల్ మండలం దేవరపాళెంకు చెందిన మురళి, శిరీష దంపతులు సోమవారం తలపై పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్ప డ్డారు. పోలీసులు అడ్డుకొని వారిని కాపాడారు. డీఆర్వో లవన్న బాధితుల వద్దకు వచ్చి విషయం తెలుసుకున్నారు. మురళి, శిరీష దంపతులు అక్కడికి వచ్చిన విలేకరులతో మాట్లాడుతూ దేవరపాలెంలో తమకు ఉన్న భూమిని రీసర్వేలో సీజేఎఫ్ఎస్ భూమిగా గుర్తించారన్నారు దీంతో అధికారులు ఆక్రమణ పేరుతో ఆ భూమిలో ఉన్న తమ ఇంటిని కూడా తొలగించారన్నారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులకు పలుమార్లు తెలిపి న్యాయం చేయాలని కోరినా ఫలితం లేకపోవడంతో ఆత్మహత్యాయత్నం చేశామ ని తెలిపారు. వారి వద్దకు చేరుకొన్న డీఆర్వో లవన్న వారి నుంచి విషయం తెలుసుకొని సంబంధిత తహసీల్దార్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.



మురళి, శిరీషలతో మాట్లాడుతున్న పోలీసులు

కొనసాగుతున్న అంగన్‌వాడీల దీక్ష!

'ఎస్మా' ప్రయోగంపై లాయర్స్ యూనియన్ అభ్యంతరం

నెల్లూరు (వైద్యం), జనవరి 8 : తమ డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె సోమవారానికి 28వ రోజుకు చేరింది. జిల్లాలోని ఐసీడీఎస్ కేంద్రాల వద్ద అంగన్‌వాడీలు తమ ఆందోళనను కొనసాగిస్తున్నారు. కలెక్టరేట్ వద్ద జరుగుతున్న దీక్షలో ఆల్‌ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అంకయ్య పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించి ప్రభుత్వం దమనకాండకు దిగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం తెలుసుకుని సామరస్యంగా పరిష్కరించాలే గాని ఇలాంటి చర్యలకు పూనుకోవడం సరికాదని హితవు పలికారు. సీపీఎం అనుబంధ అవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి షేక్ రఫీద్ మాట్లాడుతూ ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే నేతలతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెహనాబేగం మాట్లాడుతూ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని వెల్లడించారు. కావలిలో జరుగుతున్న దీక్షలో అంగన్వాడీలు మోకాళ్లపై నిలబడి, పొర్లుదండాలతో ఆందోళన చేశారు. టీపీగూడూరు, అనంతసాగరంలలో ఎస్మా చట్ట ప్రతులను దహనం చేశారు. కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి, సీతారామపురం, తదితర ప్రాంతాల్లోనూ అంగన్వాడీలు ఆందోళన కొనసాగిస్తున్నారు.



కావలిలో పొర్లుదండాలు

మొక్కుతాం.. మా గోడు వినండి!



స్నేహితులే చంపేశారు!

● పాతకక్షలతో కిరాతకంగా కత్తులతో నరికి.. ● నెల్లూరు నడిబొడ్డున దారుణం

నెల్లూరు (క్రైం), జనవరి 8 : ఆ ముగ్గురు మంచి స్నేహితులు. అయినా వారి మధ్య కేసు విషయమై మనస్పర్థలు ఉన్నాయి. మద్యం మత్తులో వారి మధ్య తలెత్తిన చిన్నపాటి ఘర్షణ చినికి చినికి పెద్దదైంది. అంతే వెంట తెచ్చిన కత్తులతో స్నేహితు డు అని కూడా చూడకంగా కిరాత కంగా చంపేశారు. నెల్లూరు నగర నడిబొడ్డున సో మవారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటన అంత టా కలకలం రేపింది. పోలీసుల వివరాల మేరకు.. బుచ్చిరెడ్డిపాలెంలోని ఖాజానగర్‌కు చెందిన షేక్ ఆసీఫ్ అలియాస్ ఘోరాపై (35) పలు కేసులు ఉన్నాయి. శాంతినగర్‌కు చెందిన అన్నదమ్ములు షాకీర్, అస్లాం లు. నెల్లూరులోని వైఎంసీఏ మైదానం సమీపంలో తోపుడుబండ్లలో పం డ్లు విక్రయిస్తుంటారు. ఘోరాకు షాకీర్, అస్లాంలు స్నేహితులైనా కొంతకాలంగా పాత కక్షలు ఉన్నాయి. కోర్టు లో నడుస్తున్న ఓ కేసు విషయమై వీరి మధ్య చర్చలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం బు చ్చి నుంచి వచ్చిన ఘోరా కూరగాయల మార్కెట్ ఆవరణలో షాకీర్, అ స్లాం మద్యం సేవిస్తుండగా పాత గొడవలకు సంబంధించి వారిమధ్య మాటామాటా పెరిగింది. చినికి చినికి అది పెద్దదవడంతో షాకీర్, అస్లాంలు కత్తులు, బీర్ సీసాలతో ఘో రాపై విచక్షణా రహితంగా దాడి చేశారు. అక్కడే ఉన్న మరో ఇద్దరు వారిని అడ్డుకునే ప్రయత్నం చేసినా ఆగలేదు. ఘోరాపై దాడి అనంతరం షాకీర్, అస్లాంలు పరారయ్యారు. సమాచారం అందుకున్న చిన్నబజారు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కొన ఊపిరితో ఉన్న ఘోరాను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తుండగానే ఘోరా మృతి చెందాడు. చిన్నబజారు ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ కల్యాణ రాజు, ఎస్ఐ సైదులు ఘటనా స్థలిలో సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. ఘోరా మృతి విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు మార్చురీకి చేరుకొని కన్నీరుమున్నీరయ్యారు. కువైట్ నుంచి ఘోరా భర్య మున్నీ ఈ నెల 7వ తేదీన తిరిగి వచ్చింది. తన భర్తతో సంతోషంగా గడుపుదామని వచ్చిన తనకు 24 గంటల గడవక ముందే భర్త శవమై కనిపించడంతో ఆమె బాధ వర్ణనాతీతంగా మారింది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు చిన్నబజారు పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.





మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న పోలీసులు (ఇన్‌సెట్) మృతుడు ఘోరా (ఫైల్)



కరటంపాడులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ కేతా



ఉదయగిరి రూరల్: అంబేడ్కర్ విగ్రహం వద్ద అధికారులు...



కందుకూరు : అంబేడ్కర్‌కు సబ్ కలెక్టరు, కమిషనర్, డీఎల్‌డీవో తదితరుల నివాళి

జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

కావలిటౌన్, జనవరి 8: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆదర్శప్రాయులని, జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ట్రంకురోడ్డు బ్రిడ్జి కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ముందుగా ఆయన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఈనెల 19న విజయవాడలోని 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరిస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పందిటి కామరాజు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కనమర్లపూడి నారాయణ, గంధం ప్రసన్న, కుందుర్తి కామయ్య, కేతిరెడ్డి శివకుమార్, కేశవులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు: జన్ భగీదారి కార్యక్రమంలో భాగంగా సోమవారం బీఆర్ అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి సబ్ కలెక్టరు విద్యాధరి, మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్, డీఎల్‌డీవో పద్మజ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా శ్రీనగర్‌కాలనీ, ప్రకాశం కాలనీలలోని అంబేడ్కర్ విగ్రహాలకు, మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంట వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాలతో అలంకరించి నివాళులు అర్పించారు.

వలేటివారిపాలెం: మండలంలోని బడేవారిపాలెం, నేకునాంపురం, వలేటి వారిపాలెం, తదితర గ్రామాల్లో జన్ భగీదారి కార్యక్రమంలో భాగంగా సోమవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహలకు, చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బడేవారిపాలెం, వలేటివారిపాలెం ఎంపీడీవో కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ పీ మౌనిక, జడ్పీటీసీ సభ్యురాలు ఈ భారతి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుందరమ్మ, వలేటివారిపాలెం, నేకునాంపురం గ్రామ సచివాలయల్లో సర్పంచులు సాదు శ్రీలత, కొల్లూరి లక్ష్మమ్మలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు ప్రజాప్రతినిదులచే ప్రతిజ్ఞ చేయించారు.

బిట్రగుంట: బోగోలు మండలంలోని అధికారులు,సచివాలయ సిబ్బంది జన్ భగీదారి కార్యక్రమంలో భాగంగా సోమవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠిక ప్రమాణం చేశారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉపాధ్యాయులు విద్యార్థులతో ప్రమాణం చేయించారు. తహసీల్దారు హేమ ంత్ కుమార్, ఎంపీడీవో వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు, అర్బన్, రూరల్ పరిధిలోని సచివాలయాల వద్ద, అంబేడ్కర్ విగ్రహాల వద్ద సోమవారం సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలో పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో, కరటంపాడు గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, జేసీసీ మండల కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, సర్పంచ్ పూనుగుంట రేవతి, ఎంపీడీవో పి బజాక్‌ప్రవీణ్ తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. బండారుపల్లిలోని అంబేడ్కర్ విగ్రహానికి మండల పరిషత్ కార్యాలయ ఏవో కె శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతసాగరం: జన్ భగీదారి కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక ఎస్సీ కాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు అధికారులు నివాళులు అర్పించారు. అలాగే ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు బాబా సాహెబ్ అంబేడ్కర్ సమాజానికి చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సంపూర్ణమ్మ, తహసీల్దారు సుభాషిణి, ఎంపీడీవో మదుసుదన్‌రావు, స్పోర్ట్స్ డైరెక్టర్ కాలువ నరసింహులు, జేవీవి పెంచలయ్య, గ్రంథపాలకుడు నారాయణరావు. తదితరులు పాల్గొన్నారు.

సంగం: మండల కేంద్రమైన సంగంలో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జన్ భగీదారి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా తహసీల్దారు కార్యాలయం వెలుపల ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు నాగరాజు, ఎంపీడీవో గోపీ, ఎంఈవోలు జానికీరామ్, మల్లయ్య, బీఎస్పీ, వైసీపీ నాయకులు, ఇతర అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉదయగిరి రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జన్ భగీదారి కార్యక్రమంలో భాగంగా సోమవారం అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పట్టణంలోని అంబేడ్కర్ భవన్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ జీ ఓబులరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు తాజుద్దీన్, ఎంపీడీవో ఈశ్వరమ్మ, ఈవోపీఆర్డీ మల్లికార్జున, ఎంఈవో శ్రీనివాసులు, ఈవో నరసయ్య, సర్పంచ్ గౌస్‌మొహిద్దీన్, బీసీ నాయకుడు మట్ల లక్ష్మయ్య, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరికుంటపాడు : భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేడ్కర్ అన్ని వర్గాలకు ఆదర్శనీయుడని తహసీల్దారు మల్లికార్జున, ఎంపీడీవో శ్రీదేవి అన్నారు. శుక్రవారం జన్‌భగీదారి కార్యక్రమంలో భాగంగా వరికుంటపాడు, తిమ్మారెడ్డిపల్లి, జీ.కొండారెడ్డిపల్లి గ్రామాల్లోని ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దళిత ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలీఅహమ్మద్, పీఏసీఎస్ చైర్మన్ గుంటుపల్లి. రామాం జనేయులు, వైసీపీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, ఏపీఎం వైనారూత్, ఎంపీటీసీ వసంతకుమారి, సర్పంచులు దిలీప్‌కుమార్, నారాయణమ్మ, ప్రతాప్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శివకుమార్, సమీర్, హరి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలకు అంబేడ్కర్ చిత్రపటాల పంపిణీ

భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలు, ఫ్లెక్సీలను సోమవారం ఎంపీడీవో శ్రీదేవి సచివాలయాలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ సహాయకులు సీతారామాంజనేయులు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురం: జన్‌భగీదారి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఈఓ కార్యాలయాలలో, సచివాలయ కేంద్రాలలో డా. బిఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

వింజమూరు: జన్ భగీదారి కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక బంగ్లా సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంఈవో సీహెచ్ మధుసూదన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు గణపం బాలకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాసులురెడ్డి, సచివాలయ సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అయోధ్య అక్షితల గ్రామోత్సవం



అక్షితల గ్రామోత్సవం నిర్వహిస్తున్న గ్రామస్థులు

సంగం, జనవరి 8: స్థానిక సంగమేశ్వరాలయానికి అయోధ్య నుంచి వచ్చిన అక్షతలను సోమవారం మేళ తాళాలతో ఆంజనేయస్వామి ఆలయం వరకు తీసుకువ చ్చారు. అనంతరం ప్రాంతాల వారీగా అక్షతల ప్యాకెట్లను పంపిణీ చేసేందుకు వాలంటీర్లకు అందచేశారు. ఈ కా ర్యక్రమంలో గ్రామ పెద్దలు కోటు కరుణాకర్‌రెడ్డి, గోపీ, వేమా మల్లిఖార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

ఆత్మకూరు, జనవరి 8: తిరుమల తిరుపతి దేవ స్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మంజూరైన నిధులతో ఆత్మకూరు చెరువు సమీపంలో గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సోమవారం మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, మంజూష దంపతులు భూమిపూజ నిర్వహించారు. గణపతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జి వెంకటరమణమ్మ, ఆలయ చైర్మన్ పులిమి రమేష్, రమాదేవి దంపతులు, 20 వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి, శ్రీకృష్ణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

కావలి కాలువలో నీటి ప్రవాహం పరిశీలన

సంగం, జనవరి 8: స్థానిక కావలి (బెజవాడ పాపి రెడ్డి) కాలువలో నీటి ప్రవాహాన్ని నిర్వాహణ కమిటీ బృందం సోమవారం పరిశీలించారు. కావలి కాలువ సెక్షన్ డీఈఈ రమణయ్య, ఏఈ వెంకటరమణయ్య, సంగం ఇరిగేషన్ ఏఈ బివి కృష్ణ, కావలి కాలువ హెడ్‌రెగ్యులేటర్ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి చర్చించారు. రైతుల నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఉప కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించారు.

బాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు : బొల్లినేని

ఉదయగిరి రూరల్, జనవరి 8: వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, మా జీ ముఖ్యమంత్రి చంద్ర బాబు తోనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉం టుందని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. సోమవారం ఉదయగిరిలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చెంచలబాబు యాదవ్‌తో కలిసి పలు వీధుల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజాదీవెన యాత్ర చేపట్టి ఇంటింటికి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన విలేఖరులతో అధికారం లోకి రాగానే ఉదయగిరిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ మండల కన్వీనర్ బయ్యన్న, నాయకులు రియాజ్, బొజ్జా నరసింహులు, నల్లి పోగు రాజా, నరసింహ, ఓబులరెడ్డి, సందానీ, సజిల్, ఖాన్‌సా, అలీజాన్, మాబాషా, బొజ్జా నరసింహ, శివకృష్ణ, ఖాదర్‌బాషా, సురేష్, అబ్బయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు విస్మరించిన వైసీపీ

కలువాయి, జనవరి 8 : వైసీపీ పాలనలో ప్రజా సమస్యలు పట్టించుకునే నాధుడే లేడని తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంటా శ్రీనివాసులరెడ్డి అన్నారు. సోమవారం కలువా యిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిజమాల చిన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మళ్లీ మంచి రోజులు రావాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాలో బాధ్యతగా వ్యవహరించాలి

వరికుంటపాడు, జనవరి 8: మండల స్థాయిలో ఈ నెల 10వ తేదీ నుంచి జరిగే ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల నిర్వహణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీ డీవో శ్రీదేవి అన్నారు. సోమవారం వైఎస్ఆర్ క్రాంతిపథం కార్యాలయంలో నిర్వహించిన సమా వేశంలో సర్పంచ్ దిలీప్‌కుమార్, సీనియర్ సహాయకులు సీతారామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇస్కపల్లిలో వైద్య శిబిరం

వరికుంటపాడు, జనవరి 8: మండలంలోని ఇస్కపల్లి పంచాయతీలో సోమవారం కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు పరీ క్షలు నిర్వహించి మందులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగినేని నరసమ్మ, నాగి నేని వెంకటేశ్వర్లు, గంగవరపు రామారావు, గంగవరపు వెంకటేశ్వరు పాల్గొన్నారు.

పాఠశాలలకు టాయిలెట్ క్లీనర్స్ పంపిణీ

సీతారామపురం : ప్రభుత్వ, ప్రాథమికోన్నత పాఠశాలలకు టాయిలెట్ క్లీనర్స్, క్రీడా పరిక రాలను సోమవారం ఎంఈవో కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మస్తాన్‌వలి, మండల యుటిఎఫ్ నాయకులు వెంకటేశ్వర్లు, బాలకృష్ణ రెడ్డి, పేరాల శ్రీనివాసులు, పి బాలకృష్ణ, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'లో మేటీలకే కీలకపాత్ర

ఉదయగిరి : ఉపాధి హామీ పథకంలో మేట్లదే కీలకపాత్ర అని ఎంపీడీవో ఈశ్వరమ్మ అన్నారు. సోమవారం శ్రీశక్తి భవనంలో ఉపాధి హామీ మేట్‌లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసులు, మండల వైసీపీ కన్వీనర్ ఓబులరెడ్డి, ఎంపీటీసీ పెదమస్తానీయస్వామి, ఏపీవో శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



ఆత్మకూరు : సంక్రాంతి సంబరాల్లో చిన్నారులు

అల్లూరు, జనవరి 8 : మండలంలోని నార్తుమోపూరులో ఉన్న శ్రీచైతన్య విద్యాసంస్థల్లో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషధారణలతో సంక్రాంతి ముగ్గులు, భోగిమంటలు, గొబ్బెమ్మలు ఆడే కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శివకుమార్, డైరెక్టర్ రహంతుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

బిట్రగుంట: బోగోలు మండలంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో సోమవారం ప్రిన్సిపాల్ పద్మావతి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా హరిదాసు, గంగిరెద్దుల వేషధారణ, తెలుగింటి ఆడపిల్లల వస్త్రధారణ, పల్లెటూరి జానపద నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనురాధ, ఉపాధ్యాయురాలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : మండలంలోని అయ్యవారిపల్లె ఎంపీయూపీ స్కూల్‌లో సోమవారం టీచర్లు, విద్యార్థులు ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల ముందు రకరకాల రంగులతో ముగ్గులు వేశారు. అనంతరం భోగిమంటలు వేశారు. విద్యార్థులకు ఆటలు పోటీలు విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి డేగా వెంకటేశ్వర్లు ఉప సర్పంచి కొండలరావు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణంలోని పలు పాఠశాలల్లో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించారు. లెర్నింగ్ ట్రీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులు హరి దాసుల వేషాలు, సంక్రాంతి పాటలు, డ్యాన్స్‌లతో అలరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మేకపాటి శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంగం : మండలంలోని అన్ని పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు ముగ్గల పోటీలతో పాటు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గంగిరెద్దులు, హరిదాసు వేషధారణలో విద్యార్థులు అలరించారు.

సీతారామపురం: మండల పరిధిలోని సీతారామపురం, అయ్యవారిపల్లి హైస్కూల్‌లో, సంగసానిపల్లి ఎంపీపీ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, పేరాల శ్రీనివాసులు, వెంగయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

వింజమూరు: వింజమూరులోని శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ మద్దూరి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

పోలేరమ్మ తిరునాళ్లకు ఘనంగా ఏర్పాట్లు



పోలేరమ్మ ఆలయానికి పూలాలంకరణ చేస్తున్న కమిటీ సభ్యులు

అల్లూరు, జనవరి 8 : అల్లూరుపేట ఆధ్వర్యంలో నిర్వహించే పోలేరమ్మ తిరునాళ్లకు ఘనంగా ఏర్పాట్లు జరిగాయి. మంగళవారం నిర్వహించే ఈ తిరునాళ్లకు పలురకాల పూలతో అలంకరణ చేపట్టారు. భారీస్థాయిలో విద్యుత్ దీపాలంకరణ, ఆచారానుగుణమైన నృత్యాలు, మంగళవాయిద్యాలు, తీన్మార్ బ్యాండ్లు తదితర కార్యక్రమాలతోపాటు ప్రముఖ కళాకారులచే మ్యూజికల్ నైట్ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది మరింత ఆర్భాటంగా తిరునాళ్లను నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

పోలేరమ్మ తిరునాళ్లకు తరలిరండి

అల్లూరుపేటలో వెలసి ఉన్న పోలేరమ్మ తిరునాళ్లకు భక్తులు వేలాదిగా తరలి రావాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. సోమవారం వారు ఆల యంలో విలేకరులతో మాట్లాడారు. మంగళవారం ఎంతో వైభవోపేతంగా తిరునాళ్లను నిర్వహిస్తామన్నారు. ఆలయానికి పూలాలంకరణతోపాటు విద్యుత్ దీపాలంకరణ చేశామన్నారు. మ్యూజికల్ నైట్ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో ఎం. సుకుమార్‌రెడ్డి, మేడ రామకృష్ణారెడ్డి, నీలపరెడ్డి హరీష్‌రెడ్డి, పుచ్చలపల్లి మదన్‌మోహన్‌రెడ్డి, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, నీలపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వీరయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల దీక్షకు ఇంటూరి మద్దతు



పారిశుధ్య కార్మికుల దీక్షలో పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, జనవరి 8: మున్సిపల్ కార్మికులు స్థానిక అంబేడ్కర్ విగ్రహం సెంటర్‌లో నిర్వహిస్తున్న రిలే దీక్షలో సోమవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పలు ఆశలు చూపి వారిచేత ఓట్లు వేయించుకున్న జగన్ మాత్రం గద్దెనెక్కాక కార్మికులకు మొండి చేయి చూపాడని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక పారిశుధ్య కార్మికులకు చంద్రబాబు న్యాయం చేస్తారని ఆయన భరోసాఇచ్చారు. దీక్షలకు కార్మికుల సంఘం నాయకులు కాకుమాని రవణమ్మ, పులి నాగేశ్వర రావు, మహేంద్ర, ఏఐటీయూసీ నాయకులు బీ సురేష్‌బాబు, ఆనంద్‌మోహన్, సీఐటీయూ నాయకులు ఎస్ఏ గౌస్ నాయకత్వం వహించారు.

ఆత్మకూరు : సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం కూడా కొనసాగింది. వారు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి సీఐటీయు, ఏఐటీయుసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చే శారు. టీడీపీ, సీపీఎం, సీఐటీయు నాయకులు నిరసనలో పాల్గొని మద్దతు తెలియజేశారు. సమాన పనికి సమాన వేతనం ఇస్తామని హామీ ఇచ్చిన సీఎం జగన్ హామీని గాలికొదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు, పలువురు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఎస్మా రద్దు చేయాలని అంగన్‌వాడీ నిరసన ప్రదర్శన



అనంతసాగరంలో ఎస్మా ప్రతులను దహనం చేస్తున్న అంగన్‌వాడీలు

కందుకూరు, జనవరి 8: అంగన్‌వాడీలపై ప్రయోగించిన ఎస్మా చట్టా న్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కందుకూరులో అంగన్‌వాడీలు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రిలే దీక్షల శిబిరం వద్ద నుంచి పెద్దబజారు, పాత బస్టాండ్ సెంటర్ల మీదుగా గాంధీ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీల సంఘం నాయకురాళ్లు రహంతున్నీషా, రాజేశ్వరి, సరస్వతి, ప్రభావతి, అనూరాధ, సీఐటీయూ నాయకులు ఎస్ఏ గౌస్, ఎస్. పవన్‌కుమార్, డి. రామమూర్తి తదితరులు పాల్గొన్నారు. వారికి పారిశుధ్య కార్మికులు సంఘీభావం తెలిపారు.

కావలిటౌన్ : పట్టణంలోని అంగన్‌వాడీల శిబిరంలో సోమవారం పొర్లుదండాలు పెట్టి తమ నిరసన తెలిపారు. అంగన్‌వాడీల వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నేతలు వజ్రమ్మ, రఘురావమ్మ, విజయలతలు మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు కల్పించినా ఉద్యమాన్ని ఆపలేరన్నారు.కార్యక్రమంలో సీఐటీయూ నేతలు పెంచలయ్య, కృష్ణమోహన్, తాళ్లూరు మాల్యాద్రి పాల్గొన్నారు.

ఆత్మకూరు : సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు, చేపట్టిన సమ్మె సోమవారానికి 28వ రోజుకు చేరింది. వారు విధులను బహిష్కరించి ఆత్మకూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరంలో బైఠాయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ ప్రధాన కార్యదర్శి పి రాధ, సెక్టార్ లీడర్లు కె రమణమ్మ, కామేశ్వరి, జమీల, విజయలక్ష్మీ, రూతమ్మ, విజయలక్ష్మీ, శ్రీదేవి, ఏ మస్తానమ్మ, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

అనంతసాగరం : ప్రభుత్వం చేస్తున్న బెది రింపు ధోరణికి తగ్గమని సీఐటీయూ మండల అధ్యక్షుడు అన్వర్‌బాష తెలిపారు. సమ్మెలో భాగంగా సోమవారం సీడీపీవో కార్యాలయం ఎదుట బోగి మంటలో ఎస్మా చట్టం ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో జేవీవీ నాయకులు వేము పెంచలయ్య పాల్గొన్నారు.

సీతారామపురం : స్థానిక ఎమ్మార్వో కార్యాలయ ప్రాంగణంలో అంగన్వాడీలు నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కోడె రమణయ్య, ఆదిలక్ష్మి, కుమారి, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

వరికుంటపాడు : ఎస్మా జీవోలను సోమవారం అంగన్‌వాడీలు దహనం చేసి ఆందోళనను కొనసాగించారు. యూనియన్ నాయకురాలు షేక్. రజియా ఆధ్వర్యంలో జీవో ప్రతులను దహనం చేశారు. కాగా సీఐటీయూ నాయకులు మట్టి హరినారాయణ, రమణారెడ్డి సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. అంగన్‌వాడీలపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం అత్యంత దారుణమని జనసేన మండలపార్టీ అధ్యక్షుడు పఠాన్ రసూల్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఉదయగిరి : సీడీపీవో కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు సోమవారం ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కాకు వెంక టయ్య, ప్రమీలా తదితరులు పాల్గొన్నారు.

వింజమూరు : అంగన్‌వాడీల సమ్మెకు సోమవారం ఏపీటీఎఫ్ ప్రతినిధి ఎల్‌సీ రమణారెడ్డి మద్దతు ప్రకటించారు. ఆయన వింజమూరులో అంగన్‌వాడీలను కలిసి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల బీసీ సంఘ నాయకులు ఉన్నారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



పింఛన్ అందచేస్తున్న మహీధర్‌రెడ్డి

లింగసముద్రం, జనవరి 8 : కుటుంబంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డిదేనని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి చెప్పారు.సోమవారం లింగసముద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన పింఛన్ల పంపిణీలో ఆయన మాట్లాడారు. పేద కుటుంబాల ఉన్నతికి సీఎం ఎంతో కృషి చేశారని తెలిపారు. అనంతరం ఆయన పలువురికి పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక ఎస్సీ కాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెన్నా కృష్ణయ్య సర్పంచు పులి రాఘవులు, తహసీల్దార్ టీ ప్రసాద్, ఎంపీడీవో యు శేషుబాబు, వైసీపీ నేతలు పీ తిరుపతిరెడ్డి, వీ. కృష్ణారెడ్డి, సూరం కొండారెడ్డి సర్పంచు డీ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు జగన్‌కే సాధ్యం

కలిగిరి, జనవరి 8: ఎన్నికల ముందు ప్రజల కిచ్చిన వాగ్దానాల మేరకు సంక్షేమ పథకాలు అమలు జేయడం సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమయిందని ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలిగిరిలో జరిగిన పింఛన్ల పంపిణీలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైసీపీకి ఓటువేసి జగన్‌ను గెలిపించుకోవాలని కోరారు. అనంతరం స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు.

హామీల అమలును మరచిన జగన్

లింగసముద్రం, జనవరి 8 : సీఎం జగన్మోహన్‌రెడ్డి గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలును మరచిపోయాడని కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు.సోమవారం రాత్రి లింగసముద్రంలోని 1వ వార్డులో మండల టీడీపీ అధ్యక్షుడు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటూరి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అడపా రంగయ్య, గాలంకి ప్రసాద్, అర్థాకుల బాబు, అర్థాకుల పెదసత్యం, అర్థాకుల చినసత్యం, అడపా నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు : టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలోని కేసరిగుంట కాలనీలో సోమవారం బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీచేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముచ్చు శ్రీను, అత్తంటి రత్తయ్య, చుండూరి శ్రీను, కల్లూరి వెంకటేశ్వర్లు, ఉన్నం కొండలరావు, ఉప్పుటూరి విష్ణు, దామా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు కందుకూరులో నీటి సరఫరాకు అంతరాయం

కందుకూరు, జనవరి 8: పట్టణానికి తాగునీరందించే రామతీర్థం సమ్మర్ స్టోరేజీ ట్యాంకు వద్ద కొత్త మోటార్లు, కొత్త ప్యానల్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నందున 9,10 తేదీల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఏయంసీ వాటర్‌ట్యాంకు, ఏరియా వైద్యశాల సమీపంలోని పంప్‌హౌస్‌ల నుంచి తాగునీటి సరఫరా జరిగే అన్నిప్రాంతాలకు నీటి సరఫరా నిలిచిపోతుందన్నారు. బుధవారం పట్టణంలోని అన్ని ప్రాంతాలకు తాగునీటి సరఫరా నిలిచిపోతుందని తెలిపారు.

జాబ్ క్యాలెండర్ విడుదలకు వినతి



సబ్ కలెక్టరు విద్యాధరికి వినతిపత్రం అందజేస్తున్న తెలుగు యువత నాయకులు

కందుకూరు : ఈ ఏడాదైనా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కందుకూరులో తెలుగు యువత నాయకులు సబ్ కలెక్టరు జి. విద్యాధరిని కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిఏటా జాబ్ క్యాలెండరు విడుదల చేస్తానన్న మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన జగన్మోహన్‌రెడ్డి ఈ ఐదేళ్ల కాలంలో ఒక్కసారి కూడా జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగ యువతను నట్టేట ముంచారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు సవిడిబోయిన వెంకటకృష్ణ, చుండూరి శ్రీను, పొడపాటి మహేష్, కామినేని అశోక్, షేక్ శతాక్షి తదితరులు పాల్గొన్నారు.

రేపు కావలిలో జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక

కావలి, జనవరి8: జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నెల్లూరుజిల్లా బాల,బాలికల జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక బుధవారం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నగళ్ల శ్రీనివాసకిరణ్, కార్యదర్శి వాయిల శ్రీనివాసులు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. స్థానిక ఉదయగిరి రోడ్డులోని మినీ స్టేడియంలో ఆరోజు సాయంత్రం 3 గంటలకు ఎంపిక జరుగుతోందన్నారు. ఎంపికకు వచ్చే వారు 2004 ఫిబ్రవరి 4కి ముందు జన్మించి ఉండాలన్నారు. బాలురు 70 కేజీలు, బాలికలు 65 కేజీల లోపు బరువు ఉండాలన్నారు. ఆధార్ కార్డు, పదోతరగతి సర్టిఫికెట్ ఒరిజనల్ తీసుకుని రావాలన్నారు. ఎంపికైన జట్లు ఈనెల 20 నుంచి 23 వరకు నంద్యాలలో జరిగే కబడ్డీ పోటీల్లో పాల్గొనాల్సి ఉందన్నారు.

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా..

మర్రిపాడు, జనవరి 8: ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సతీమణి శాంతికుమారిని టీడీపీ అధిష్టానం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించింది. దీంతో ఆమె టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చన్నాయుడుకు సోమవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో టీడీపీ గెలుపుకోసం తన కష్టపడి పనిచేస్తానని తెలిపారు.

వివేకానంద బోధనలపై అవగాహన ఉండాలి

కావలి రూరల్, జనవరి8: స్వామి వివేకానంద బోధనలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని లోక్‌అదాలత్ సభ్యుడు ఎం. మాలకొండారెడ్డి తెలిపారు. కావలి మండలం గౌరవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అధ్యక్షతన సోమవారం వివేకానంద బోధనలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ వివేకానంద బోధనల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమాదేవి, జ్యోతి కుమారి, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వినతి

జలదంకి, జనవరి 8: జలదంకిలోని సర్వేనెంబరు 111 4-2బీలో 1.41 ఎకరాల భూమిని తాను కొంగర పద్దయ్య వద్ద కొనుగోలు చేశానని, అయితే ఆ భూమిని వేరే వ్యక్తికి రెవెన్యూ రికార్డులు మార్చి హక్కు కల్పించేందుకు యత్నిస్తున్నారని మహిళా రైతు పూనూరు వెంకట పద్మావతి పేర్కొన్నారు. తనకు న్యాయం చేయాలని సోమవారం డీటీకి భరత్‌కు వినతిపత్రం అందించారు. తన పేరుపై రెవెన్యూ రికార్డులు ఉన్నాయని, పట్టాదారు పాసుపుస్తకం కూడా మంజూరైందన్నారు.అయితే ఉన్నతాధికారులు మద్దూరుపాడుకి చెందిన చీకుర్తి వెంకట్రావు పేరుపై హక్కు కల్పించేందుకు యత్నిస్తున్నారని ఆమె వివరించారు. రికార్డులు మార్పులో జేసీ, కావలి ఆర్డీవో, జలదంకి తహసీల్దార్ల ప్రమేయం ఉన్నట్లు ఆమె ఆరోపించారు.

టీఆర్ఆర్‌లో గార్డెన్ల ప్రారంభం

కందుకూరు : స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వీసీ డాక్టరు ఎం. అంజిరెడ్డి సోమవారం ఫ్లవర్ గార్డెన్, ఫ్రూట్ గార్డెన్‌లను ప్రారంభించారు. అనంతరం ఆయన స్పాట్ వాల్యూయేషన్ సెంటర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు ఎం. రవికుమార్, కేవీకే డైరెక్టరు ప్రసాద్‌బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు. మహారాష్ట్రకు చెందిన గ్రీన్ వియో సొల్యూషన్స్ సంస్థ వారు, పట్టణానికి చెందిన వ్యాపారి పులకం నారాయణరావు పలు పూల, పండ్ల మొక్కలను బహూకరించారని ప్రిన్సిపాల్ తెలిపారు. మున్నంగి సీ ఫుడ్స్ యజమానులు రాజశేఖర్, రామారావు, పెరల్ డిస్టలరీస్ యాజమాన్యం తరపున మేనేజరు శ్రీనివాసరావులు గార్డెన్ల ఏర్పాటుకు తోడ్పాడ్డారని తెలిపారు.